అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
**రిపోర్టర్స్ కావలెను**

కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,

సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,

పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,

జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,

బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



RNI TELTEL/2021/81079
B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
**కావలెను**
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి:04 సంచిక :352 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ శుక్రవారం- 15 -ఆగస్టు - 2025


## పులివెందులలో 30 ఏళ్ల తర్వాత స్వేచ్ఛ

పులివెందుల, ఒంటిమిట్టలో టీడీపీ అభ్యర్థుల గెలుపు

30 ఏళ్ల తర్వాత ప్రజలు స్వేచ్ఛగా ఓటేశారన్న లోకేశ్

తిరోగమనాన్ని కాదని, పురోగతిని ఎంచుకున్నారన్న టీడీపీ నేత

విజయం సాధించిన లతారెడ్డి, కృష్ణారెడ్డికి శుభాకాంక్షలు

భారీగా తరలివచ్చి మద్దతిచ్చిన ప్రజలకు ధన్యవాదాలు

అమరావతి : కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్టలో జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల ఫలితాలపై మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ స్పందించారు. దాదాపు 30 ఏళ్ల తర్వాత పులివెందులలో తొలిసారిగా నిజమైన ప్రజాస్వామ్య వాతావరణంలో ఎన్నికలు జరిగాయని, మిగతా..2లో



## ఏపీలో రాగల 24 గంటల్లో పలు జిల్లాలకు 'ఫ్లాష్ ఫ్లడ్' ముప్పు

బంగాళాఖాతంలో అల్పపీడనంతో కోస్తాంధ్రలో కుండపోత వర్షాలు

కోస్తా, యానాంకు ఆకస్మిక వరద ముప్పు

పొంచి ఉందని ఐఎండీ హెచ్చరిక

ప్రకాశం బ్యారేజీకి 4 లక్షల క్యూసెక్కుల ప్రవాహం..

మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

కృష్ణా నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా

ఉండాలని విపత్తుల సంస్థ సూచన

వివిధ పోర్టులలో ప్రమాద సూచికలు..

అధికార యంత్రాంగం పూర్తి అప్రమత్తం










## ప్రపంచంతో పోటీపడాలి.. విజయవాడలో సంస్థను పరిశీలించిన భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు




- ప్రపంచవ్యాప్తంగా కొత్త పరిశ్రమల విడిభాగాలు తయారీ, పాత విడిభాగాలను మరమ్మతులు
- వారు స్థానిక పరిస్థితులను అధ్యయనం చేసి నివేదిక ఇస్తారని వెల్లడించారు.
- స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, రాష్ట్రాల ప్రగతికి దోహదపడవచ్చు

ఢిల్లీ : ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఆంధ్రప్రదేశ్ హెవీ మిషనరీ ఇంజనీరింగ్ లిమిటెడ్ ఎదగాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ పట్టణానికి సమీపంలో ఉన్న ఇబ్రహీంపట్నంలోని సింగరేణి అనుబంధ సంస్థ ఏపీహెచ్ఎంఈఎల్‌ను సింగరేణి సీఎండీ బలరామ్‌తో కలిసి సందర్శించారు.




## పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల విజయంపై
# టీడీపీ నేతల హర్షం..

- ఈ నేపథ్యంలో టీడీపీ ఘన విజయంపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు.
- పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు వెనకబాటితనాన్ని వదిలి అభివృద్ధిని కోరుకున్నారని తెలిపారు.
- రెండు స్థానాలను భారీ మెజార్టీతో టీడీపీ కైవసం చేసుకుంది.
- గడచిన 30 ఏళ్లలో తొలిసారి పులివెందులలో నిజమైన ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు.




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికలకు తెరపడింది. రెండు స్థానాలను భారీ మెజార్టీతో టీడీపీ కైవసం చేసుకుంది. మాజీ సీఎం జగన్ సొంత గడ్డపై 30 ఏళ్ల తర్వాత టీడీపీ తన జెండా ఎగరవేసింది. మిగతా..2లో





## దేశ ఐక్యతలో.. ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- దేశ ఐక్యత, శాంతిసౌభాగ్యాల సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వాములం కావాలని పవన్ కళ్యాణ్ సూచించారు.
- నుదిటి సిందూరం చూసి కాల్చి చంపేసే ఉగ్ర మూకలను తుదముట్టించామని తెలిపారు.



అమరావతి: స్వాతంత్ర్య దినోత్సవానికి సన్నద్ధమైన దేశ ప్రజలందరికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై నిర్మితమైన స్వతంత్ర ప్రజాస్వామ్య సౌధం మన దేశమని కొనియాడారు. మువ్వన్నెల జెండా సగర్వంగా రెపరెపలాడుతోంది అంటే ఆ త్యాగధనుల ఆత్మార్పణల ఫలితమే అని గుర్తు చేశారు. మిగతా..2లో

## జమ్మూకశ్మీర్?లో ముంచెత్తిన వరదలు - 30 మంది మృతి




జమ్మూకశ్మీర్?లో భారీ క్లౌడ్ బరస్ట్- 30 మంది మృతి

- 125 మందికి గాయాలు- పలువురి పరిస్థితి విషమం!

ఢిల్లీ : జమ్మూకశ్మీర్‌లోని చోసిటీలో భారీ క్లౌడ్ బరస్ట్ చోటు చేసుకొంది. ఒక్కసారిగా మెరుపు వరదలు సంభవించాయి. దీంతో ఆ ఘటనలో 30 మంది మరణిగా, 125 మందికి గాయాలు అయ్యాయి. వీరిని ఆసుపత్రిలో చేర్చారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. మరోవైపు వరద సహాయక చర్యల్లో పాల్గొన్న ఇద్దరు సైనికులు కూడా మృతి చెందినట్లు తెలుస్తోంది. సమాచారం అందుకున్న అధికారులు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సహాయక బృందాలు ఘటనాస్థలానికి చేరుకుని చర్యలు చేపట్టాయి.

## ఏపీలో రాగల 24 గంటల్లో పలు జిల్లాలకు 'ఫ్లాష్ ఫ్లడ్' ముప్పు

ఢిల్లీ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ కోస్తా తీరం అతలాకుతలమవుతోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షాలతో పలు జిల్లాల్లో జనజీవనం స్తంభించింది. ఈ నేపథ్యంలో, రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, యానాం ప్రాంతాలకు ఆకస్మిక వరదలు (ఫ్లాష్ ఫ్లడ్స్) సంభవించే ప్రమాదం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా తూర్పుగోదావరి, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలతో పాటు యానాంలో ఈ ముప్పు అధికంగా ఉందని స్పష్టం చేయడంతో అధికార యంత్రాంగం తక్షణ చర్యలు చేపట్టింది. వర్షాల కారణంగా కృష్ణా నదికి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ప్రవాహం 4 లక్షల క్యూసెక్కులు దాటుతుండటంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. నదీ పరివాహక ప్రాంతాలు, లంక గ్రామాల్లో నివసించే ప్రజలు అత్యంత జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ సూచించారు. ఎవరూ వరద నీటిలో ఈతకు వెళ్లవద్దని, చేపల వేట కోసం నదిలోకి ప్రవేశించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. నాటు పడవలపై ప్రయాణాలు ప్రమాదకరమని హెచ్చరించారు. ముందుజాగ్రత్త చర్యగా కళింగపట్నం, విశాఖ, కాకినాడ, మచిలీపట్నం పోర్టులలో ప్రమాద సూచికలను ఏర్పాటు చేశారు. ప్రస్తుత అల్పపీడనం శుక్రవారానికి మరింత బలపడి పశ్చిమ వాయవ్య దిశగా ఉత్తరాంధ్ర-ఒడిశా వైపు కదిలే అవకాశం ఉందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారి జగన్నాథ్ కుమార్ తెలిపారు. దీని ప్రభావంతో కోస్తాంధ్రలో మరో వారం రోజుల పాటు వర్షాలు కొనసాగవచ్చని ఆయన అంచనా వేశారు. గురువారం నాడు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి, విజయనగరం, నంద్యాల, పల్నాడు జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

## పులివెందులలో 30 ఏళ్ల తర్వాత స్వేచ్ఛ

ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఇది ఎంతో కష్టపడి సాధించిన విజయమని అభినందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు తిరోగమనాన్ని కాదని, పురోగతికి పట్టం కట్టారని లోకేశ్ పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థుల విజయం ఈ విషయాన్ని స్పష్టం చేస్తోందని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన మారెడ్డి లతారెడ్డి, ముద్దుకృష్ణారెడ్డిలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. టీడీపీ అభ్యర్థులకు మద్దతుగా నిలిచేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఓట్లు వేసిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రజల మద్దతుతోనే ఈ విజయం సాధ్యమైందని లోకేశ్ పేర్కొన్నారు.

## ప్రపంచంతో పోటీపడాలి.. విజయవాడలో సంస్థను పరిశీలించిన భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు

ఈ సందర్భంగా ఆయన కార్మికులతో ముచ్చటించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా కొత్త పరిశ్రమల విడిభాగాలు తయారీ, పాత విడిభాగాలను మరమ్మతు చేసి సరఫరా చేస్తున్న ఇంజనీరింగ్ సంస్థలకు ఏపీహెచ్ఎంఈఎల్ కన్నా మించి మిషనరీ, మానవ వనరులు లేవని భట్టి విక్రమార్క అన్నారు. సంస్థలో పనిచేసే అధికారులు, కార్మికులకు నిబద్ధత, ప్రపంచంతో పోటీ పడగలం అన్న ఆలోచన ఉంటే.. మనం కూడా ప్రపంచంతో పోటీ పడగలమని డిప్యూటీ సీఎం భరోసా కల్పించారు.

### సీఎస్ పదవి కోసం ఐఏఎస్ ల గట్టి పైరవీ

ఈ సంస్థను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు త్వరలోనే ఒక కన్సల్టెన్సీని నియమిస్తామని తెలిపారు. వారు స్థానిక పరిస్థితులను అధ్యయనం చేసి నివేదిక ఇస్తారని వెల్లడించారు. ఆ నివేదిక ఆధారంగా ఏ తరహాలో ముందుకు పోవాలో ఆలోచన చేసి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. అధికారులు, సిబ్బంది ఎంత బాగా పని చేస్తే అంత బాగా లాభాలు సాధిస్తామన్నారు. స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని, రాష్ట్రాల ప్రగతికి దోహదపడవచ్చు అని పేర్కొన్నారు. సంస్థను, ఉన్న మిషనరీని పరిశుభ్రంగా ఉంచాలని, యంత్రాలకు ఓవరాలింగ్ చేయాలని, రంగులు వేయాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. పనిచేసే సిబ్బంది తప్పకుండా భద్రతా చర్యలు పాటించాలని ఆదేశించారు.

### రేవంతన్నా.. అంటూ రాహుల్ సిప్లిగంజ్ ఆసక్తికర ట్వీట్

కార్మికుల శ్రమ, ఉన్నత ఆలోచనలతోనే ఈ పరిశ్రమ ముందుకు పోతుందన్నారు. ఈ పరిశ్రమ సింగరేణి కాలరీస్‌కు అవసరమైన కొత్త యంత్రాలు తయారు చేయడం, పాత యంత్రాల మరమ్మత్తు వరకే పరిమితం కాకుండా రాష్ట్రంలోనే కాదు, దేశానికి అవసరమైన ఆర్డర్స్ తీసుకొని బీహెచ్ఈఎల్ మాదిరిగా ఏపీహెచ్ఎంఈఎల్ పనిచేస్తుందని తెలిపారు. ఈ సంస్థను భవిష్యత్తులో ఏ విధంగా అభివృద్ధి చేయాలని ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు.

## రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్.. పోరాడితే అరెస్టులా..!

ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జోస్యం చెప్పారు. గురువారం హైదరాబాద్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. పోడు భూముల పట్టాల కోసం ఉద్యమిస్తున్న కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని దిందా రైతన్నలకు మద్దతుగా నిలిచిన బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ సహా ఇతర నేతలను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఈ సందర్భంగా ఆయన తీవ్రంగా ఖండించారు. రైతుల చేతులకు సంకెళ్లు వేసి.. వారి పక్షాన పోరాడుతున్న వారిని అక్రమంగా నిర్బంధించడం రేవంత్ ప్రభుత్వ నిరంకుశత్వానికి కేటీఆర్ అభివర్ణించారు. పోడు రైతులను వేధించడం ఆపి.. వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా కేటీఆర్ డిమాండ్ చేశారు. కుట్రపూరిత అరెస్టులను మానుకుని కౌటాల పోలీసుల అదుపులో ఉన్న ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్‌తో సహా బీఆర్ఎస్ పార్టీ నేతలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

### దేశ ఐక్యతలో.. ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

దేశ ఐక్యత, శాంతిసౌభాగ్యాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పవన్ కళ్యాణ్ సూచించారు. సరిహద్దు సిందూరం చూసి కళ్లు చింపేసే ఉగ్ర మూకలను తుదముట్టించామని తెలిపారు. వారిని పెంచి పోషిస్తున్న ముష్కరులను అన్ని విధాలుగా కట్టడి చేసే శక్తి సామర్థ్యాలు మనకు ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు. రక్షణ, అంతరిక్ష రంగాల్లో అభివృద్ధిమైన స్థాయికి మన భారత దేశం చేరుకున్నందుకు ప్రతి ఒక్కరం గర్విద్దామని చెప్పారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దృఢ నాయకత్వంలో రక్షణరంగానికే కాకుండా అంతరిక్ష రంగంలోనూ.. అంతర్జాతీయంగా మూడో స్థానానికి చేరువయ్యామని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ సమగ్రతకు, సార్వభౌమత్వానికి ఎట్టి పరిస్థితుల్లో భంగం కలగకుండా ఒకే తాటిపై ఉండటం మన బాధ్యతని పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు.

## తెలంగాణలో రాగల మూడు రోజుల్లో అతి భారీ వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. రేపటి నుంచి మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. రేపు జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, మహబూబాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో... ఎల్లుండి ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, కొమరంభీమ్ ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, మెదక్, ములుగు, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, వరంగల్ జిల్లాల్లో, ఆ తర్వాత రోజు ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్ మల్కాజిగిరి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, వరంగల్, జగిత్యాల, జనగాం, కరీంనగర్ తదితర జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది.

### కేసీఆర్ కంటే కోదండరాం ఎక్కువ ఉద్యమం చేశారు..




గవర్నర్ నియామకాల్లో ఇది వరకు జరిగిన తీరులోనే జరిగాయని తెలిపారు. దాంట్లో లొసుగులు ఉన్నాయని సుప్రీంకోర్టు భావించిన తర్వాత.. సుప్రీంకోర్టు తుది తీర్పు తర్వాత ఏం నిర్ణయం తీసుకోవాలో ఆలోచిస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే కట్టుబడి ఉంటుందని, పార్టీలో భాగంగా కోదండరాంకు ఎమ్మెల్సీ ఇచ్చామన్నారు. ఆయన శాసనమండలిలో ఉండటం అవసరమని చెప్పారు. కేసీఆర్ కంటే ప్రొఫెసర్ కోదండరాం ఎక్కువ ఉద్యమం చేశారని హాట్ కామెంట్స్ చేశారు.

### ఆ డిమాండ్ చేయడమే బీఆర్ఎస్ నాయకులు చేసిన తప్పా?

అదృష్టం ఉండి కేసీఆర్ సీఎం అయ్యారని, కోదండరాం వెనుక పడ్డారని అన్నారు. ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన కోదండరాం చట్టసభల్లో ఉండాలనే ఎమ్మెల్సీ ఇచ్చామని వివరించారు. అలాగే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తది అంటే చిన్న పిల్లోడు కూడా నవ్వుతాడని విమర్శలు చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ పని కూడా అయిపోయిందని అన్నారు. మరో 20 ఏళ్ల పాటు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీదే అధికారమని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు.

# పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల విజయంపై టీడీపీ నేతల హర్షం..

మొదటి పేజీ తరువాయి

దీంతో పార్టీ అగ్రనేతలతో సహా ప్రతి ఒక్కరూ.. సంబరాలు చేసుకుంటున్నారు. ప్రజలు ప్రజాస్వామ్యానికి మద్దతు తెలిపారని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రజాస్వామ్యం గెలిచింది.. లోకేశ్

ఈ నేపథ్యంలో టీడీపీ ఘన విజయంపై రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు వెనుకబడిన తన్నాన్ని వదిలి అభివృద్ధిని కోరుకున్నారని తెలిపారు. గడచిన 30 ఏళ్లలో తొలిసారి పులివెందులలో నిజమైన ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. అక్కడి ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం లభించిందని చెప్పారు. ఎన్నికల్లో గెలుపొందిన లతా రెడ్డి, కృష్ణారెడ్డిలకు అభినందనలు తెలిపారు. టీడీపీ అభ్యర్థులను గెలిపించిన స్థానిక ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలను మంత్రి లోకేశ్ తెలియజేశారు.

### నారా భువనేశ్వరి హర్షం..

పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికల్లో గెలిచిన లతా రెడ్డికి సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఫోన్ చేశారు. ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచినందుకు లతా రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్నికల నిర్వాహణ, ఫలితాలపై ఆరా తీశారు. ఈ విజయం ప్రజాస్వామ్యానికి లభించిన గెలుపని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కూటమి పట్ల ఉంచిన నమ్మకానికి ఇది నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడికి, కార్యకర్తలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. మహిళలు రాజకీయాల్లో రాణించాలని పేర్కొన్నారు. ప్రజలతో కలిసి పనిచేస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని భువనేశ్వరి దిశానిర్దేశం చేశారు.

### డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు..

పులివెందుల జెడ్పీటీసీ ఎన్నికల ఫలితాలపై ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలు స్వేచ్ఛగా ఎన్నికల్లో




పాల్గొనగలిగే వాతావరణం వచ్చిందో.. అప్పుడే చాలా పెద్ద విజయం వస్తుందని అంచనా వేశామన్నారు. 6,500 ఓట్ల మెజారిటీ అన్నారు, ముందున్నా అదు, ఐదు కలిపితే టోటల్ 11 వస్తుందని గుర్తు చేశారు. వైసీపీకి డిపాజిట్ కూడా రాకుండా పులివెందుల్లో కూటమి విజయం సాధించిందని ధీమా వ్యక్తం చేశారు. ఈ ఎన్నిక తరువాత కూడా.. వైసీపీ నేతలు.. మళ్లీ వస్తున్నాం.. వచ్చిన తరువాత తేలుతీస్తాం.. సప్త సముద్రాల అవతల ఉన్నా పట్టుకొస్తాం అని మాట్లాడటం సమాజంలో కదని కౌంటర్ ఇచ్చారు. కాకులు దూరని కారడవి. చీమలు దూరని చిట్టడవి పులివెందుల అని మాట్లాడుతుంటారు.. అటువంటి చోట బీటెక్ రవి ఉదయించాడని ఆయన చెప్పుకొచ్చారు.

### మంత్రి అనగాని సత్యప్రసాద్...

ఒకే.. ఒక ఉపఎన్నిక పులివెందుల కోటను బద్దలు కొట్టిందని మంత్రి అనగాని సత్యప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట విజయాలపై ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికి దశాబ్దాలుగా ఉన్న బానిస సంకెళ్లను తెంచేసిందని తెలిపారు. పులివెందుల గడ్డపై పసుపు జెండా ఎగిరిందని హర్షం వ్యక్తం చేశారు. సొంత ఇలాకాలో వైసీపీ అభ్యర్థి కనీసం డిపాజిట్ కూడా దక్కించుకోలేకపోయారంటే.. ప్రజలు జగన్‌పై ఎంత కసిగా ఉన్నారో అర్థమవుతోందని చురకలు పెట్టారు. ఇది వైసీపీ ఓటమి కాదు.. జగన్ అహంకారానికి చెంపదెబ్బ అని ఘాటుగా విమర్శించారు. అవినీతికి, అబద్ధపు చేతకు, అరాచకానికి వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు ఈ విజయమని స్పష్టం చేశారు. మీ అరాచక నాయకత్వానికి ప్రజలు గుడ్‌బై చెప్పారు.. బైబై జగన్.. అని ఆయన ఎద్దేవా చేశారు.

### మంత్రి నారాయణ..

పులివెందులలో అభివృద్ధి,సంక్షేమం గెలిచిందని పురపాలక శాఖ మంత్రి నారాయణ హర్షం వ్యక్తం చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట ఉపఎన్నికలపై విజయంపై ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఓటర్లు వైసీపీకి వ్యతిరేకంగా ఉన్నారని తేలిందని, ప్రజాశక్తి ప్రభావం అద్భుతంగా చూపారని విమర్శించారు. 30 ఏళ్ల తర్వాత పులివెందుల ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటుహక్కు వినియోగించుకున్నారని తెలిపారు. ఈ ఫలితాలతో జగన్‌కు కనువిప్పు కలగాలని హితవు పలికారు. వైసీపీ అభ్యర్థికి డిపాజిట్ కూడా రాలేదంటే ఆ పార్టీ పరిస్థితి ఏంటో అర్థం చేసుకోవాలని నారాయణ విమర్శించారు.

### మంత్రి డోలా.....

పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికల్లో టీడీపీ విజయంపై మంత్రి డోల శ్రీబాల వీరాంజనేయస్వామి మాట్లాడారు. పులివెందుల ఫలితాలు ముందే తెలిసే జగన్ విచ్చలవిడిగా ప్రవర్తించాడని విమర్శించారు. సొంత ఊరిలో ప్రజలు డిపాజిట్లు లేకుండా ఓడించారంటే జగన్ ఎంత అరాచకవాదో అర్థమవుతోందని తెలిపారు. ఓడిపోయినా.. ప్రజల గొంతులు కోస్తామంటూ కార్యకర్తల్ని రెచ్చగొడుతున్నారని విమర్శించారు. జగన్ ప్రవర్తన అతని పతనం చేస్తోందని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికతో పులివెందులలో వైసీపీ కూసాలు కదిలాయని అన్నారు. 4 దశాబ్దాల తర్వాత పులివెందులలో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకున్నారని చెప్పుకొచ్చారు. ఇన్నాళ్లు.. అక్రమాలు, అరాచకాలు, దౌర్జన్యాలతో వైఎస్ కుటుంబం పులివెందులలో గెలుస్తోందని.. ఇక నుంచి పులివెందులలో రౌడీ రాజకీయాలు చెల్లవని వార్నింగ్ ఇచ్చారు.

# భారత వస్తువులపై 50 శాతం మేర టారిఫ్‌లు విధించిన ట్రంప్

మొదటి పేజీ తరువాయి

ఒత్తిళ్లతో పాటు, ట్రంప్ వ్యక్తిగత అసంతృప్తి కూడా ఈ కఠిన నిర్ణయానికి దారితీసిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఒక వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వికాస్ స్వరూప్ ఈ విషయాలను వెల్లడించారు. "భారత్‌పై ట్రంప్ ఇంత ఆగ్రహంగా ఉండటానికి మూడు ముఖ్య కారణాలున్నాయి. మొదటిది, పాకిస్థాన్‌తో ఇటీవల యుద్ధం ముప్పును తానే ఆపానని ట్రంప్ దాదాపు 30 సార్లు చెప్పారు. కానీ, ఆ కాల్పుల విరమణలో ఎటువంటి మధ్యవర్తిత్వాన్ని మేం అంగీకరించబోమని భారత్ మొదటి నుంచి స్పష్టం చేస్తూ వస్తోంది. అది కేవలం భారత్, పాకిస్థాన్ డీజీఎంఓల మధ్య జరిగిన ప్రత్యక్ష చర్చల ఫలితమని చెబుతోంది. దీంతో తన పాత్రను గుర్తించలేదని ట్రంప్ తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. మరోవైపు పాకిస్థాన్ ఆయన పాత్రను గుర్తించడమే కాకుండా, నోబెల్ శాంతి బహుమతికి కూడా



నామినేట్ చేసింది. ఇది ట్రంప్ కోపానికి ఆజ్యం పోసింది" అని స్వరూప్ వివరించారు. ట్రంప్ అసంతృప్తికి రెండో కారణం బ్రిక్స్ కూటమి అని స్వరూప్ తెలిపారు. "బ్రిక్స్ ఒక అమెరికా వ్యతిరేక కూటమి అని, డాలర్‌కు ప్రత్యామ్నాయ కరెన్సీని సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని ట్రంప్ భావిస్తున్నారు. అందువల్ల ఆ కూటమిలో భారత్ సభ్యత్వాన్ని ఆయన వ్యతిరేకిస్తున్నారు" అని పేర్కొన్నారు. ఇక మూడో కారణంగా, వాణిజ్య చర్చల్లో భాగంగా తమ వ్యవసాయ, డెయిరీ ఉత్పత్తులకు భారత మార్కెట్‌లో మరింత ప్రాముఖ్యత కల్పించాలన్న అమెరికా డిమాండ్లకు భారత్ తలొగ్గకపోవడమేనని ఆయన అన్నారు. ఈ ఒత్తిడి వ్యూహాల్లో భాగంగానే సుంకాలను ఆయుధంగా వాడుతున్నారని విశ్లేషించారు. కెనడాలో భారత మాజీ హైకమిషనర్‌గా పనిచేసిన వికాస్ స్వరూప్, ప్రఖ్యాత 'క్యూ అండ్ ఏ' నవలా రచయితగా కూడా సుపరిచితులు. కాగా, గత జులైలో భారత వస్తువులపై 25 శాతం సుంకాలు ప్రకటించిన ట్రంప్, కొద్ది రోజులకే రష్యా నుంచి భారత్ దిగుమతి చేసుకుంటున్న చమురుపై మరో 25 శాతం సుంకం విధించి, మొత్తం భారాన్ని 50 శాతానికి పెంచిన విషయం తెలిసిందే.

# రాగల 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు..

మొదటి పేజీ తరువాయి

ఒడిశా వైపు కదిలే అవకాశం ఉందని తెలిపారు. రాగల వారం రోజుల పాటు రాష్ట్రంలో చెదురుమదురు వర్షాలు పడే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. రానున్న 24 గంటల్లో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు ఒకటి రెండు చోట్ల పడవచ్చని చెప్పారు. ఈ నేపథ్యంలో సముద్ర తీరం వెంబడి 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందన్నారు. దీంతో సముద్రంలో వేటకు వెళ్ల వద్దని మత్స్యకారులకు ఆయన సూచించారు. కళింగపట్నం, భీమునిపట్నం, విశాఖపట్నం, మచిలీపట్నం, గంగవరం, కాకినాడ ఓడరేవుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశామని వివరించారు.

### ప్రకాశం బ్యారేజ్ వద్ద పరిస్థితి..

విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్ వద్ద వరద నీరు పెరుగుతోంది. ప్రస్తుత ఇన్, ఔట్ ఫ్లో 5,52,640 క్యూసెక్కులుగా ఉంది. మరి కాసేపట్లో 2వ ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని సమాచారం. అయితే కృష్ణానదికి వరద పోటు ఎత్తడంతో.. ఆ నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఏ సమయంలోనైనా.. అత్యవసర సహాయం కోసం 112, 1070 నెంబర్లను సంప్రదించాలని కోరింది. ఇక కృష్ణానదిలో ప్రయాణించడం కానీ.. ఈతకు వెళ్లడం.. చేపలు పట్టడం వంటి పనులు చేయవద్దని ప్రజలకు వివరించింది. ఈ మేరకు ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో వెల్లడించారు.

### శ్రీశైలం జలాశయం వద్ద పరిస్థితి

నంద్యాల జిల్లాలోని శ్రీశైలం జలాశయానికి వరద నీరు క్రమంగా తగ్గుతుంది. జలాశయం 5 రేడియల్ క్రస్ట్ గేట్ 10 అడుగుల మేర



ఎత్తివేశారు. నదిలో ఇన్ ఫ్లో: 77,965 క్యూసెక్కులు ఉండగా.. ఔట్ ఫ్లో: 1,99,122 క్యూసెక్కులుగా ఉంది. జలాశయంలో పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు. ప్రస్తుతం 882 అడుగుల మేర నీరు ఉంది. ఇక పూర్తి స్థాయి నీటి నిల్వ: 215.8070 టీఎంసీలు. ప్రస్తుతం: 198.8120 టీఎంసీలుగా ఉంది. మరోవైపు కుడి, ఎడమ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతుంది.

# జమ్మూకశ్మీర్?లో ముంచెత్తిన వరదలు - 30 మంది మృతి

మొదటి పేజీ తరువాయి

అయితే కిశ్త్వాడ్ మాచైల్ మాతా (చండీ) మందిరానికి వెళ్లే యాత్ర ఇక్కడి నుంచే మొదలవుతుంది.

### హెల్ప్ డెస్క్ ఏర్పాటు

మచైల్ మాతా యాత్ర కోసం పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడగా, గురువారం మధ్యాహ్నం 12 గంటల నుంచి 1 గంటల మధ్య చోసిటీని విపత్తు తాకింది. అక్కడి నుంచి పుణ్యక్షేత్రానికి 8.5 కి.మీ. నడక ప్రారంభమవుతుంది. అయితే క్లౌడ్ బర్స్ట్ సంభవించాక అధికారులు యాత్రను నిలిపివేశారు. అప్పటికే చేరుకున్న భక్తులను వెనక్కి పంపిశారు అధికారులు. కంట్రోల్ రూమ్-కమ్-హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేశారు. కంట్రోల్ రూమ్ కోసం ఐదుగురు అధికారులను విధుల్లో నియమించారు.

### ఆ వార్తలు భయంకరమైనవి!

క్లౌడ్ బర్స్ట్ తర్వాత పరిస్థితి గురించి జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు వివరించారు.



"జమ్మూకశ్మీర్?లో క్లౌడ్? బర్స్ట్? గురించి అమిత్?షాతో మాట్లాడాను. క్లౌడ్ బర్స్ట్ దెబ్బతిన్న ప్రాంతం నుంచి వస్తున్న వార్తలు భయంకరమైనవి. ధ్రువీకరించిన సమాచారం నెమ్మదిగా వస్తుంది. రక్షణ కార్యకలాపాలను నిర్వహించడానికి అధికారులు అన్ని వనరులను సమీకరిస్తున్నారు" అని సీఎం తెలిపారు. ప్రభుత్వం వీలైనంత త్వరగా సమాచారాన్ని పంచుకుంటుందని చెప్పారు.

### భారీ ప్రాణనష్టం!

ఘటనపై కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ స్పందించారు. డిప్యూటీ కమిషనర్ కిష్త్వార్ పంకజ్ కుమార్ శర్మతో మాట్లాడినట్లు చెప్పారు. చోసిటీలో క్లౌడ్ బర్స్ట్‌లో భారీగా ప్రాణనష్టం చోటు చేసుకొనే ప్రమాదం ఉందని తెలిపారు. అధికారులు తక్షణమే రంగంలోకి దిగారని చెప్పారు. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అవసరమైన రెస్క్యూ, వైద్య నిర్వహణ ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు. క్లౌడ్ బర్స్ట్? ఘటనలో ప్రాణనష్టం సంభవించడం పట్ల లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా సంతాపం తెలిపారు. "చోసిటీలో జరిగిన మేఘాల విస్ఫోటనం బాధాకరం. మృతుల కుటుంబాలకు సంతాపం తెలుపుతున్నా. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. సహాయ చర్యలను ఐలోపేతం చేయాలని, బాధితులకు సాధ్యమైన అన్ని సహాయం అందించాలని పౌర, పోలీసు, సైన్యం, %దీలు=భీ ఇ నాఇ=భీ% అధికారులను ఆదేశించా" అని ఆయన ఎక్స్?లో వెల్లడించారు. "కిశ్త్వాడ్ ప్రాంతంలోని చోసిటీలో మెరుపు వరదలు చోటు చేసుకొన్నాయి. ఇది మాచైల్ మాత మందిర యాత్రకు బేస్ క్యాంప్. సహాయక కార్యక్రమాలు మొదలయ్యాయి" అని సహాయ కమిషనర్ పంకజ్ శర్మ ప్రకటించారు.

# రాహుల్ ఓట్ చోర్ విమర్శలపై ఈసీ తన నిబద్ధతను నిరూపించుకోవాలి!

బిహార్‌లో ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సవరణలు 'స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ'లో ఓటు చోరీ జరుగుతోందని, దాన్ని సరిదిద్దాలని కోరుతూ వంద మందికి పైగా ప్రతిపక్ష ఎంపీలు ఢిల్లీలో నిరసన ర్యాలీ చేయడం ప్రాముఖ్యత కలిగిన వార్త. వారిని ఎన్నికల కమిషన్ తమను కలిసేందుకు అనుమతినిస్తే సరి పోయేది. రాహుల్ గాంధీ గత సార్వత్రిక ఎన్నికల్లో అక్రమాలు జరిగినట్లు కొన్ని ఆధారాలతో బలంగా చెప్పినారు. కర్ణాటకలో ఒక పార్లమెంట్ నియోజక వర్గంలో లక్ష ఓట్లకు పైగా మతలబు జరిగినట్లు తీవ్ర ఆరోపణలు చేశారు. ఎన్నికల కమిషన్ సరైన రుజువులతో ఆయన వాదనకు సమాధానం ఇచ్చి ఉంటే అది దేశ ప్రజలకు మంచి సందేశం ఇచ్చినట్లు ఉండేది. పైగా అలా చెయ్యడం దాని బాధ్యత కూడా. దురదృష్టవశాత్తూ ఎన్నికల సంఘం ఆ దిశగా ఆలోచిస్తున్నట్లు కనబడటం లేదు. ఒక రాజ్యాంగ సంస్థ తన బాధ్యత పట్ల ఏ రూపంలో విమర్శ ఎదురైనా, దాన్ని ఒక అవకాశంగా తీసుకుని ప్రజల దృష్టిలో తన నిబద్ధతను చాటి చెప్పేలా ప్రవర్తించాలి. పైగా దీనిపై విమర్శ చేస్తున్నవారు లోక్‌సభలో ప్రతిపక్ష నేత. ఇప్పుడు మరింత స్పష్టతతో దేశ ప్రజలకు బదులివ్వాలి. కానీ జరుగుతున్నది అలా లేదు.. ఒక్క ఓటుతో ఫలితాలు తారుమారయ్యే ప్రజాస్వామ్యంలో బిహార్‌లోని ఒక




అసెంబ్లీలోనే ఇప్పటికే అక్కడ వేలాది ఓట్లు తొలగిస్తున్నారు. మొత్తం అరవై ఐదు లక్షల ఓట్లు తొలగించారు. దొంగవైతే తప్పేం లేదు.. కానీ అవి దొంగవా? లేదా అర్హులనే రాజకీయ కారణాలతో తొల గిస్తున్నారా? అన్నది స్పష్టంగా రుజువుతో చెప్పడం లేదు. పైగా అంతా ఎన్నికల్లో తేల్చేస్తున్న హడావిడి రివ్యూ. రాహుల్ ఆరోపణల వెనుక రాజకీయ ప్రయోజనాలు ఉండొచ్చు. అది అప్రస్తుతం. తన బాధ్యత పట్ల ఒక అనుమానం లేవనెత్తే అంశంపై ఎన్నికల కమిషన్ సరిగ్గా స్పందించాలి. అక్రమాలతో ప్రజా తీర్పు తారుమారు కాకుండా చూసే బాధ్యత కూడా దానిదే. అది ప్రజల పట్ల, దేశం పట్ల రాజ్యాంగ బద్ధమైన బాధ్యత.

## 150వ వార్డు కార్పొరేటర్ దీపిక చేత జాతీయ పతాకాల పంపిణీ




**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల భాగంగా, 150వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి దీపిక రెజిమెంటల్ బజార్ ప్రాంతంలో స్థానిక ప్రజలకు జాతీయ పతాకాలను పంపిణీ చేశారు. ప్రతి ఇంటి పైభాగంలో జెండా ఎగరేయాలని, దేశభక్తి భావాలను పెంపొందించుకోవాలని కార్పొరేటర్ పిలుపునిచ్చారు. జెండా పంపిణీ సందర్భంగా, దేశానికి సేవ చేయడమే మనమందరి ప్రధాన కర్తవ్యమని శ్రీమతి దీపిక తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ సమాజ సేవలో ముందుండాలని ఆమె ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నివాసితులు, సీనియర్ పౌరులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎలిమినేడులో 79 అడుగుల జాతీయ జెండాతో తిరంగ్ ర్యాలీ




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడు గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. గ్రామ కూడలిలో 79 అడుగుల జాతీయ జెండాతో పురవీధులలో తిరిగారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు బోసుపల్లి ప్రతాప్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలోనూ దేశభక్తి ఉండాలని, దేశ విభజన నాటి విషాద ఘట్టాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత విద్యార్థులపై ఉందని తెలిపారు. ఆగస్టు 14న దేశ విభజన దినంగా పరిగణించి రాష్ట్రమంతా మౌన ర్యాలీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విభజనకు దారి తీసిన పరిస్థితులను ప్రజలకు వివరించారు. పి.నరసింహారెడ్డి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ ప్రపంచంలోనే ప్రథమ స్థానంలో నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బి.శ్రీకాంత్ రెడ్డి, బాలశివుడు, శ్రీనివాస్ రెడ్డి, కె.మహేందర్, అర్జున్, గ్రామ పెద్దలు పార్టీలకతీతంగా పాల్గొన్నారు.ు

## మరచిపోయిన మొబైల్ ఫోన్‌ను యజమానికి అప్పగించిన నిజాయితీ గల హోమ్ గార్డులకు అభినందనలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** సికింద్రాబాద్ సంగీత్ క్రాస్ రోడ్ వద్ద ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ గోపాలపురానికి చెందిన హోమ్ గార్డ్లు కరీముల్లా బైగ్, ఎం. తిరుపతయ్య ఒక ప్రయాణికుడు కోల్పోయిన మొబైల్ ఫోన్‌ను కనుగొని, ఎలాంటి ఆలస్యం చేయకుండా యజమానికి సురక్షితంగా అందజేశారు. వారి ఈ నిజాయితీ, ఆదర్శప్రాయమైన ప్రవర్తనను గుర్తిస్తూ, గురువారం నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు, పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది సమక్షంలో ఈ ఇద్దరు హోమ్ గార్డులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ గోపాలపురం ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జె. భాస్కర్ కూడా పాల్గొన్నారు. ప్రజల విశ్వాసాన్ని పెంచే ఇలాంటి నిజాయితీకి గుర్తింపుగా హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నారు.

## కొంపల్లిలో వజ్రా టీవీఎస్ షోరూమ్ గ్రాండ్ ఓపెనింగ్ చామకూర మల్లారెడ్డి, మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** పెట్‌బషీర్ బాగ్, కొంపల్లిలో వజ్రా టీవీఎస్ షోరూమ్ నూతన బ్రాంచ్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి జబర్దస్త్ ఫేమ్ వర్ష హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ, కొంపల్లి ప్రాంత ప్రజలకు అత్యాధునిక టూ-వీలర్ సదుపాయాలు, నాణ్యమైన సర్వీస్ అందించడానికి ఈ షోరూమ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రొప్రైటర్ దినేష్ కుమార్, వెంకటస్వామికి ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీవీఎస్ మోటార్ కంపెనీ జనరల్ మేనేజర్ కేంద్ర జోషి, వజ్ర టీవీఎస్ కొంపల్లి జనరల్ మేనేజర్ మహమ్మద్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## వీరపట్నంలో ఘనంగా తిరంగా యాత్ర




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రంగారెడ్డి జిల్లా వీరపట్నం మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు ముత్యాల మహేందర్ అధ్యక్షతన బీజేవైఎం మున్సిపల్ అధ్యక్షులు తంబళ్లపల్లి శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం సాగర్ రహదారిపై తిరంగా యాత్ర నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ ముత్యాల భాస్కర్ ,నాయిని సత్యనారాయణ కిసాన్ మోర్చా అధ్యక్షులు జక్క రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ టేకుల రామ్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆడెపు రాఘవేంద్రస్వామి, ప్రధాన కార్యదర్శి జెనిగ శ్రీనివాస్, పంది మహేందర్, ఉపాధ్యక్షులు ఆకుల సంతోష్, చెరుకూరి సురేష్, మున్సిపల్ కిసాన్ మోర్చా అధ్యక్షులు గోవర్ధన్, జిల్లా యువమోర్చా నాయకులు, కళాశాల విద్యార్థులు, పాఠశాల విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## మరణాలకు అడ్డా మారిన బెల్లంపల్లి 100 పడకల ప్రభుత్వం ఆసుపత్రి



**అక్షర విజేత బెల్లంపల్లి :** బెల్లంపల్లి పట్టణంలోనీ (ప్రభుత్వ వైద్యశాల) గవర్నమెంట్ హాస్పిటల్ వంద పడకల ఆసుపత్రి లో గోలేటి కి చెందిన నిండు గర్భిణీ ప్రసవం కోసం రావడం బెల్లంపల్లి వైద్యశాలకి వచ్చినటువంటి గర్భిణిని ప్రభుత్వ వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రమాదం సంభవించింది.గర్భిణీ నిన్న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం వరకు ఆసుపత్రిలోనే నొప్పులు పడుతూ ఉండడం జరిగింది. సరైన సమయానికి ప్రసావం జరగక కడుపులోనే బాబు చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకొని భారతీయ జనతా పార్టీ బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి,అసెంబ్లీ కన్వీనర్ రాచర్ల సంతోష్ వెంటనే ఆస్పత్రికి వెళ్లడం జరిగింది.బాధితుల కుటుంబ సభ్యులు కలిసి పరామర్శించి వారికి జరిగిన విషాదాన్ని తెలుసుకోవడం జరిగింది.అలాగే బెల్లంపల్లి100 పడకల ప్రభుత్వ వైద్యశాల యాజమాన్యం సూపర్డెంట్ గారిని కలిసి మాట్లాడడం జరిగింది. ఇంతకముందు కూడా బూడిది గడ్డ బస్తికి చెందినటువంటి ఒక గర్భిణీ స్త్రీ కి కూడా ఇలాగే జరిగింది, గోల్ బంగ్లా బస్తికి సంబంధించినటువంటి వృద్ధురాలు వైద్య సిబ్బంది లేక పరికరాలు పనిచేయక మరణించింది, వైద్యము వికటించడం వల్ల రడగంబాల బస్తికి చెందినటువంటి మహిళ కొన్ని నెలల క్రితం ఒక మహిళ మరణించారు అనంతరము పాముకాటు గురైన బాలుడు అదేవిధంగా గతంలో కూడా ఒక మహిళా గర్భంతో వచ్చిన అనంతరం కూడా బాలుడు చనిపోవడం జరిగింది. ఇలా ఎన్ని మరణాలు నమోదు అయ్యాయి కూడా స్పందించని ప్రభుత్వ యంత్రాంగం.ఇట్టి ప్రమాదానికి సమగ్ర విచారణ జరిపించాల్సింది జరిపి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము.ప్రభుత్వాసుపత్రిని నమ్ముకొని వచ్చినటువంటి గర్భిణిని మరియు రోగులకి (పేషెంట్లకు) ఎలాంటి ఇబ్బందులు లేకుండా (మరణాలు జరగకుండా) చూసుకోవాల్సిన వైద్య సిబ్బందిని పట్టించుకోవాల్సిన బాధ్యత బెల్లంపల్లి నియోజకవర్గానికి సంబంధించినటువంటి ప్రభుత్వ అధికారులు, స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ గారు ఇప్పటికైనా స్పందించి కావలసినటువంటి సామాగ్రిని సమకూర్చి సంబంధించినటువంటి సిబ్బంది ఉండాల్సిందిగా పేద ప్రజలకి ఇబ్బందులు కలగకుండా ఆస్పత్రిలో సౌకర్యాలు ఉండే విధంగా చూసుకోవాల్సిందిగా భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి గుమాస కమల, ఎర్రోజు శ్రీనివాస్, కోదాటి కళావతి, షేక్ గౌస్ బాబా, ప్రణయ్, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు అదేవిధంగా బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కన్నాల ఎర్ర చెరువును కబ్జాకోరల నుండి కాపాడండి

### సింగరేణి కార్మిక ఐక్య వేదిక నాయకుల డిమాండ్




**అక్షర విజేత బెల్లంపల్లి :** కన్నాల ఎర్ర చెరువును సందర్శించి పరిశీలించిన సంయుక్త కిసాన్ మోర్చా - సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక నాయకులు, వృధాగా పోతున్న వేల క్యూసెక్కుల నీరు. ఎర్ర చెరువును వెంటనే పునరుద్ధరించాలి సంయుక్త కిసాన్ మోర్చా - సింగరేణి కార్మిక సంఘాల ఐక్యవేదిక డిమాండ్. కన్నాల చెరువు కింద భూములకు సాగునీరు అందించే, మత్స్యకారులకు చేపల పెంపకం ఉపాధినిచ్చే చెరువును, గీతా కార్మికులకు ఉపాధినిచ్చే తాడి చెట్లను, సైతం గతంలోనే కూకటివేళ్లతో తీసివేశారు. దీనిపై ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేస్తే నామమాత్రపు జరిమానాలు విధించి చేతులు దులుపుకున్నారు రియల్ ఎస్టేట్ కబ్జాకోరుల నుండి ఎర్ర చెరువును కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం. కన్నాల ఎర్ర చెరువుకు పైన సుబ్బారావు తోటలో మరొక రియల్ ఎస్టేట్ వ్యాపారం ప్లాట్ల బిజినెస్ నడుస్తుంది దీంట్లో కూడా ఒక చెరువు ఉంది దీనికి కూడా గండి కొట్టారు. ఇవి రెండు కూడా లింకు చెరువులు కరోనాకాలంలోనే అవకాశాన్ని అదునుగా చేసుకొని చెరువు కట్టకు గండి కొట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలని ఇరిగేషన్, రెవెన్యూ, బెల్లంపల్లి సబ్ కలెక్టర్, జిల్లా కలెక్టర్ లకు విజ్ఞప్తి చేస్తున్నాం. పురాతన చెరువైన ఎర్ర చెరువును గతం నుండి బడా భూ యజమానికి అనుకూలంగా క్రమంగా కుదిస్తూ చెరువు విస్తీర్ణాన్ని తగ్గించి లంచగొండి అధికారులు ఆ ప్రాంత బడా భూ యజమానికి అనుకూలంగా రికార్డులు తయారు చేయించుకొని ఎర్ర చెరువును కబ్జాకు గురి చేశారు. ఇప్పుడు తిరుమల హిల్స్ యజమాన్యం ఏకంగా చెరువుకు గండి కొట్టడం ద్వారా నది భూగర్భంలోనే ఇండ్లు నిర్మించుకుంటూ ఎఫ్ టి ఎల్ , లెవెల్ లో ఫ్లాట్లు విక్రయిస్తున్నారు.ముంపుకు గురి కాకుండా ఉండడానికి ఏకంగా చెరువుకే గండి కొట్టి దాదాపు నాలుగు సంవత్సరాలు కావస్తున్న దీనిపై కన్నాల, లక్ష్మీపూర్, ప్రజలు, మాజీ సర్పంచు ఫిర్యాదు చేసినప్పటికీ దున్నపోతుపై వాన పడ్డట్టుగా స్పందించకుండా ఉంటున్నారు అంటే అధికారులు రియల్ ఎస్టేట్ యజమాన్యాలు ఎంత మిలా ఖాతా అయ్యారు అనేది అర్థం చేసుకోవచ్చు తమకేది బాధ్యత లేదన్నట్టుగా వ్యవహరిస్తున్న వీరికి సహకరించిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులపై, విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. బెల్లంపల్లి శాసనసభ్యులు ఈ ఎర్ర చెరువు ఆక్రమణపై సమగ్ర విచారణకు ఆదేశించి సంబంధిత అధికారులు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకునేలా అధికారులను ఆదేశించాలని కోరుతున్నాం.లేనిపక్షంలో కన్నాల, లక్ష్మీపూర్, మత్స్యకారులు, గీత కార్మికులతో చేపట్టే ఆందోళన పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ నాయకులు ఎండి. చాంద్ పాషా, టిడిపి పట్టణ అధ్యక్షులు, మనీ రామ్ సింగ్, సిపిఐ , ఎమ్ ఎల్ రెడ్ స్టార్ నాయకులు గోగర్ల శంకర్, సింగరేణి గని కార్మిక సంఘం రాష్ట్ర కన్వీనర్ అంబాల. మహేందర్, టిడిపి పట్టణ నాయకులు బొల్లు మల్లయ్య, శంకర్, వేల్పుల శంకర్, దాసరి కుమార్, దుగుట రాజకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మురుగు కాలువల్లో యుద్ధప్రాతిపదికన పూడిక తొలగింపు పనులు






### క్షేత్రస్థాయిలో పర్యటించి పనులను పరిశీలించిన కలెక్టర్, సీ.పీ

### వర్షపు జలాలు నిలువ ఉండకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశం

### కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పరిస్థితి పరిశీలన

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లు, ఆయా నివాస ప్రాంతాలలో గల మురుగు కాలువల్లో వర్షపు జలాలు నిలువ ఉండకుండా పూడికతీత పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి స్థాయిలో శుభ్రం చేయించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు కురిసినప్పుడు వర్షపు జలాలతో చెత్తాచెదారం మురుగు కాలువల్లోకి చేరి, పూడిక వల్ల ముందుకు వెళ్లే అవకాశం లేక నగరంలోని పలు ప్రాంతాలు జలమయంగా మారుతున్నాయని అన్నారు. గురువారం పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్యతో కలిసి కలెక్టర్ నగరంలోని పలు సమస్యాత్మక ప్రాంతాలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ముఖ్య కూడళ్లలో ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న డ్రైనేజీల స్థితిగతులను పరిశీలించారు. ఖానాపూర్ సమీపంలోని డ్రైనేజీని, నిజామ్ కాలనీలోని డ్రైనేజీని, తీన్ కమాన్ నుండి ఐ.డీ.ఓ.సి వరకు గల డ్రైనేజీలను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. కొత్తగా అవసరమైన చోట మురుగు కాల్వల నిర్మాణాల కోసం ప్రతిపాదనలను పంపాలని మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో నగరంలోని ఏ ఒక్క ప్రాంతం కూడా జలమయంగా మారకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. మురుగుకాలువల్లో పేరుకుపోయిన పూడికతో పాటు చెత్తా, చెదారం తొలగింపజేయాలని, ఎక్కడ కూడా వర్షపు నీరు నిలువ ఉండకుండా ముందుకు ప్రవహించేలా డ్రైన్లను శుభ్రం చేయించాలని కలెక్టర్ సూచించారు. భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున తక్షణమే జేసీబీలు పెట్టి, డీ-సిల్టింగ్ పనులను పూర్తి చేయించాలని అన్నారు. నూతనంగా నిర్మించనున్న డ్రైనేజీల పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టి, సకాలంలో పూర్తి చేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఇదివరకు వర్షాలు కురిసిన సమయాలలో వరద తాకిడికి గురైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలన్నారు. డ్రైన్లలోకి చేరే వర్షపు జలాలు పూడిక కారణంగా ఎక్కడికక్కడ నిలిచిపోవడం వల్లే పలు ప్రాంతాలు జలమయంగా మారుతున్నాయన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు పూడికతీత పనులను పక్కాగా జరిపించాలని అధికారులను ఆదేశించారు. నగర ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ ను కలెక్టర్, సీ.పీలు సందర్శించి, నిజామాబాద్ నగరంలోని వివిధ ప్రాంతాలలో వర్షాల వల్ల నెలకొని ఉన్న తాజా పరిస్థితులను పరిశీలించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, ఈ.ఈ మురళీమోహన్ తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాల వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందస్తు చర్యలు . . . మంత్రులు పొంగులేటి, తుమ్మల

### సీ.ఎస్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు, ఎస్పీలతో వరద పరిస్థితులపై సమీక్ష జరిపారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా అన్ని జిల్లాలకు ప్రత్యేకంగా రూ. కోటి చొప్పున నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అవసరమైన చోట ఈ నిధులను వెచ్చించాలని, ఇంకనూ అవసరమైతే నిధులు కేటాయిస్తామని, నిధుల సమస్య ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్చలు తీసుకోవాలన్నారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. వర్షాలకు విద్యుత్ వైర్లు తెగిపోయినట్లైతే, తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని, రోడ్లు తెగిపోయిన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సాధారణ జన జీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ భారీ వర్ష పరిస్థితిని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో సాధారణ స్థాయిలోనే వర్షాలు కురుస్తున్నాయని, గురువారం ఉదయం సగటున 23మి. మీ వర్షపాతం నమోదైందని మంత్రులు, సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. జిల్లాలో పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, అయినప్పటికీ రానున్న 48 గంటల పాటు భారీ వర్ష సూచన దృష్ట్యా అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశామని, ఎలాంటి పరిస్థితి తలెత్తిన సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు క్షేత్రస్థాయి సిబ్బంది సన్నద్ధమై ఉన్నారని తెలిపారు. ఇప్పటికే అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేశామని, అందరూ కార్యస్తానాలలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలోని శ్రీరాంసాగర్ రిజార్వాయర్ కు కూడా తక్కువగానే ఇన్ ఫ్లో వస్తోందని, 80.5 టీఎంసీ ల పూర్తి సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టులో గురువారం నాటికి 45 టీ.ఎం.సీల వరకు నీరు నిలువ ఉందని, పరీవాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశామని, ఎప్పటికప్పుడు వరద పరిస్థితిని సమీక్షిస్తున్నామని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నామని, శిథిలావస్థకు చేరిన ఇళ్ళలో ఉంటున్న వారిని ఖాళీ చేయిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వ యంత్రాంగం యావత్తు అప్రమత్తంగా ఉందని ప్రజలకు పూర్తి భరోసా కల్పిస్తున్నామని అన్నారు. ఎస్.డీ.ఆర్.ఎఫ్ సిబ్బంది 100 మంది అందుబాటులో ఉన్నారని అన్నారు. వీరితో పాటు శిక్షణ పొందిన మరో 20 మందితో కూడిన పోలీస్, ఫైర్ సిబ్బంది ఉన్నారని, ఒక బృందాన్ని మెదక్ జిల్లాలో సహాయక చర్యల కోసం పంపించామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్సులో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్ రావు, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రానున్న మూడు రోజుల్లో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం

**వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించిన**

**అన్ని శాఖలు పర్యవేక్షణ, అప్రమత్తంగా ఉండాలని**

**లోకట్టు ప్రాంతా ప్రజలు అప్రమత్తంగా ఉండాలిలి**

**తాండూర్ సబ్ -కలెక్టర్ శ్రీ ఉమా శంకర్ ప్రసాద్**

**సబ్ కలెక్టర్ కార్యాలయం - కంట్రోల్ రూం నెంబర్ 9110768664 సమాచారం 24 గంటకు పనిచేస్తుంది**

**అక్షర విజేత, తాండూరు** : తాండూర్ డివిజన్ నిరంతర వర్షాల నేపథ్యంలో రానున్న మూడు రోజుల్లో జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించినందున అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని సబ్ -కలెక్టర్ శ్రీ ఉమా శంకర్ ప్రసాద్ తెలిపారు.అదికారులందరూ హెడ్ క్వార్టర్ మేంటైన్ చేయాలనీ, ఎలాంటి సెలవులు ఇవ్వడం జరుగదని ఈ సందర్బంగా తెలిపారు.

**ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ :**

రెడ్ అలెర్ట్ ప్రకటించినందున తాండూర్ డివిజన్ పర్దిలోని లో ప్రజలు ఎవ్వరు కూడా అత్యవసర మైతే తప్ప బయటికి రాకూడదని , ప్రజలకు , పశువులకు, ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. తాండూర్ డివిజన్ లో ఆయా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలు తమ యాక్షన్ టీంలకు సంబంధించి ఫీల్డ్ ఆఫీసర్లు, సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, తప్పనిసరిగా కంట్రోల్ రూమ్లను ఏర్పాటు చేసుకుని 24/7 అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు. విద్యుత్, రెవెన్యూ, పోలీసు, ఆర్అండ్ బీ, పంచాయితీరాజ్, ఇరిగేషన్ శాఖలను సమన్వయం చేసుకుని ప్రమాదకరంగా ఉండే ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని, ముఖ్యంగా భారీ వర్షాల వల్ల జిల్లాలో ఎలాంటి ప్రాణ నష్టం (మనుషులు/ జంతువులు) జరగకుండా చూడాలని సబ్ కలెక్టర్ సూచించారు. పశువులకు వ్యాదులు రాకుండా వెటర్నరి సిబంది అందుబాటులో ఉండి సరిపడా మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. పాఠశాలలు, హాస్టల్స్తో పాటు శిథిలావస్థకు చేరిన భవనాలను గుర్తించి ఖాళీ చేయించాలని, పురాతన భవనాల్లోని సాధారణ పౌరులను కూడా సురక్షిత భవనాలకు తరలించాలన్నారు. పెద్ద ఎత్తున వర్షం పడినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని, భారీ వర్షాలపై మున్సిపాలిటీల్లో, మండలాల్లో ప్రజలకు ప్రచారం ద్వారా అవగాహన కల్పించాలని, ఫంక్షన్ హాల్స్ సిద్ధంగా ఉంచాలని సబ్ కలెక్టర్ తెలిపారు. ప్రమాదరంగా ఉన్న చెరువులు, ప్రాజెక్టులను పరిశీలించి లీకేజీలు ఉంటేగుర్తించి వెంటనే పరిష్కరించాలని, షార్ట్ సర్క్యూట్ జరగకుండా విద్యుత్ శాఖ అధికారులను అప్రమత్తం చేయాలన్నారు. వర్షాల నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని, ముందస్తుగా నిల్వ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారికి ఆయన సూచించారు. రోడ్లపై విరిగిన చెట్లను అప్పటికప్పుడు తొలగించాలని, భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది పూర్తి స్థాయిలో ఫీల్డ్లో ఉండాలని సబ్ కలెక్టర్ తెలిపారు .అంగన్వాడి , స్కూల్స్ , రెసిడెన్షియల్ లలో ఎలాంటి సమస్య రాకుండా చూడాలన్నారు. గజ ఈతగాళ్ళు, ఫిషర్ మెన్స్ ను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు తాండూర్ డివిజన్ లో సబ్ సెంటర్లు, పబ్లిక్ హెల్త్ సెంటర్లు , అర్బన్ పబ్లిక్ హెల్త్ సెంటర్ల లో యాంటి స్నేక్ వినాన్ (ASV) మందులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి సెంటర్ లో ఎ ఎన్ ఎం ద్వార ఇంజక్షన్ తీసుకోవచ్చని సబ్ కలెక్టర్ తెలిపారు.సబ్ -కలెక్టర్ శ్రీ



ఉమా శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ అధికారులు ,సిబ్బంది అందరు అందుబాటులో ఉండి భారి వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణ నష్టం, పశువుల నష్టం, జరుగకుండా అన్ని శాఖల సమన్వయం తో పని చేయాలనీ అధికారులకు ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో కాజువే ల దగ్గరకు ప్రజలు ఎవ్వరు కూడా వెల్ల కుండ బారికేడ్స్ ఏర్పాటు చేయడము జరుగుతుందన్నారు. 72 గంటలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎక్కడ ఏ సమస్య వచ్చిన రెండు బృందాలు రోప్ తో రెడి గా ఉంటారని తెలిపారు. ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు తో సమన్వయము చేసుకుంటామన్నారు. వరదలు, ప్రమాదాలు సంభవిస్తే అత్యవసర పరిస్థితుల్లో సబ్ కలెక్టర్ కార్యాలయము లో కంట్రోల్ రూమ్ నెంబర్ - 9110768664, కు సమాచారం అందించాలని, కంట్రోల్ రూం 24 గంటకు పనిచేస్తుందని కలెక్టర్ వివరించారు.

# ప్రశాంతమైన నగరంగా ఖమ్మం అభివృద్ధి







**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం 36వ డివిజన్ లో స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల.**

**అక్షర విజేత ఖమ్మం:-** ప్రశాంతమైన నగరంగా ఖమ్మంను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి, ఖమ్మం 36వ డివిజన్ గాంధీ చౌక్ లో గురువారం 2 కోట్ల 25 లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ నగరంలో ప్రజలందరూ కలిసికట్టుగా ప్రశాంతంగా బ్రతకాలని గాంధీ చౌక్ వ్యాపారస్తులు ఎన్నికల సమయంలో కోరుకున్నారని, ప్రస్తుతం ప్రశాంతమైన ఖమ్మం నగరం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన తల్లి సోనియాగాంధీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని రైతుల శ్రేయస్సుకు, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రోడ్లు వెడల్పు చేసుకుంటే అభివృద్ధి సాధ్యం అవుతుందని, మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలను పెంచి గ్రీనరీ పెంపుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు.ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఖమ్మం నగరంలో అవసరమైన రోడ్లు, డ్రైన్ల అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. మంత్రి ప్రత్యేక చొరవ వల్ల ఖమ్మం ఖిల్లాకు రోప్ వే మంజూరు అయ్యిందని, ఖానాపురం ఊర చెరువు నుంచి అల్లిపురం వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని అన్నారు.ఖమ్మం నగర ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు వీలుగా వెలుగు మట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. 155 కోట్లతో మోడల్ మార్కెట్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రజల అంగీకారంతో రోడ్ల విస్తరణ పనులు చేపట్టామని అన్నారు. రైతాంగం బాగుంటే వ్యాపారాలు బాగా జరుగుతాయని అన్నారు. నగర అభివృద్ధి ఆకాంక్షించే మంత్రి తుమ్మలకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మేయర్ తెలిపారు. అనంతరం మర్చెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గౌరారం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన గజ్వేల్ ఏసిపి నర్సింలు

**అక్షర విజేత గజ్వేల్ :** వార్షిక తనిఖీల్లో భాగంగా గౌరారం పోలీస్ స్టేషన్ ను సందర్శించిన గజ్వేల్ ఏసిపి నర్సింలు పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు సీజ్ చేసిన వాహన వివిధ కేసులలో స్వాధీనం చేసుకున్న వాహనాలను రిసెప్షన్ మరియు స్టేషన్ రికార్డ్స్ సిడి ఫైల్స్ సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీలించారు.పోలీస్ స్టేషన్ సిబ్బంది వర్టికల్ వారీగా ఎవరెవరు ఏ విధులు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గజ్వేల్ ఏసిపి నర్సింలు మాట్లాడుతూ వర్టికల్ వారిగా సమర్థవంతంగా విధులు నిర్వహించాలి.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు సమాచారాన్ని సేకరించాలి.విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలి.ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యను పరిష్కరించాలి గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఉంచాలి. సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి.ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజల ధన,మాన ప్రాణరక్షణ ధ్యేయంగా విధులు నిర్వహించాలి. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. సీజ్ చేసిన వాహనాలను సంబంధిత వాహన యజమానులకు సాధ్యమైనంత త్వరగా అందజేయాలని సూచించారు. విపిఓ వ్యవస్థను మెరుగుపరచాలని వారంలో రెండు మూడు సార్లు గ్రామాలను సందర్శించాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన కొనసాగాలని





తెలిపారు. కేడీలు డీసీలు సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు.అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు. ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ప్రతిరోజు నిర్వహించాలన్నారు.ముందస్తు సమాచారాన్ని సేకరించాలని సైబర్ నేరాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. గ్రామాలను సందర్శించినప్పుడు గంజాయి ఇతర మత్తు పదార్థాలు బెట్టింగ్ సైబర్ నేరాల గురించి ప్రజలకు యువతి యువకులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలతో స్నేహపూర్వకమైన సంబంధాలు కలిగి ఉండాలని తెలిపారు. విధినిర్వహణ ఎంత ముఖ్యమో ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ విధులు నిర్వహించాలని తెలిపారు. మోటార్ సైకిల్ వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని



సూచించారు. వర్షాకాలం అయినందున తప్పకుండా జర్కిన్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గౌరారం ఎస్ఐ కరుణాకర్ రెడ్డి, ఏఎస్ఐలు పోచగౌడ్,రుక్కమ్మ, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ జాగిలాలతో మత్తు పదార్థాలు డ్రగ్స్ కొరకు విస్తృత తనిఖీలు ..





**అక్షర విజేత, పెద్ద శంకరంపేట్ :** గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాలను నిర్మూలించేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం పెద్ద శంకరంపేట బస్టాండ్ ఆవరణలో తర్ఫీదు పొందిన పోలీస్ జాగిలాలతో స్థానిక ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి నేతృత్వంలో ప్రత్యేక పోలీస్ బెటాలియన్ తో బస్టాండు పరిసర ప్రాంతాలలో మత్తు పదార్థాలను గుర్తుపట్టడానికి తనిఖీలు చేపట్టినట్లు ఎస్ఐ ప్రవీణ్ రెడ్డి తెలిపారు. గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలను బస్సుల్లో రవాణా చేసే ముఠాలు బస్టాండు పరిసర ప్రాంతాలలో నిల్వచేసే అవకాశం ఉందన్నారు. నిలువచేసే మత్తు పదార్థాలను ముఠా సభ్యులు తీసుకెళ్లినప్పటికీ తర్ఫీదు పొందిన జాగిలాలు మత్తు పదార్థాలను గుర్తించగలుగుతాయని ఆయన తెలిపారు. అందుకోసమే ప్రత్యేకంగా పోలీస్ జాగి లాలతో తనిఖీలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని సూచించారు. మత్తు పదార్థ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఫోటో రైట్ అప్. పెద్ద శంకరంపేట బస్టాండ్ పరిసరాలలో పోలీస్ జాగిలాలతో తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు.

## మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించిన 18వ వార్డు ప్రజలు

**బెల్లంపల్లి 'వార్డు సమస్యలు పరిష్కరించాలి'**



**అక్షర విజేత బెల్లంపల్లి :** భారీ వర్షాల నేపథ్యంలో కాలనీలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ రమేష్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం ఉదయం ఆయన పలు వార్డుల్లో పర్యటించారు. 18వ వార్డులో పర్యటించినప్పుడు కాలనీవాసులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. కొత్త సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మించాలన్నారు. రోజూ వీధులను శుభ్రం చేస్తూ పారిశుద్ధ్య నిర్వహణ చేపట్టాలని కమిషనర్ను కోరారు. కమిషనర్ రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డులో ఉన్న సమస్యలన్నీ త్వరగా పరిష్కరిస్తామని అలాగే భారీ వర్షాల కారణంగా ఎవరికైనా ఇబ్బందులు ఉంటే తమకు ఫోన్ చేయాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నాం

## మై ఛోట స్కూలు లో వైభవంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు





**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలో మై ఛోట స్కూలులో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గీత మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయాల గురించి తెలిసేలా చేయడం జరిగింది. అందరూ విద్యార్థులు వేషధారణలో అబ్బుర పరిచారు, దీనికి తల్లిదండ్రులు కూడా పాఠశాల యాజమాన్యానికి సహకరించారు. ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యాయులు స్పందన, ప్రణీత సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేందుకు

**ఇందిరా మహిళా శక్తి మిషన్**






**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల మండలం మండల కేంద్రంలోని బ్లాక్ ఆఫీస్ వద్ద గల రైతువేదికలో గురువారం ఇందిరా మహిళా శక్తి మిషన్ అంశాల పై గ్రామా సంఘాల పాలకవర్గ సభ్యులకు మరియు విఓఏలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సంఘంలో లేని మహిళలను గుర్తించి నూతన సంఘాలు ఏర్పాటు చేయడం లేక ఇదివరకే ఉన్న సంఘంలో చేర్పించడంతో పాటు కిశోర భాలికలు 15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు పిల్లలను కూడా సంఘం గా ఏర్పాటు చేయడం మరియు పొదుపులు జమ చేసుకునే అలవాటు చేసుకునే విధముగా తయారు చేయడం దివ్యంగుల సంఘాలు ఏర్పాటు చేసి వారికి భరోసా కల్పించడం అలాగే వృద్ధుల సంఘాలు 60 సంవత్సారాలు పైబడిన మహిళలను సంఘం గా ఏర్పాటు చేయడం వారి స్తోమతకు తగ్గట్టు నెలనెల పొదుపులు జమ చేసుకునే విధముగా వారికి చైతన్యం చేయడం వీరి సంఘం సమావేశంలో తగిన ఆరోగ్య ఇతర సమస్యలు గుర్తించి వారికి తగిన సహాయం కల్పించవచ్చని గ్రామ సంఘాల ప్రతినిధులకు మరియు విఓఏలకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఎపియం దేవరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ మండల సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ దేవరాజ్,మండల ఐసిడిఎస్ సూపర్ వైజర్,మండల సమాఖ్య అధ్యక్షుడు ఆమని, కార్యదర్శి జ్యోతి,కోశాధికారి అన్విత,సిబ్బంది సిసిలు కృష్ణమోహన్,చిన్న మల్లయ్య,గంగరాజం,ప్రభాకర్, కంప్యూటర్ ఆపరేటర్ లక్ష్మీనారాయణ,అకౌంటెంట్ సరితా,మండలంలోని అన్ని గ్రామ సంఘాల ప్రతినిధులు మరియు విఓఏ లు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ న్యూ బోయినపల్లిలో "క్రౌన్ బంక్వెట్ హాల్" ప్రారంభం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ న్యూ బోయినపల్లి ప్రాంతంలో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించిన క్రౌన్ బంక్వెట్ హాల్ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథులుగా హాజరై ఘనంగా ప్రారంభించారు. నిర్వాహకులు రవి కుమార్, విజయ్, సాయినాథ్, కిరణ్, అమర్ మాట్లాడుతూ... ప్రారంభోత్సవ ప్రత్యేక ఆఫర్గా హాల్ బుకింగ్ ఫీపై 50% డిస్కౌంట్ అందిస్తున్నట్లు తెలిపారు. 300 నుండి 500 మంది సామర్థ్యం గల ఈ ఎసి హాల్లో వాలెట్ పార్కింగ్, ఆధునిక లైటింగ్, సౌండ్ సిస్టమ్ వంటి సదుపాయాలు కలవని చెప్పారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ.. "పేద మరియు మధ్యతరగతి ప్రజలకు తక్కువ బడ్జెట్లో అందుబాటులో ఉండే విధంగా బంక్వెట్ హాల్ ఏర్పాటవడం అభినందనీయమైన విషయం" అని పేర్కొన్నారు.

## దుండిగల్ గండిమైసమ్మ లో తిరంగా పతాక ర్యాలీ



**అక్షర విజేత, దుండిగల్ :-** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా దుండిగల్ పురపాలక బీజేపీ ఆధ్వర్యంలో గండిమైసమ్మ చౌరస్తా లో త్రివర్ణ పతాక ర్యాలీ దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు పిసరి కృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించరు 78వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు దుండిగల్ మున్సిపాలిటీ బీజేపీ ఆధ్వర్యంలో పురపాలక భాజపా అధ్యక్షులు పీసరి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి భారతీయుని గుండెల్లో ముఖ్యంగా యువత మత్తుకు మాదక ద్రవ్యలకు బానిస కాకుండా వాటికి దూరంగా ఉంటూ అణువణువూ దేశ భక్తి నిండి ఉండాలని దేశంలో ఎప్పుడు ఎలాంటి విపత్తు వచ్చిన నేను సైతం దేశం కోసం అనే నినాదంతో ముందుకు నడవాలని కోరారు. సరిహద్దులో సైనికులు, గ్రామాల్లో రైతులు దేశం కోసం తన ప్రాణాలు సైతం లెక్క చేయకుండా కంటికి రెప్పలా దేశాన్ని కాపాడుతున్న వారిని స్ఫూర్తిగా తీసుకొని భారతజాతి ఐక్యత చాటాలని కోరుతూ "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా తిరంగా ర్యాలీ దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ చౌరస్తా లో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డి విగ్నేశ్వర్ చారి, జిల్లా ఉపాధ్యక్షురాలు బౌరంపేట్ మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షులు డి శ్యామ్ రావ్, జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు గోనె మల్లారెడ్డి, గుడ్ల జగదీశ్ తదితర బీజేపీ నాయకులు కార్యకర్తలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు

## గంజాయి అక్రమంగా విక్రయిస్తున్న వ్యక్తి - 4కెజీల గంజాయి పట్టివేత



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్లో అసద్ బాబా నగర్ కు చెందిన షేక్ ఇర్ఫాన్ గంజాయి అక్రమంగా అమ్ముతున్నట్టు విశ్వనీయ సమాచారం మేరకు గురువారం సిఐ స్వప్న ఆధ్వర్యంలో నిజామాబాద్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఎస్ హెచ్ ఓ షేక్ అక్రమ్ సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి తనిఖీలు నిర్వహించగా నిందితుడి వద్ద సుమారు (4) కిలోల ఎండు గంజాయి లభించినట్లు సిఐ తెలిపారు. నిందితుడు షేక్ అక్బం ను అరెస్ట్ చేశామని, మరో నిందితుడు షేక్ ఇర్ఫాన్ పరారీలో ఉన్నాడని తెలిపారు. కేసు నమోదు చేసి, అరెస్ట్ చేసిన నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచి జ్యుడీషియల్ రిమాండ్కు పంపినట్లు తెలిపారు. పరారీ లోనిందితుడు ఉన్న షేక్ ఇర్ఫాన్ కూడా త్వరలో పట్టుకుంటామని సిఐ స్వప్న తెలిపారు. ఈ దాడిలో ఎస్ఐ మల్లేశ్, సిబ్బంది సునీల్, షబ్బీర్, ధర్సింగ్, సంజయ్, సుచరిత పాల్గొన్నారు.

# నూతన పోలీస్ సర్కిల్ ప్రారంభోత్సవం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు








**అక్షర విజేత , గణపురం :** గణపురం మండల కేంద్రంలోనిపోలీస్ స్టేషన్లో నూతన పోలీస్ సర్కిల్‌ను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ,ఎస్పీ కిరణ్ కరేతో కలిసి ప్రారంభించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి.ఎస్.ఆర్ మాట్లాడుతూ శాంతిభద్రతల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల శాంతి భద్రతల బలోపేతం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందనీ,నూతన సర్కిల్ ఏర్పాటుతో చట్ట పరిరక్షణ మరింత సమర్థవంతంగా జరుగుతుందని అన్నారు.ఈ సర్కిల్ పరిధిలో గణపురం, రేగొండ, కొత్తపల్లి గోరి మండలాల పోలీస్ స్టేషన్లు ఉండనున్నాయని తెలిపారు.ఈ నూతన సర్కిల్ కి చెన్నమనేని కరుణాకర్ రావుని సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా ప్రభుత్వం నియమించిందని ఇన్స్పెక్టర్ కి ఎమ్మెల్యే జీఎస్సార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సిటీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలి

## డిఎంహెచ్ఓ కు ఫిర్యాదు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని బోధన్ రోడ్డులో సిటీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని బాధితులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం బాధితుడు మహ్మద్ సోహెల్ మాబూద్ మాట్లాడుతూ సిటీ ఆసుపత్రిలో నిపుణులు అయిన వైద్యం లేకుండానే వైద్యం అందంచి మోసం చేస్తున్నారని ఆరోపించారు. తమ తమ్ముడి భార్య ఫిట్స్ రాగా పరిస్థితి విషమించడంతో బోధన్ రోడ్డులోని సిటీ ఆసుపత్రికి గురువారం ఉదయం తీసుకురావడం జరిగిందన్నారు. నిపుణులైన న్యూరో స్పెషల్ లేకుండానే సిబ్బంది వైద్యం అందించడంతో పరిస్థితి విషమించిందని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమె పరిస్థితి మరింత విషమించడంతో యజమాన్యానికి ఫిర్యాదు చేయగా వారు తమపైనే దుర్భషలాడుతూ బెదిరించారని బాధితుడు వాపోయారు. దీంతో తాము దిక్కుతోచని పరిస్థితిలో రోగికి మరో ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. ఆసుపత్రి వ్యవహరిస్తున్న మోసంపై డీఎంహెచ్ వోకు ఫిర్యాదు చేయడంతో సానుకూలగా స్పందించారని తెలిపారు. తమ బదాన్ని పరిశీలించి ఆసుపత్రి పరిశీలిస్తామని , నిర్లక్ష్యం చేసినట్లు తేలితే తగు చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ వో మీడియాతో వెల్లడించారు.

# నీరుడి బాలమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు!

## తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా!!



**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని పోతుల బోగూడ గ్రామంలో నిరుడి నర్సింలు తల్లి నీరుడి బాలమ్మ మృతి చెందిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయించారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు పత్రాల ప్రశాంత్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్,స్వామి గౌడ్,పందుల వెంకటేష్,గద్దె శ్రీకాంత్,గద్దె నెల్లూరు,వెంకటేష్,దుర్గయ్య,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ నక్క అఖిలేష్ యాదవ్ విగ్రహ ఆవిష్కరణ





**అక్షరవిజేత. దేవరకొండ :** నక్క సత్యమ్మ నక్క వెంకటేష్ యాదవ్ చిన్న కుమారుడు డాక్టర్ కీర్తిశేషులు నక్క అఖిలేష్ యాదవ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ను అంజిరెడ్డి ఎమ్మెల్సీ బీజేపీ రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి డాక్టర్ వర్షిత్ రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించారు వారు మాట్లాడుతూ నక్క అఖిలేష్ యాదవ్ పేరు మీద నిరుపేదలకు అతని పేరు మీద స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించి అఖిలేష్ యాదవ్ ఆత్మ శాంతించాలి అని వారు పేర్కొన్నారు స్థానిక శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ దేవరకొండ పట్టణంలో నిరుపేద వృద్ధులకు మహిళలకు వంద మందికి వారి పేరు మీద చీరల పంపిణీ కార్యక్రమం చేశారు ఆనందంతో వారు ఈ భవిష్యత్తులో డాక్టర్ గా ఎన్నో సేవలందించాలి అని అఖిల్ యాదవ్ కోరిక నెరవేర్చకుండానే పోయింది అని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నక్క అనూష అన్వేష్ యాదవ్ నక్క నిరంజన్ నక్క బలరాం మాజీ సర్పంచ్ పున్న వెంకటేష్ నేతాల వెంకటేష్ ఏ టి కృష్ణ వసుకుల సుధాకర్ చెన్న మౌని రాములు సముద్రాల నగేష్ కే రామకృష్ణ నేనావత్ రాము దానం నరేందర్ రెడ్డి అంకురి నరసింహ తిరుపతి గౌడ్ అలంపల్లి నరసింహ ఎన్. జాన్ యాదవ్, మేకల శ్రీను ముచ్చర్ల ఏడుకొండలు భరత్ కుమార్ జలగటి మల్లేష్ కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు

# రక్తదానం మహాదానం... అశ్వారావుపేటలో ఎమ్మెల్యే జారె ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

## రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





**అక్షర విజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు ఈ శిబిరంలో స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన యువకులు మహిళలు ప్రజా ప్రతినిధులు రక్తం దానం చేసి రక్తదానం మహాదానం అని నిరూపించారు. ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన రక్తాన్ని ఆసుపత్రి రక్తనిధిలో భద్రపరిచి అత్యవసర సమయాల్లో పేదలు ప్రమాదంలో గాయపడిన వారు ప్రసవ సమయంలో అవసరం ఉన్న తల్లులకు ఉచితంగా అందించనున్నట్టు ఆసుపత్రి వైద్యులు తెలిపారు ఈ సందర్భంగా, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ. మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానమని ఒక్క బాటిల్ రక్తం ముగ్గురికి ప్రాణం పోస్తుందన్నారు ప్రతి ఆరోగ్యవంతుడూ సంవత్సరానికి కనీసం ఒకసారి రక్తదానం చేస్తే ఎవరూ రక్తం కోసం ఇబ్బందులు పడరని చెప్పారు అలాగే ఇలాంటి సేవా కార్యక్రమాలలో ముందుకు రావాలని అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే ఆసుపత్రిలో నూతన డిజిటల్ ఎక్స్ రే యూనిట్ ను ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి రమేష్. మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు. జూపల్లి ప్రమోద్. చిన్నంశెట్టి సత్యనారాయణ. గ్రామ శాఖ అధ్యక్షులు కూనచిన్నారావు. నాయకులు వైద్య సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు,

# విభజన గాయాలు స్మరించుకుంటూ నివాళి










**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** దేశ విభజన సమయంలో నెలకొన్న భయానక పరిస్థితుల్లో ప్రాణత్యాగాలు చేసిన వారిని స్మరించుకుంటూ విభజన గాయాల స్మారక దినం సందర్భంగా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో గురువారం బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సంఘని రవి, సామ మైపాల్ రెడ్డి,పన్నాటి మల్లేశం,కోన శ్రీనివాస్, సంత శ్రీకాంత్ రెడ్డి,పొన్నగంటి గౌతం,పొన్నగంటి రాఘవేంద్ర,అరవింద్,ఆంజనేయులు,శ్రీనివాన్ పలువురు పాల్గొన్నారు.

# యాదవ రెజిమెంట్ కలశ యాత్రకు ఘన స్వాగతం పలికిన మల్లి బాబు యాదవ్

## స్వాగత కార్యక్రమంలో

## చిలకల వెంకట నరసయ్య, నాగ సీతారాములు, కెప్టెన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్, కో కన్వీనర్ కిరణ్ కుమార్





**అక్షర విజేత ఖమ్మం:-** యాదవ రెజిమెంట్ ను పునరుద్ధరించాలని,యాదవులకు, జనాభాపరంగా యాదవులకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలని, రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు సమస్యలపై పోరాడాలని యాదవులను ఉద్దేశించి అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకలమల్లి బాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, కెప్టెన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్, ప్రోగ్రాం కన్వీనర్ సి కిరణ్ కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో బీహార్ లోని పాట్నా నుండి చేపట్టిన యాదవ రెజిమెంట్ కలశ యాత్ర కు కామేపల్లి మండలం పండితాపురం గ్రామం వద్ద అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, కామేపల్లి మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో భారీ ఎత్తున మేళతాళాలతో, యాదవ సాంప్రదాయ మైన గంగిరెద్దులాట, కోలాట నృత్యం, పొడ పత్రపు బేరి నాదాలతో, వందలాదిమందితో భారీ ఎత్తున ఊరేగింపు ర్యాలీతో ఘనంగా స్వాగతం నిర్వహించారు. పండితాపురం నుండి ఇల్లందు మెయిన్ రోడ్ లోనే కొత్త లింగాల కోట మైసమ్మ గుడి వద్దకు చేరుకొని అక్కడ పూజా కార్యక్రమం నిర్వహించి, తగాంతరం మహబూబాద్ జిల్లా సరిహద్దు డోర్నకల్ వరకు ర్యాలీ కొనసాగింది. ర్యాలీలో మల్లి బాబు యాదవ్,కెప్టెన్ జక్కుల శ్రీనివాస్ యాదవ్ తో పాటు కోలాటం లో పాల్గొని నృత్యం చేసి యాదవులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ 1962లో జరిగిన భారత్ చైనా యుద్ధంలో యాదవ రెజిమెంట్ కు సంబంధించి 114 మంది యాదవ సైనికులు వీర మరణం చెందారని, అమరులైన వారి త్యాగాలను స్మరించి, గౌరవించకపోగా యాదవ రెజిమెంట్ ను రద్దు చేయడం చాలా దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవ రెజిమెంట్ ను పునరుద్ధరించాలని, ఆర్థికంగా చాలా వెనకబడి ఉన్న యాదవ కులాన్ని బిసి డి నుండి బిసి ఎ గా మార్చాలని, బీసీ కులాల్లో అత్యధికంగా ఉన్న యాదవులకు చట్టసభలలో తగిన ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిలకల వెంకట నరసయ్య,టిపిసిసి కార్యదర్శి, నాగ సీతారాములు యాదవ్, జక్కుల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి పోలేబోయిన శ్రీహరి రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు ఐక్యత తో మన డిమాండ్లు సాధించుకోవచ్చని, ఉత్తర భారత దేశంలో ఇతర బీసీ కులాలను కలుపుకొని యాదవులు రాజ్యాధికారాన్ని శాసిస్తున్నారని, అగ్రకులాల రాజకీయ చదరంగంలో, పావులుగా మారవద్దని, బీసీలలో అధిక సంఖ్య బలం ఉన్న మనమే శాసించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ్ విజన్ నిర్వాహకులు రాజశేఖర్ యాదవ్ నక్క మహేష్ యాదవ్‌జోన బోయిన పాపయ్య, మంద నాగేశ్వరరావు, దొంతబోయిన ఉపేందర్, అంగడాల నరసింహారావు, కాకన బోయిన నాగేశ్వరరావు, మొరిమేకల కోటయ్య, కనక బండి విజయలక్ష్మి, మేకల నాగేశ్వరరావు, రాయల వీరన్న, అడ్డగోడ ఐలయ్య, ఇమ్మడి తిరుపతిరావు, దేగల ఉపేందర్, తెల్లబోయిన రమణ, సత్తి వీరబాబు, జక్కుల బ్రహ్మయ్య మేకల అశోక్ గడ్డం శ్రీను, మేకల మల్లికార్జునరావు, బానోతు నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు కేతబోయిన రాంబాబు, కానబోయిన బిక్షం చిన్నబోయిన వీరబాబు సత్తి చిట్టిబాబు, పాటిబండ్ల ప్రసాదు, శీలం పుల్లయ్య మేకల లక్ష్మీనారాయణ, బండి ఎల్లయ్య చల్ల మల్లయ్య సోమనబోయిన మల్లికార్జునరావు, చింతల వెంకయ్య అరవ లాల్ కృష్ణ, మరియు తదితర యాదవులు, ఇతర బీసీ ఎస్సీ ఎస్టీ కులాల వారు వందలాదిమందిగా భారీ ఎత్తున పాల్గొన్నారు.

# సింగూర్ నీటి విడుదలతో జలదిగ్బంధంలో ఏడుపాయల

## ఏడుపాయల ఆలయం చుట్టూ చేరిన మంజీర వరద

## ఘనపురం ప్రాజెక్టుపై ఉధృతంగా ప్రవహిస్తు పరవళ్లు తొక్కుతున్న మంజీర

## రాజగోపురంలో పూజలందుకుంటున్న వన దుర్గామాత

## వనదుర్గా ప్రాజెక్టు వద్ద నీటి ప్రవాహాన్ని పరిశీలించిన ఆర్డీఓ రమాదేవి







**అక్షరవిజేత,పాపన్నపేట :** ఎం బాగారెడ్డి సింగూర్ ప్రాజెక్టు నుండి నీటి విడుదలతో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఏడుపాయల వనదుర్గా భవానీ మాత ఆలయం చుట్టూ మంజీరా వరద చేరి ఉధృత స్థాయిలో ప్రవహిస్తుంది. దీంతో వన దుర్గాదేవి ఆలయం జలదిగ్బంధంలో ఉంది. ఆలయం ముందు నుండి ఉధృతంగా నీరు వస్తుండడంతో మంజీర పరవళ్లు తొక్కుతుంది. ఘణపురం వనదుర్గా ప్రాజెక్టు పై నుండి మంజీర పరవళ్లు తొక్కుతూ ఉధృతంగా ప్రవహిస్తుంది. సింగూర్ డ్యాం మంజీరా బ్యారేజ్ నుండి నీటిని విడుదల చేశారు. దీంతో ఏ క్షణానైనా భారీగా వరద వచ్చే అవకాశం ఉంది. గురువారం ఉదయం మంజీర ప్రవాహం ఉధృతి పెరిగింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వనదుర్గ ఆలయ పరిసర ప్రాంతాల్లోకి ఎవరు వెళ్లకుండా చర్యలు చేపట్టారు.వర్షాలకు ఘనపురం డ్యామ్ పై నుండి ఏడుపాయల్లో మంజీర గలగల పారుతూ పొంగిపొర్లుతూ ఉధృతంగా ప్రవహిస్తుంది. ప్రాజెక్టు పై నుండి మంజీరా పరవళ్లు తొక్కుతూ నిజాంసాగర్ వైపు పరుగులిడుతూ దుర్గాదేవి అమ్మవారి ఆలయం ముందు నుండి ఉధృతంగా నీరు ప్రవహిస్తుంది. మంజీర పరివాహక ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మెదక్ ఆర్డీఓ రమాదేవి, ఆలయ ఈఓ చంద్రశేఖర్,ఇరిగేషన్ ,రెవిన్యూ, పోలీస్, దేవాదాయ శాఖ అధికారులు సూచించారు. ఏడు పాయలకు వచ్చే భక్తులు రాజగోపురం వద్ద దేవస్థానంవారు ఏర్పాటు చేసిన ఉత్సవమూర్తి వన దుర్గాదేవిని దర్శించుకొని పూజలు నిర్వహించుకోవాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఏడుపాయలకు వచ్చిన భక్తులు,పర్యాటకులు ఉధృతంగా ప్రవహిస్తున్న మంజీరను తిలకిస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదిస్తూ, రాజగోపురంలో ఉన్న దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. వనదుర్గా ప్రాజెక్ట్ వద్ద ఉధృత నీటి ప్రవాహాన్ని పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

# రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్రకు కాంగ్రెస్ నేతల ఘన స్వాగతం



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కామారెడ్డి పట్టణంలోని సిరిసిల్ల బైపాస్ రోడ్డు నుండి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం వరకు యాత్ర సాగిన రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్రకు డిసిసి అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్ మద్దిచంద్రకాంత్ రెడ్డి పండ్ల రాజు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. రాజీవ్‌గాంధీ సద్భావన జ్యోతి యాత్రకు డిసిసి అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్, మహమ్మద్ ఇలియాస్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సిరిసిల్ల బైపాస్ రోడ్డు నుండి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయం వరకు యాత్ర లో కాగడను అందుకొని, కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. దేశం కోసం ప్రాణాలర్పించిన గొప్ప నేత రాజీవ్ గాంధీ అని అన్నారు. రాజీవ్ హయాంలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. దేశం సంఘటితం కోసం కృషి చేశారని కొనియాడారు. యువతకు 18 సంవత్సరాల్లోనే ఓటు హక్కు కల్పించడంలో ప్రత్యేక పాత్ర పోషించారు. ముఖ్యంగా పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడం, టెలికమ్యూనికేషన్స్, కంప్యూటర్ రంగాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం వంటివి రాజీవ్ గాంధీ దూరదృష్టికి నిదర్శనమని పేర్కొన్నారు. నేటి యువతరం ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను స్ఫూర్తిగా తీసుకోవాలని, దేశ పురోగతికి పాటుపడాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీలో గూడెం శ్రీనివాస్ రెడ్డి,భీమ్ రెడ్డి, సుతారి రమేష్, నౌసిలాల్, జనగామ రాజు, రాజా గౌడ్, గుడుగుల శ్రీనివాస్, ఐరేని సందీప్, సిరాజుద్దీన్, కన్నయ్య, గోనే శ్రీనివాస్, తేజ ప్రసాద్, సిద్ధిక్, అజ్మత్, ప్రసన్న, రవీందర్ గౌడ్, లడ్డు, బట్టు మోహన్, జొన్నల నర్సింలు, అతిక్, ఖదీర్, శంకర్, హెూసన్న, ఎంకె, ప్రవీణ్ కుమార్, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మట్టి మనుషుల (కుమ్మరి సంఘం /శాలివాహన )రాజకీయ ఆత్మీయ,చైతన్య సమావేశం











**అక్షర విజేత ఖమ్మం రూరల్:-** శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజకీయ చైతన్య సమావేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్రమాజీ డిజిపి జుజ్జవరపు పూర్ణచంద్రరావు రాయల్ వోక్ ఎం.ఎన్.ఆర్ ఏసి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కుమ్మరి కుల బంధువులు రిసీవ్ చేసుకుని వారితో మమేకమైన తీరుని కుల బంధువుల మధ్య ఆత్మీయత పంచుకున్నందుకు వారు సంతోషాన్ని వెలిబుచ్చారు. శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ మరియు శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజకీయ చైతన్య సమావేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర మాజీ డిజిపి జుజ్జవరపు పూర్ణచంద్రరావు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు 16 సార్లు ఎన్నిక నిర్వహించిన ఎమ్మెల్యేల కోటాలో జరిగిన వాస్తవ పరిస్థితులను సభలో వచ్చిన వారందరికీ కూలంకుషంగా విశదీకరించారు. కుమ్మరి కులంలో పుట్టి 1.04 జనాభా శాతం ప్రకారం ఉన్న మన తెలంగాణ రాష్ట్రంలో స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి నేటి వరకు కూడా అసెంబ్లీకి అడుగుపెట్టకపోవడం గురించి పూర్తిగా వివరించి రాజకీయంగా ఏ విధంగా ఎదగాలి అని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన బీసీ టైమ్స్ లీడర్ సంఘపు సూర్యారావు మాట్లాడుతూ సంఘంలో విద్య అనేది చాలా ముఖ్యమని విద్యతోటి అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని అన్ని విధాలుగా ఆలోచిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా మట్టి మనుషులు పత్రిక ఎడిటర్ మాట్లాడుతూ కుల సంఘ అభివృద్ధికి ఏ విధంగా పాటుపడాలి కులమంటే మట్టి కాదోయ్ కులం అంటే మనుషులోయ్ కులం రాజకీయంగా ఎదగాలంటే ఏ విధంగా చేయాలనేది పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ కుమ్మరి కులంలో పుట్టిన ప్రతి ఒక్కరూ విద్య పరంగా ఎదగాలని ప్రతిష్టాత్మకమైన ఐఐటి, ఐఐఎం చదువుకునే కుమ్మరి కులస్తుల విద్యార్థిని విద్యార్థులకు ఏ ఆర్థిక సహాయం కావాలన్నా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ చేయూతనిస్తుందని తెలియజేశారు. దరిపల్లి విద్యాసంస్థల్లో ఉచిత విద్యాబోధన మరియు భోజనవసతి సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ సభను ఉద్దేశించి మాట్లాడుతూ అందరి సలహాలు సూచనలు తోటి సొసైటీని బలోపితం చేసి ముందుకు తీసుకుని వెళ్తానని తెలిపారు. ఈ సందర్భంగా శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రాజకీయ చైతన్యం కలిగి ఉండాలని ప్రతి ఒక్కరికి కూడా విద్యాబుద్ధులు నేర్పించాలని తద్వారా కుమ్మర కుల అభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ మరియు శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ సభ్యులను తెలంగాణ రాష్ట్ర మాజీ డిజిపి జుజ్జవరపు పూర్ణచంద్రరావు ప్రత్యేకంగా పేరుపేరునా అభినందించారు. ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు మరియు దరిపల్లి విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్, శ్రీ శ్రీ శ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ అధ్యక్షులు తిగుళ్ల వెంకటరమణ, శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కానుగుల రాధాకృష్ణ, కొత్తగూడెం జిల్లా నాయకులు బాడిశ శంకర్రావు , మల్లెల రామనాథం అడ్వకేట్ ఓరుగంటి శేషగిరిరావు, అడ్వకేట్ మామిడి హనుమంతరావు, ఖమ్మం జిల్లా నాయకులు శనిగరం ఉపేందర్ శనిగారపు సత్యనారాయణ , శ్రీశ్రీశ్రీ దక్ష ప్రజాపతి శాలివాహన సొసైటీ కార్యవర్గ సభ్యులు కార్యదర్శి విలాసాగారపు ప్రసాద్, ట్రెజరర్ కొలిచలం చిరంజీవి, రాచర్ల రాజు, అలాగే శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ జిల్లా ఉపాధ్యక్షులు కాంపాటి రమేష్, ప్రధాన కార్యదర్శి మొగలిచెర్ల వెంకటేశ్వర్లు, ప్రచార కార్యదర్శి దరిపల్లి భాస్కర్, సంయుక్త కార్యదర్శి గుమ్మడేల్లి సైదారావు, సమన్వయకర్త సర్వయ్య, గౌరవ సలహాదారులు పోలూరి పరశురాములు, పోరల్ల కృష్ణ అధిక సంఖ్యలో కుమ్మరి కుల బంధువులు పాల్గొని సభను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమం తర్వాత ఇటీవలే అనారోగ్యానికి గురైన వనజీవి జానమ్మ ని తెలంగాణ రాష్ట్ర మాజీ డిజిపి జుజ్జవరపు పూర్ణచంద్రరావు మర్యాదపూర్వకంగా కలిసి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

# భారీ వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## మంత్రులు పొంగులేటి తుమ్మల


భారీ వర్షాల వల్ల ప్రాణ నష్టం, ఆస్తి నష్టం

వాటిల్లకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.

రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

సీ.ఎస్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష





**అక్షర విజేత కొత్తగూడెం :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అంతటా అప్రమత్తంగా ఉండాలని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రులు ఆయా జిల్లాల కలెక్టర్ లు, పోలీస్ కమిషనర్ లు, ఎస్పీలతో వరద పరిస్థితులపై సమీక్ష జరిపారు. భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తున్నందున ఎక్కడ కూడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవించకుండా, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రులు సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా అన్ని జిల్లాలకు ప్రత్యేకంగా రూ. కోటి చొప్పున నిధులు కేటాయించడం జరిగిందన్నారు. అవసరమైన చోట ఈ నిధులను వెచ్చించాలని, ఇంకనూ అవసరమైతే నిధులు కేటాయిస్తామని, నిధుల సమస్య ఎంతమాత్రం లేదని స్పష్టం చేశారు. గడచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ, మరికొన్ని ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైందని వీటిని దృష్టిలో పెట్టుకొని వచ్చే రోజుల్లో తగిన జాగ్రత్చలు తీసుకోవాలన్నారు. సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు గాను ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేసి వెనక్కు పిలిపించాలని, వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ప్రాంతాలలో చేపట్టవలసిన రక్షణ చర్యల గురించి ఆదేశాలు జారీ చేశారు. రైల్వే లైన్లు, లోలెవెల్ బ్రిడ్జీలు, కాజ్‌వేలు, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి వర్షం నీరు నిల్వకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా లోలెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీసు సిబ్బందిని నియమించాలని సూచించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, అలాగే త్రాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న చిన్న వర్షాలు 200 మిల్లీమీటర్లకే బ్యాక్ వాటర్ వల్ల అక్కడున్న ప్రజలను తరలించవలసి వస్తుందని దీనికి శాశ్వత పరిష్కారం కోసం అక్కడున్నవారిని తరలించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కలెక్టర్లకు సూచించారు. వర్షాలకు విద్యుత్ వైర్లు తెగిపోయినట్లైతే, తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని, రోడ్లు తెగిపోయిన చోట ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా ట్రాఫిక్ అంతరాయం లేకుండా, సాధారణ జన జీవనానికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని, తాగునీరు కలుషితం కాకుండా పర్యవేక్షణ చేయాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేస్తూ భారీ వర్ష పరిస్థితిని సమర్థవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఐ డి ఓ సి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూలి,జిల్లాలో సాధారణ స్థాయిలోనే వర్షపాతం నమోదవుతున్నప్పటికీ, చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామం లో గరిష్టంగా 125 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనదని తెలిపారు. అయినప్పటికీ ఎటువంటి పంట నష్టం, ఆస్తి నష్టం లేదా వరద ప్రభావం ఇప్పటివరకు సంభవించలేదని పేర్కొన్నారుక్షేత్రస్థాయిలో ఇరిగేషన్ మరియు వ్యవసాయ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారని తెలిపారు, ప్రతి గంటకు పరిస్థితిని సమీక్షిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు తక్షణ స్పందన కోసం జిల్లాలో విస్తృత ఏర్పాట్లు చేశామని వివరించారు. జిల్లాలో భద్రాచలంలో ఎన్‌డిఆర్ఎఫ్ బృందం, పాల్వంచలో ఎస్‌టిఆర్ఎఫ్ బృందం, అలాగే కొత్తగూడెం డివిజన్ పరిధిలోని చాతకొండ పోలీస్ బెటాలియంలో 100 మంది శిక్షణ పొందిన సిబ్బంది సిద్ధంగా ఉన్నారని చెప్పారు. వరంగల్ లో వచ్చిన వరదలకు ప్రజలకు సహాయం అందించేందుకుగాను పాల్వంచ ఎస్డిఆర్ఎఫ్ బృందం పంపించామని తెలిపారు. అదేవిధంగా రోపులు, లైఫ్ జాకెట్లు, టార్చ్ లైట్లు, హ్యాండ్ మైకులు వంటి అత్యవసర పరికరాలు జిల్లా మరియు మండల కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు వివరించారు. ఫైర్ శాఖ వద్ద 2 బోట్లు, పోలీస్ శాఖ వద్ద 5 బోట్లు %-% మొత్తం 7 బోట్లు జిల్లాలో మోహరించబడి ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఎటువంటి విపత్తు పరిస్థితులు తలెత్తినా జిల్లా పరిపాలనా యంత్రాంగం సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని కలెక్టర్ వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సి పి ఓ సంజీవరావు, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఓ ఎస్ డి వెంకటరమణ మరియు ఏవో అనంత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టి యు డబ్ల్యూ జే (ఐ జే యు)

# యూనియన్ ప్రెస్‌మీట్ కమిటీ ప్రమాణ స్వీకారం

హాజరైన టియూడబ్ల్యూజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాంనారాయణ

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని పిలుపు.




**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మం ప్రెస్‌క్లబ్ కమిటీ ప్రమాణ స్వీకారం, బాధ్యతల స్వీకరణ గురువారం ఘనంగా జరిగింది. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి టియూడబ్ల్యూజె(ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాం నారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. దేవాలయం లాంటి ప్రెస్‌క్లబ్‌ను అందరికీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్నారు. ప్రెస్‌క్లబ్ కమిటీ చేపట్టబోయే కార్యకలాపాలకు యూనియన్ అండదండలుఅందచేస్తుందన్నారు. ప్రెస్‌క్లబ్ సభ్యత్వం, భవిష్యత్ కార్యక్రమాల గురించి దిశానిర్దేశం చేశారు. టియూడబ్ల్యూజె(ఐజెయు) యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏనుగు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ కమిటీ ఆదర్శవంతంగా పని చేయాలన్నారు. జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, జిల్లా కార్యదర్శి మైసా పాపారావు, రాష్ట్ర నాయకులు వనం వెంకటేశ్వర్లు, స్తంభాద్రి హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు భూపాల్, మహేందర్, నగర అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాస్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి పసుపులేటి సత్యనారాయణ, నగర కోశాధికారి ఏలూరి వేణుగోపాల్, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాస్, జర్నలిస్టులు రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రెస్‌క్లబ్ కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

**ప్రెస్‌క్లబ్ ఐజేయు కార్యవర్గం ఇదే :**

ఉపాధ్యక్షులుగా మారబోయిన శ్రీనివాస్(ఖమ్మం టివి), మల్లిఖార్జున్(ఆంధ్రప్రభ), ఎనిగండ్ల శ్రీన (సూర్య), జి.రామారావు(ప్రెస్‌మీడియా), శివాజీ(భద్రాద్రి న్యూస్) ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శులుగా జుజ్జూరి ఉపేందర్(సాక్షి), ఇంద్రసేన(ప్రజాపక్షం), గోసు నాగేశ్వరరావు(ఫాస్ట్ న్యూస్), బుర్రి శ్రీనివాసరావు(పయనీర్), బిజ్జాల భాస్కర్(మనప్రజాప్రతినిధి) ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా నాగేశ్వరరావు(విజన్ ఆంధ్రా), టి.అశోక్(యువగళం), మందా వెంకటేశ్వర్లు(పోరాటగళం) ఎన్నికయ్యారు.




# సహజీవనానికి నిరాకరించిందని మహిళ దారుణ హత్య

మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** తనతో సహజీవనం కొనసాగించడానికి నిరాకరించిందన్న కక్షతో ఓ మహిళను హత్య చేసిన వ్యక్తని పోలీసులు ఎట్టకేలకు పోలీసులు చాకచక్యంగా కేసును ఛేదించి నిందితుడిని పట్టుకుని కటకటాల వెనక్కి తరలించారు. ఈ మేరకు వివరాలను వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ రఘుపతి వెల్లడించారు. ఈనెల 6వ తేదీన బస్ స్టాండ్ పక్కన ఉన్న రైల్వే కాంపౌండ్ వాల్ సమీపంలో ఒక గుర్తు తెలియని మహిళా మృతదేహం ఉందన్న సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. తమ విచారణలో మృతురాలు కామారెడ్డి జిల్లా, లింగాయపల్లి గ్రామానికి చెందిన గులాల సవితగా గుర్తించి, దర్యాప్తు చేపట్టడం జరిగిందన్నారు. మృతురాలితో సహజీవనం చేస్తున్న గన్నారం గ్రామానికి చెందిన పల్లె రాకేశ్ అలియాస్ నవీన్ అదుపులోకి తీసుకొని విచారించగా, తనతో సహజీవనం కొనసాగించటానికి నిరాకరించిన కారణంగా ఆమెను హత్య చేసినట్లు విచారణలో వెల్లడించారని తెలిపారు. అనంతరం నిందితుడిని అరెస్ట్ చేసి, కోర్టులో హాజరుపరచగా, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ హెచ్ ఓ రఘుపతి తెలిపారు. మృతురాలికి ఒక కూతురు ఉందని, నేరస్తుడికి గతం లో దొంగతనం కేసుల్లో జైలుకి వెళ్లి వచ్చిన అనుభవం ఉందన్నారు.

# సీతాఫల్మండి లో బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సీతాఫల్మండి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఈ.వి. నరేష్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహంకాళి జిల్లా అధ్యక్షుడు గుండ గొని భరత్ గౌడ్ హాజరయ్యారు. బీజేపీ సికింద్రాబాద్ నియోజకవర్గం అధ్యక్షుడు నరేష్ మాట్లాడుతూ, "నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ప్రతి ఇంట్లో జాతీయ జెండా ఎగరేయడం మన కర్తవ్యం" అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సికింద్రాబాద్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే సారంగపాణి, కృష్ణమూర్తి, ప్రభు గుప్తా, అంబల్ రాజేశ్వరరావు, సందీప్, అరవింద్, సతీష్ గౌడ్, సురేష్, ప్రభుదాస్ గుప్తా, కుమారస్వామి, కరుణాకర్, దేవప్రసాద్, వేణుగోపాల్, నరహరి మహేష్, కంకట్ల హరి, కంది నాగేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే వైష్ణవి కాకతీయ అమరావతి పాఠశాలల విద్యార్థులు దేశభక్తి గీతాలు పాడి, ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య సూచనలు చేశారు. వర్షాల వల్ల వర్షపు నీటి నిల్వలు, మలిన వాతావరణం వంటి కారణాల వల్ల డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నాయన్నారు. పరిసర ప్రాంతాలలో నీటినిల్వ వ్యర్థలను తొలగించాలని, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అదేవిధంగా, మురుగునీటి కాలువలు, విద్యుత్ స్తంభాలు, తీగల వంటి ప్రదేశాలలో ప్రమాదకర పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. చిన్న పిల్లలు బయటికి వెళ్తున్న సమయంలో తల్లిదండ్రులు వారిని గమనిస్తూ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. మున్సిపల్, విద్యుత్ శాఖ అధికారులకు కూడా ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదకర ప్రదేశాలలో హెచ్చరికల బోర్డులు, సూచికలు ఏర్పాటు చేయాలని, వాటిపై నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని సూచించారు. ప్రజల భద్రత కోసం అధికార యంత్రాంగం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని, అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

# ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి..

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్...

ముఖ్యమంత్రి సహయ నిది చెక్కులను పంపిణీ...

శరవేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు...



**అక్షర విజేత, వేములవాడ / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అర్హులైన 40 మంది లబ్ధదారులకు 12 లక్షల 93 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు. వైద్యారోగ్య రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిదాయకంగా మారిందని, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్యతలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వానికున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు. మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్‌ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 22 కోట్ల పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నాయి దొర డీజే సాంగ్ పోస్టర్ ను రిలీజ్ చేసిన రగుడంపల్లి

నాయిదొరో డీజే ఫుల్ సాంగ్ గురువారం రోజు యూట్యూబ్ లో రిలీజ్

స్నాపర్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ లో వస్తున్న ఫోక్ సాంగ్స్ చాలా బాగుంటాయి.

ముసిని అంజిబాబు నటించిన నాయి దొర డీజే పాటను వీక్షించి ఆశీర్వదించండి






**అక్షరవిజేత. దేవరకొండ :** దేవరకొండ పట్టణంలో బుధవారం రోజు స్నాపర్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ ప్రొడ్యూసర్ ముసిని యశ్వంత్ లక్ష్మణ ఆధ్వర్యంలో నాయి దొర డీజే రీమిక్స్ సాంగ్ పోస్టర్ ను రైటర్ సింగర్ యూట్యూబర్ వెంకటయ్య రగుడంపల్లి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్నాపర్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ లో ఫోక్ యాక్టర్ ముసిని అంజిబాబు నటించిన పాటలు ప్రేక్షకులందరిని, వీక్షకులందరిని బాగా అలరిస్తున్నాయని , అలాగే ముసిని అంజిబాబు నాకు మంచి మిత్రుడు అని ఆయన ఎంతో శ్రమించి పాటల కోసం కష్టపడుతూ పాటలను దేవరకొండ ప్రాంతం కోసం దేవరకొండ పరిసర ప్రాంతాలలో ఉన్న లొకేషన్ లను చూపించడానికి ప్రయత్నిస్తున్న ముసిని అంజి బాబుకు అభినందనందనలు.. అలాగే ఈ నాయి దొర డీజే పాట అందరినీ అలరించి విజయవంతం కావాలని మనస్పూర్తిగా కోరుకుంటూ. ముసిని అంజిబాబు ముందు ముందు ఇంకా ఎన్నో పాటలను, సమాజానికి ఉపయోగపడే షార్ట్ ఫిలిమ్స్ లాంటివి చేసి మంచి పేరు ప్రఖ్యాతలు అందుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో స్నాపర్ మ్యూజిక్ యూట్యూబ్ ఛానల్ నిర్మాత ముసిని యశ్వంత్ లక్ష్మణ, గద్దల పౌల్ రాజ్ , ముసిని అంజన్ కుమార్ నీలగిరి వార్త రిపోర్టర్, నేనావత్ స్వామి నాయక్ చందంపేట క్రైమ్ మిర్రర్ రిపోర్టర్, బూషరాజు రాములు, బురక ప్రభు, పొట్ట లవన్ తదితరులు పాల్గొన్నారు

# బీఈడీ కళాశాలల పై చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు వినతిపత్రం



**అక్షరవిజేత. దేవరకొండ :** దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని బిఈడి కళాశాలలు సిండికేటుగా ఏర్పడి బీఈడీ కౌన్సిలింగ్ ద్వారా వచ్చిన మొదటి సంవత్సరం విదార్థుల నుండి మొదటి సంవత్సరం ఫీ 28 వేల రూపాయలు చెల్లిస్తేనే అడ్మిషన్ చేసుకుంటామని లేదంటే అడ్మిషన్ ఇవ్వమని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నిబంధనలకు విరుధంగా వ్యవహరిస్తున్న చిన్మయి చంద్రమతి కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ దేవరకొండ శాసనసభ్యులు పరిధిలోని మిగతా సిండికేట్ కళాశాలలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఆర్డిఓ కార్యాలయంలోని డి టి కు వినతి పత్రం ఇచ్చిన ఎన్ ఎస్ యు ఐ జాతీయ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పానుగంటి శ్రీకాంత్. అనంతరం నల్గొండ జిల్లా కలెక్టర్ సి సి ను చెరవాణి ద్వారా సమాచారంఅందించడం జరిగింది ఈ కార్యక్రమంలో, డా.పంబల పర్వతాలు కాలే ప్రవీణ్, రామకృష్ణ , విజయ్ తదితరులు పాల్గొన్నారు

# చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేసిన డాక్టర్ కోట నీలిమ





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆధ్వర్యంలో గురువారం రాంగోపాల్ పేట్ డివిజన్ లో చిరువ్యాపారమే జీవనాధారంగా కుటుంబాలను పోషించుకుంటున్న చిరు వ్యాపారులకు ఎండకు, వానకు రక్షణగా ఉచితంగా గొడుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోట నీలిమ మాట్లాడుతూ.. భారీ వర్షాల నేపథ్యంలో చిరు వ్యాపారులు తమతమ వ్యాపారాలను నిర్వహించుకోవడంలో ఇబ్బందులు ఎదురుకొంటున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇందులో భాగంగా వారివారి వ్యాపారాలకు ఇబ్బంది కలగకుండా ఉండేలా గొడుగులు పంపిణీ చేశామన్నారు. గత కొన్ని రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండడంతో రోడ్డు పక్కన, కూడళ్లలో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న వారికి ఉపశమనం పొందేందుకు తమ వంతుగా గొడుగులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రోజంతా ఎండనక, వాననక చిరు వ్యాపారాలు నిర్వహించుకుంటున్న మహిళలు, వృద్ధులకు నీడనివ్వాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు డాక్టర్ కోట నీలిమకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సనత్ నగర్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షుడ త్రికల మనోజ్ కుమార్ ముదిరాజ్, హేమన్సింగ్ ఠాకూర్ డిసిసి సెక్రెటరీ, పంచముఖి హనుమాన్ టెంపుల్ చైర్మన్ పచ్చు రాజ్ కుమార్, ఈశ్వర్ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి టెంపుల్ చైర్మన్ మాకు ఎల్లేష్ శ్రీ వేణుగోపాల్ స్వామి టెంపుల్ చైర్మన్, మాణిక్రం ప్రభు గణేష్ టెంపుల్ ట్రస్ట్ బోర్డ్ నెంబర్ సురేష్ , విను , యాసీన్ , రఘు యాదవ్ , భాస్కర్ , పాండు గౌడ్ , జగదీష్, తదితరులు పాల్గొన్నారు

# శిథిల వ్యవస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల భవనాలకు నూతనంగా ఏర్పాటు చేయాలి



పీడీ ఎస్ యు

**అక్షర విజేత ఖమ్మం:-** ప్రభుత్వం ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సెలవులు ప్రకటించిన కొన్ని ప్రైవేటు కార్పొరేటు పాఠశాలలు కళాశాలలు నడుపుతున్నారు వీటిపై తక్షణమే చర్యలు తీసుకోవాలి.పిడిఎస్యు కారేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రెండు రోజులు భారీవర్షాలతో ఉండడం వలన జూనియర్ కళాశాల ను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్యు కారేపల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు సంజయ్ లోకేష్ లు పాల్గొని మాట్లాడుతూ. గత రెండు రోజుల నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తూ ఉన్నాయి లోతట్టు ప్రాంతాల నివసిస్తున్న ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని వారన్నారు శిదలవ్యవస్థలో ఉన్న పాఠశాలలు మరియు కళాశాలలో భవనాలను నూతన బిల్డింగులు ఏర్పాటు చేయాలి వర్షం వస్తే కొలవల తడుచుకుంటూ విద్యార్థులు గదులలో చదువుకుంటున్నారు జిల్లా అధికారులు ఏమి పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్న పరిస్థితి వాగులు ఏర్లు కాలవలు పక్కనున్న హాస్టల్స్ మరియు గురుకులాలు పాఠశాలలు కళాశాలలు విద్యార్థులు వేరే ప్లేస్ కి షిఫ్ట్ చేయాలని విద్యార్థులు ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు ప్రభుత్వానికి కోరారు పోయినసారి లాగా జరుపుకుంటా జిల్లా మంత్రులు పర్యవేక్షణ చేయాలని వారు కోరారు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు మరియు కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు ప్రభుత్వం సెలవులు ప్రకటించిన కొన్ని ప్రైవేటు కార్పొరేట్ యజమాన్యం స్కూలు నడుపుతున్న ఉంటున్నారు వీట్లపై జిల్లా అధికారులు స్పందించి విద్యార్థుల ప్రాణాలను కాపాడాలి ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు ప్రభుత్వానిడిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో పిడిఎస్యు మండల నాయకులు. చందు హేమంత్ అఖిల్ జీవన్ సాయి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.





# బీసీలకు బిజెపి పార్టీ వ్యతిరేకం

బిజెపి దొంగ ఓట్లను సృష్టించి మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం.

బిసిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.





**అక్షర విజేత ఖమ్మం :** బీసీలకు బిజెపి వ్యతిరేకం బిజెపి దొంగ ఓట్లను సృష్టించి మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి కేంద్ర ప్రభుత్వం అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గుమస్తాల సంఘం భవనంలో బీసీలకు తెలంగాణ రాష్ట్రంలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ సదస్సు జరిగింది. ఈ సదస్సుకి సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కులగనన చేపట్టిన తర్వాత బీసీలు 42 శాతం ఉన్నారని లెక్కలు తేల్చి చెప్పింది. అంతే కాకుండా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపించడం జరిగింది. కానీ అక్కడున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం దానిని పార్లమెంట్లో పెట్టి ఆమోదం పొందకుండా కాల యాపన చేస్తున్నారు. అంతేకాకుండా 42 శాతం లో ముస్లింలు ఉన్నారని సాకు తోటి బీసీ రిజర్వేషన్ ని బిజెపి అడ్డుకుంటుంది బిజెపి ఎప్పుడు కూడా మైనార్టీ ప్రజలు ఉన్నచోట అది ముస్లింలు ఉన్న చోట హిందువులకు ముస్లింలకు మత విద్వేషాలు రెచ్చగొట్టి ఎన్నికలలో లబ్ధి పొందాలని చూస్తూ ఉంటుంది. అలాంటి బిజెపి 42 శాతం లో 10% గా ఉన్న ముస్లిములు మరి అత్యధికంగా ఉన్న హిందువులను ఎందుకు కాదంటుంది ఇది ప్రజలందరూ గమనించాలి. ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో బిజెపి బలపడాలంటే ముస్లింలను అన్ని విధాలుగా దెబ్బతీయాలని ముస్లింలను బూచీలుగా చూపెట్టి ఓట్లు దండుకోవాలని చూస్తా ఉంది ప్రతి ఎన్నికల్లో కూడా ముస్లింల మధ్య హిందువుల మధ్య గొడవలు పెట్టడానికి ఎన్నికలలో ప్రచారహస్త్రాలుగా ఉపయోగించుకుంటుంది బిజెపి. కాబట్టి ఏదైనా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కోరుతూ ఉందో దానిని వెంటనే అమలు చేయాలని పార్లమెంట్లో ఆమోదింప చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోడీ దొంగ ఓట్లు సృష్టించి అధికారంలోకి వచ్చిండు అని ఇప్పుడు సాక్షాదారాలతో సహా తేట తెల్లమవుతుంది. ఇప్పుడు బీహార్ లో ఎన్నికలు వస్తున్నాయి అని చెప్పి అక్కడ బిజెపికి వ్యతిరేకంగా ఉన్న ఓట్లు అన్నింటిని తొలగిస్తా ఉంది సుమారు 65 లక్షల ఓట్లను ఆయా ప్రాంతాలలో తీసి వేసుకుంటూ వస్తుంది అంతేకాకుండా కేంద్ర ఎలక్షన్ కమిషన్ కూడా తన చెప్పు చేతల్లో ఉంచుకొని తను చెప్పినట్టు నడుచుకుంటూ ఎలక్షన్ కమిషన్ కూడా బిజెపికి అనుకూలంగా పనిచేస్తూ వస్తుంది ఇది ప్రజాస్వామ్య దేశం ఈ ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల కమిషన్ ఎవరికీ తొత్తుగా వ్యవహరించకూడదు కానీ ఇప్పుడున్న ఎలక్షన్ కమిషన్ బిజెపికి తొత్తుగా వ్యవహరిస్తూ వస్తుంది ఇది చాలా ప్రమాదకరం దేశానికి . అంతేకాకుండా ఎస్ ఐ ఆర్ పేరుతో ఓట్లను తొలగిస్తూ ఓటుని మళ్లీ నిరూపించుకోవాలంటూ ఆధార్ గుర్తింపు కార్డు గాని ఓటర్ గుర్తింపు కార్డు గాని పనిచేయదని తాను స్థానికంగా ఉన్నట్టు తన తాతల తండ్రులు దగ్గర్నుంచి బర్త్ సర్టిఫికెట్లు తెచ్చుకోవాలని చెపుతా ఉంది. ఇలా చెప్పటం వెనుక కుట్ర దాగి ఉందని ఇది ప్రజల గమనిస్తున్నారని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించే వరకు పార్లమెంటులో ఆమోదించే వరకు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజేనేపల్లి శ్రీనివాసరావు, పత్తిపాక నాగ సులోచన, సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు 31 డివిజన్ కార్పొరేటర్ యర్రా గోపి,షేక్.హిమామ్, యర్రా . రంజిత్, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య,వ్యాపార వర్గాల నాయకులు బండారు వీరబాబు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శివర్గ సభ్యులు యర్రా మల్లికార్జున్, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ నాయకులు షేక్ బాబు ,పోతురాజు జార్జి, షేక్ ఖాసిం, సోమవారపు సుధీర్, యర్రా. నగేష్, షేక్ మస్తాన్, కన్నె కంటి శ్రీనివాసచారి, తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల స్పూర్తి భావితరాలకు ఎంతో అవసరం



చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన

రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

అర్గుల్ గ్రామంలో పలు అభివృద్ధి

పనులకు శంకుస్థాపన







**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం జక్రాన్ పల్లి మండలం అర్గుల్ గ్రామంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆవిష్కరించారు. అలాగే గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు చేశారు. చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మ విగ్రహం పెట్టడం ఎంతో సంతోషం ఉందని, తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ కృషిని కొనియాడారు. మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం వల్ల భావితరాలకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. అర్గుల్ గ్రామంలో ఎంతోమంది మేధావులు ఉన్నారని, ఈ ప్రాంతం రాజకీయంగా ఎంతో ముందుందని అన్నారు. రజక సంఘ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని, విగ్రహం ఏర్పాటుకు కృషిచేసిన రజక సంఘం వారికి అభినందనలు తెలిపారు. బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం ఇస్తుందని, కేంద్రం మాత్రం బీసీల పట్ల వ్యతిరేకంగా ఉందని అన్నారు. బీసీల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం జరిగిందని గుర్తు చేశారు, అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కొరకు బిల్లు ఆమోదించామని, గవర్నర్ ఆమోదించిన తర్వాత కేంద్రానికి పంపితే కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో బిల్లును ప్రవేశపెట్టి, రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తే, కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. బిజెపి పార్టీ వారిని ప్రజలు నమ్మకూడదని, బిజెపి వాళ్లు ఎలక్షన్ల ముందు రాముడు పేరు చెప్పి ప్రచారం చేస్తూ ఓట్లు అడుగుతున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్ , సన్న బియ్యం, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్క మహిళ కాంగ్రెస్ పార్టీ ఇటువంటి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందో తెలుసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రైతులను రాజు చేశారని, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మేలు చేస్తుందని అన్నారు. రైతుల కోసం రైతు భరోసా, బోనస్, పంట రుణమాఫీ వంటి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు బోనస్ వేయడం జరిగిందని, నిరుపేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే అర్గుల్ గ్రామంలో ఎస్సీ వాడకు 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు కోసం శంకుస్థాపన చేశారు. ప్రాథమిక సహకార సంఘం గోదాం నిర్మాణం కోసం 20 లక్షల నిధులు తో శంకుస్థాపన చేశామని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య సెంటర్ భవనం నిర్మాణం కొరకు 20 లక్షల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగిందని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి ఇప్పటివరకు అర్గుల్ గ్రామానికి 1,06,75,000 నిధులను కేటాయించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ ముని మనుమరాలు శ్వేత ఐలమ్మ, సభ అధ్యక్షులు నిమ్మ గిరి విద్యా సాగర్, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గంగారెడ్డి, మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ ఐ సి బి ఎం ఎస్ చైర్మన్ సాయ రెడ్డి, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు గుపన్ పల్లి శంకర్, గ్రామ కమిటీ సభ్యుడు రజక సుదర్శన్, రజక సంఘ సభ్యులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# వాహనదారులకు ఎన్ హెచ్ ఏ ఐ తీపి కబురు

79 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వార్షిక పాస్ విడుదల చేసిన జాతీయ రహదారుల సంస్థ ( ఎన్ హెచ్ ఎ ఐ )

వార్షిక రుసుము 3000/- తో 200 ఉచిత టోల్స్

ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క వాహనాదరులు ఉపోయోగించుకోవాలి : దివ్య కర్నె ( ఎన్ హెచ్ ఎ ఐ ప్రాజెక్ట్ డైరెక్టర్ )




**అక్షర విజేత ఖమ్మం:**-వాహనాదారులు ఎప్పుడెప్పుడా అని వేచి చూస్తున్న సువర్ణ అవకాశం జాతీయ రహదారుల సంస్థ ఆచరణలోకితీసుకువచ్చింది. 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వాహనాదరులకు నూతన టోల్ విధానానికి రూపకల్పన చేసింది. కేవలం 3000 వేల వార్షిక రుసుము తో 200 టోల్ ప్రవేశాలకి అనుమతిని జారీ చేసింది. భారతదేశంలో ని జాతీయ రహదారుల, ఎక్స్ప్రెస్ హైవే లపై వర్తింపు అయ్యేలా ఆగస్టు 15 ఉదయం 00 గంటల నుంచి అమల్లోకి రానున్న నూతన సదుపాయం తో సొంత వాహనాలు కార్ జీప్ వ్యాన్ లకు ఎంతగానో మేలు జరుగుతుందని అజయ్ మాణికుమార్ ప్రాజెక్ట్ డైరెక్టర్ అన్నారు. వార్షిక పాస్ విధానాలు ఫాస్ టాగ్ లో ఆక్టివేట్ చేయబడ్డ వార్షిక పాస్ కేటాయించబడ్డ జాతీయ రహదారి, జాతీయ ఎక్స్ప్రెస్ వే ప్లాజాలలో ఒక సంవత్సరం లేదా 200 ట్రిప్పులకు ఉచితంగా ప్రయాణించడానికి అనుమతినిస్తుంది. ప్రతి ట్రిప్పుకు (ఎంట్రీ మరియు ఎగ్జిట్ ) వినియోగదారులు రుసుము లేని విధమైన వార్షిక పాస్ ఆగస్టు 15 నుంచి అమలులోకి రాబోతున్నట్లు ఎన్ హెచ్ ఎ ఐ ప్రకటించింది . ఈ వార్షిక పాసుని రాజ్ మార్గ్ యాత్ర మొబైల్ అప్లికేషన్ మరియు ఎన్ హెచ్ ఎ ఐ వెబ్సైట్లో మాత్రమే ఆక్టివేట్ చేయబడును. వాహన సంబంధిత పాస్ టాగ్ యొక్క అర్హత ధ్రువీకరించబడ్డ తర్వాత వార్షిక పాస్ ఆక్టివేట్ చేయబడుతుంది. రుసుము చెల్లించిన రెండు గంటల లోపు సంబంధిత రిజిస్టర్ పాస్ టాగ్ అమల్లోకి వస్తుంది.ఏ ఒక్క వాహనదారుడు కొత్త పాస్ టాగ్ తీసుకోవాల్సిన అవసరం లేదు వార్షిక రుసుము చెల్లించిన వెంటనే పాత పాస్ టాగ్ సాధారణ పాస్ లానే పనిచేస్తుంది. వార్షిక పాస్ యాక్టివేషన్ తేదీ నుండి ఒక సంవత్సరం లేదా 200 లావాదేవీలకి చెల్లుబాటు అవుతుంది ఒక సంవత్సరం తర్వాత లేదా 2 వినియోగించబడ్డ తర్వాత సాధారణ ఫాస్టర్ లాగానే పని చేస్తుంది వాణిజ్యపరమైన వాహనాలకు ఇది వర్తింపజేయదు. ఏ వాహనానికైతే వాహన నంబర్తో లింక్ చేయబడ్డ వాహనానికి మాత్రమే ఇది వర్తింపజేస్తుంది. ఒక జత ఎంట్రీ మరియు ఎగ్జిట్ ఒక ట్రిప్పుగానే లెక్కింపబడుతుంది. మీరు వినియోగించబడ్డ లావాదేవీలు రాజ్ మార్గ్ యాత్ర యాప్ ద్వారా పరిశీలన చేసుకోవచ్చు. ఈ వార్షిక రుసుము విధానం తప్పనిసరి కాదు ఇప్పటికే ఉన్న ఫాస్ట్ ట్రాక్ పర్యావరణ వ్యవస్థ యధాతథంగా పనిచేస్తూనే ఉంటుంది. మొదటి దశలో యాప్ మరియు వెబ్సైట్ ద్వారా 3000 రూపాయలు చెల్లింపు చేయడం ద్వారా మాత్రమే వార్షిక పాస్ ను ఆక్టివేట్ చేయవచ్చు మీ ఫాస్ట్ లో ఉన్న పాత బాలన్స్ ఈ నూతన విధానాలకు వర్తింప జేయదని సొంత వాహన దారులకు నూతన టోల్ విధానం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ



**అక్షర విజేత ఖమ్మం:**- ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలను మనం ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. యువత దేశాభివృద్ధిలో స్ఫూర్తిదాయక పాత్ర పోషించాలని సూచిస్తూ, ఐక్యత, సౌభ్రాత్రతతో ముందుకు సాగితేనే శాంతి, సామరస్యంతో పాటు దేశ ప్రగతి సాధ్యమవుతుందని అన్నారు. స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని, విజ్ఞానం%–%సాంకేతికతలో భారత్ ముందంజలో కొనసాగాలని ఆకాంక్షించారు. రైతులు, కార్మికులు దేశ బలమని గుర్తుచేస్తూ, గ్రామీణాభివృద్ధి ద్వారానే నిజమైన స్వాతంత్ర్యం ఫలిస్తుందని తెలిపారు. ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని గౌరవించాలని, దేశభక్తి మన హృదయాల్లో నింపుకోవాలని సూచించారు. భారతదేశం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకెళ్లాలని ఆకాంక్షిస్తూ, అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## గోదల లక్ష్మారెడ్డి అంత్యక్రియలలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి




**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** ఎరాయపోల్ గ్రామ మాజీ సర్పంచ్ గోదల లక్ష్మారెడ్డి అంత్యక్రియలలో అర్పించిన జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం రాయపోలు గ్రామంలో గురువారం బిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ గోదాల లక్ష్మారెడ్డి మరణించారు అన్న వార్త తెలిసి మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపిపి కృపేష్, మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు, ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, మాజీ సర్పంచ్ బల్వంత్ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ ఈశ్వర్ జీ, నాయకులు రాజ్ కుమార్, చిన్నెల్లి నర్సింహ్మ , జంగారెడ్డి, సుధాకర్ గౌడ్, నర్సింహ్మ గౌడ్, జెట్టి కృష్ణ, రాజ్ తారక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో హైమాక్స్ లైట్స్ ప్రారంభించిన

ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి

అటవీ అభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ ప్రతాప్ రెడ్డి



**అక్షర విజేత గజ్వేల్ :** ప్రజ్ఞాపూర్ లో గల శ్రీ ముత్యాలమ్మ,శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం వద్ద ఎమ్మెల్సీ నిధుల నుండి డాక్టర్ వంటేరు యాదవరెడ్డి ఆలయానికి హైమాక్స్ లైట్స్ ను రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి తో కలిసి ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ ముత్యాలమ్మ,నల్ల పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ఉంటే అంతా మంచిదే జరుగుతుందని ఆ తల్లుల కరుణ కటాక్షాలు గ్రామంలోని ప్రజలందరి పైన ఉండాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరారు.ఆలయానికి లైట్స్ వేసినందుకు ఆలయ కమిటీ సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ యువ నాయకులు ఎన్సీ సంతోష్, ఆలయ కమిటీ సభ్యులు సాయి, రాములు,గుంద్ర నర్సయ్య,డాకాని భిక్షపతి, చంద్రయ్య,యాదయ్య,లక్ష్మినర్సయ్య, సాయిలు, దుర్గయ్య,చెక్పోస్టునర్సయ్య,ప్రభు,నరేష్,శివ,అభి,తదితరులు పాల్గొన్నారు.

## స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి 26వ వర్ధంతి స్మారకార్థం రక్తదాన శిబిరం!

బిఆర్ఎస్ శివంపేట్ మండల అధ్యక్షులు రాజా రమణా గౌడ్!!



**అక్షర విజేత, శివంపేట :** కీర్తిశేషులు స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా ఉదయం 10 గంటలకు నర్సాపూర్ లోని సాయి కంజర్ల ఫంక్షన్ హాల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం , నర్సాపూర్ నియోజక వర్గంలోని పదవ తరగతి లో వివిధ మండలాల ప్రథమ స్థానం వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుంది. బిఆర్ఎస్ శివంపేట్ మండల పార్టీ అధ్యక్షుడు రాజా రమణా గౌడ్ మాట్లాడుతూ కార్యక్రమానికి మండలంలోని యువకులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని విజ్ఞప్తి చేశారు

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే జన్మదిన వేడుకలు

బిచ్కుంద నుండి నిజాంసాగర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన నాయకులు



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే జన్మదిన వేడుకలు భారత రాష్ట్ర సమితి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఉదయం బిచ్కుంద అయ్యప్ప మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కార్యకర్తలతో బైక్ ర్యాలీ నిర్వహించి నిజాంసాగర్ మండలంలోని బ్రాహ్మణపల్లికి అంజనాద్రి క్షేత్రం వద్ద భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలు గెలిచేందుకు బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరం కలిసికట్టుగా పని చేద్దామన్నారు. తన జన్మదినం సందర్భంగా వేలాది సంఖ్యలో తరలివచ్చిన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు, యువ నాయకులు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పరిమండల్ పాఠశాలలో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు




**అక్షరవిజేత మామడ :** మండలంలోని పరిమండల్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణల్లో చిన్నారులు అలరించారు. చిన్నారులు ఉట్టి కొట్టెందుకు పోటీ పడ్డారు. ఇందులో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు .

## ఎఎస్ఐ కృష్ణ కు ఇండియన్ పోలీస్ మెడల్



**అక్షర విజేత మల్యాల కొండగట్టు :** మల్యాల పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రుద్ర కృష్ణ కుమార్ 2025 సంవత్సరానికి ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్న సందర్భంగా సీఐ రవి ఎస్సై నరేష్ తోటి సిబ్బంది అభినందించారు.

## 3రకాల పప్పులతో 10అడుగుల భారీ మువ్వన్నెల జెండా

చిత్రించి దేశభక్తిని చాటుకున్న రామకోటి రామరాజు

ఎ తల్లి నినుకన్నదో ఆ తల్లినే కన్న భూమిగొప్పది



**అక్షర విజేత గజ్వేల్ :** 79వ స్వాతంత్ర దినోత్సవం శుభ సందర్భంగా వినూతన ఆలోచనతో 3రకాల పప్పు ధాన్యాలను ఉపయోగించి రేపరేపలాడే మువ్వన్నెల జెండాను 10అడుగుల పొడవుతో అత్య అద్భుతంగా చిత్రించి గురువారం రోజు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి దేశభక్తిని చాటుకున్నారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక మన భారతదేశం అన్నారు. ఎ తల్లి నినుకన్నదో ఆ తల్లినే కన్న భూమి గొప్పదన్నారు. అలాంటి భరతభూమి చిత్రాన్ని నా కళతో ప్రతి సంవత్సరం కొత్త ఆలోచనతో చిత్రించి తల్లి ఋణం తీర్చుకునే అవకాశం రావడం నా అదృష్టం అన్నారు. కాషాయంకు ఎర్రపప్పు, తెలుపుకు బియ్యం, ఆకుపచ్చకు పెసరపప్పు వాడనని తెలిపారు.

## అక్షర విజేత కథనానికి స్పందన

బురద రోడ్డును మరమ్మత్తులు చేయించిన మున్సిపల్ అధికారులు




**అక్షర విజేత బిచ్కుంద :** అక్షర విజేతలో ప్రచురితమైన"పాఠశాలకు వెళ్లాలంటే విద్యార్థులు బురదలోంచి వెళ్లాల్సిందేనా"అనే కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. పాఠశాలకు వెళ్లాలంటే విద్యార్థులు బురదలోంచి వెళ్లాల్సిందేనా..? మంగళవారం నాడు అక్షర విజేత దినపత్రికలో ఒక కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు స్పందించి గురువారం బురద గుంతను మొరంతో పూడ్చివేశారు. దీంతో రాకపోకలకు ఇబ్బంది తొలగింది. మున్సిపల్ పరిధిలో ఎలాంటి సమస్య ఉన్న త్వరగా పరిష్కరిస్తామని మున్సిపల్ అధికారి హయ్యుమ్ పేర్కొన్నారు. సమస్యను త్వరగా పరిష్కరించినందుకు పాఠశాల విద్యార్థులు, ప్రజలు మున్సిపల్ అధికారికి, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## చిత్రలేఖనం పోటీలో ప్రతిభ కనబరిచిన పదవ తరగతి విద్యార్థిని




**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండలంలోని అనంతగిరి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగాస్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖన పోటీలో 10 వ తరగతి విద్యార్థిని వి. శ్రీవిద్య తన కళా ప్రతిభను వినూత్నంగా ఆవిష్కరించింది.సూర్యోదయం యొక్క కాంతిమయమైన నారింజ రంగు, స్వచ్ఛమైన నీలి ఆకాశం, పచ్చని పంట పొలాలను ఒకే చిత్రంలో సమన్వయం చేసి, దేశ జాతీయ పతాకం రంగులను ప్రకృతి సోయగాలతో కలిపినట్లు అద్భుతంగా చిత్రించడం జరిగింది.ఈ చిత్రం చూసిన ప్రతిఒక్కరూ విద్యార్థి సృజనాత్మకతను, దేశభక్తిని ప్రశంసించారు.ఉపాధ్యాయులు ఈ చిత్రాన్ని “స్వాతంత్ర్య స్ఫూర్తిని కళ రూపంలో ప్రతిబింబించిన అందమైన సృష్టి” గా అభివర్ణించారు.త్రివర్ణ పతాకం, దేశభక్తిని ప్రతిబింబించే ఈ చిత్రాన్ని చూసి ప్రధానోపాధ్యాయులు మొహమ్మద్ గౌస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామలింగారెడ్డి, గైడ్ టీచర్ మొహమ్మద్ ఫరీదుద్దీన్, పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రశంసలు కురిపించారు.

## వాణీనికేతన్ హైస్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




**అక్షర విజేత ఇల్లంతకుంట :** మండల కేంద్రంలోని వాణీనికేతన్ హై స్కూల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో గురువారం జరిగిన కార్యక్రమంలో శ్రీకృష్ణుని చిత్రపటానికి పూలమాలు వేసి కార్యక్రమాలను ప్రారంభించారు. విద్యార్థులు గోపికలు, కృష్ణుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఉట్టికొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులకు సంస్కృతి, సాంప్రదాయాలపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీనిధి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రాజు, సంతోష్, రమేష్, రాజు, తిరుపతి, సుమంగళి, శోభ, రేఖ, మహాలక్ష్మి, లావణ్య, సునంద, మౌనిక, కళ్యాణి, జలజ, స్వాతి, శాంత, పద్మ, రేణుక, సునీత, రేణుక, షమీమాలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా బీజేపీ పార్టీలో తాండూర్ నాయకులకు చోటు

జిల్లా ప్రధాన కార్యదర్శులుగా,

పటేల్ విజయ్ కుమార్

ఉప ఉపాధ్యక్షులుగా సుదర్శన్ గౌడ్, సాయి రెడ్డి




**అక్షర విజేత, తాండూరు :** వికారాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీలో బిజెపి పార్టీ నాయకులకు అవకాశం దక్కింది ఈ మేరకు వికారాబాద్ జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా నియామకమయ్యారు. చేశారు ఈ మేరకు నియామక పత్రాలను జిల్లా అధ్యక్షులు అందజేశారు ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన జిల్లా ప్రధాన కార్యదర్శి పటేల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ బాధ్యతలు అప్పగించడం పై రాష్ట్ర అధ్యక్షునికి జిల్లా అధ్యక్షులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా పార్టీ సిద్ధాంతాల ప్రకారం భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. అలాగే ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతామని అన్నారు. ఆలాగే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ జెండా ఎగరవేస్తామని బీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా నియామకమై న నేతలు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎంపికైన పటేల్ విజయ్ కుమార్ కు స్నేహితులు అభిమానులు శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు తినిపించారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీలో కీలక పదవులు దక్కించుకున్న వారికి నేతలు అభిమానులు శుభకాంక్షలు తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

## ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి,

## మాజీ ఎఫ్ డి సి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి,



**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం ధర్మ రెడ్డి పల్లి గ్రామానికి చెందిన శ్రీరామ్ పూజిత తండ్రి బాల్ లింగం కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును గురువారం రోజు ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి, మాజీ ఎఫ్డిసి చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పంగ మల్లేశం, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,గజ్వేల్ టౌన్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రెసిడెంట్ నవాజ్, మాజీ కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్, కళ్యాణ్ కార్ నర్సింగరావు, జాలిగామ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# 108 లో ప్రసవం.. తల్లి బిడ్డ క్షేమం..




**అక్షర విజేత, చందుర్తి / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** పురిటి నొప్పులతో సతమతమవుతున్న మహిళను ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రసవించింది. చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన ఓ మహిళ పురిటి నొప్పులతో ఇబ్బంది పడుతుండగా బంధువులు '108' కి సమాచారం అందించారు. అంబులెన్స్ సిబ్బంది గర్భిణిని ఆసుపత్రికి తీసుకొస్తుండగా నొప్పులు అధికం కావడంతో 108 సిబ్బంది విధుల్లో భాగంగా మహిళకు ప్రసవం చేశారు. సదరు మహిళకు పండంటి అమ్మాయి ప్రసవించింది. సమాచారం అందిన వెంటనే స్పందించిన చందుర్తి పీహెచ్ సీ '108' సిబ్బందికి బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎగువ మానేరు ప్రాజెక్ట్ ను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ..

## ప్రస్తుతం నీటి నిలువ, ఇన్ ఫ్లో తదితర అంశాలపై ఆరా...





**అక్షర విజేత, గంభీరావుపేట / రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** భారీ వర్ష సూచన నేపథ్యంలో గంభీరావుపేట మండలంలోని నర్మాల వద్ద ఉన్న ఎగువ మానేరు ప్రాజెక్టును కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి గురువారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులో నీటి నిలువ ఎంత ఉంది? ఇన్ ఫ్లో ఎంత ఉంది? ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం ఎంత ఉంది? అని నీటిపారుదల శాఖ అధికారుల నుంచి ఆరా తీశారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం రెండు టీఎంసీలని ప్రస్తుతం 1.3 టీఎంసి నీళ్లు ఉన్నాయని ఎగువ నుంచి 400 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లోగా వస్తుందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. వరద ఇలాగే కొనసాగితే పది రోజుల్లో ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండుతుందని వారు తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో మొత్తం 13 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందిస్తుందని, ఎడమ కాలువ కింద 700 ఎకరాలు, కుడికాలువ కింద 12 వేలకు పైన ఎకరాలు సాగు అవుతుందని వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డ్యామ్ గేట్లను పరిశీలించి వాటి నిర్వహణను దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో నీటిపారుదల శాఖ అధికారులు రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారుల సమయంతో అప్రమత్తంగా ఉండాలని, ఎప్పటికప్పుడు నీటిమట్టం అంచనా వేస్తూ జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. డ్యామ్ పూర్తిస్థాయిలో నిండితే ఎక్కువైన నీటిని కాలువల ద్వారా విడుదల చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, ఈఈ ప్రశాంత్ కుమార్, నర్సింగ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాను కుష్టు రహిత జిల్లాగా మార్చాలి

## వైద్య ఆరోగ్య శాఖాధికారి రవి రాథోడ్



**అక్షరవిజేత మహబూబాబాద్ :** కుష్టు వ్యాధిగ్రస్తులకు సంపూర్ణ చికిత్స అంధించి మహబూబాబాద్ జిల్లాను కుష్టు రహిత జిల్లాగా మార్చాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ తెలిపారు.గురువారం ఐడిఓసి లోని జిల్లావైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న లేప్రసి నోడల్ సూపర్ వైజర్స్ కి కుష్టువ్యాధికి సంభంధించిన రికార్డుల నిర్వహణ,రిపోర్టింగ్ పై ఏర్పాటు చేసిన సమావేశములో ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ త్వరలో జాతీయ పరిశీలక బృందం జిల్లాను సందర్శించనున్నట్లు సింపుల్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ లో వున్నటువంటి7రికార్డులను సక్రమముగా నిర్వహించాలని తెలిపారు.కుష్టు వ్యాధిగ్రస్తులను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా అంగవైకల్యాన్ని నివారించవచ్చునని పేర్కొంటూ,ఆశా కార్యకర్తలు గృహ సందర్శనలో వారి వారి క్షేత్రస్థాయిలో స్పర్శ లేని మచ్చలు గాని,రాగి వర్ణము కలిగిన మచ్చలు గాని ఉంటే అట్టి వ్యక్తులను సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారికి పంపించి నిర్ధారించాలని ఒకవేళ కేసును గుర్తిస్తే పూర్తి కాలము చికిత్స తీసుకునేటట్లు ఆశా కార్యకర్తలు వారిని ప్రోత్సహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో లెప్రసి,ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ విజయ్ కుమార్,జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్,డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాల్య,ఎల్లయ్య,సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ,నోడల్ సుపెర్వైసర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బండల వాగులో గిరిజన మహిళ మృతి





## లక్ష్మీపురం గ్రామంలో విషాదం

**అక్షర విజేత. వెంకటాపురం. నూగురు :** వెంకటాపురం మండలంలో ని పాత్ర పురం గ్రామపంచాయతీ లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఇర్ప లక్ష్మి. (48) అనే ఆదివాసి మహిళ గ్రామ సమీపంలోని బండల వాగు దాటుతుండగా భారీ వర్షాల కారణంగా జల ప్రవాహం రావడం తో మహిళ కొట్టుకుపోయింది. ఆమె కుమారుడు రమేష్ వాగు దాటి మోట్లగూడెం గ్రామానికి వెళ్ళాడు కొద్దిసేపటికి లక్ష్మి ఎవరి సహాయం లేకుండా దాటే ప్రయత్నంలో ప్రవాహంలో గల్లంతయింది. సాయంత్రం సమయం వరకు గ్రామంలోకి లక్ష్మి రాకపోవడంతో గాలింపు చర్యలు చేపట్టారు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. ఉదయం గ్రామస్తులు పోలీసులు సంయుక్తంగా గాలింపు చే పట్టగా వాగు దాటుతున్న ప్రదేశానికి కిలోమీటర్ దూరంలో లక్ష్మి మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై వెంకటాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అభివృద్ధికి ఆమడ దూరంలో మారుమూల మండలం నర్సింహులపేట





**అక్షర విజేత నర్సింహులపేట :** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయ చైతన్యం, కలిగిన మండలం గా ప్రముఖ పుణ్యక్షేత్రాలు, క్రీడలలో, విద్య ఉద్యోగ పరంగా ప్రత్యేక గుర్తింపు ఉన్న మండలంగా పేరుగాంచింది, కానీ నేడు అభివృద్ధికి మౌలిక వసతుల కల్పనలో ఆమడ దూరంలో విసిరిపారేసినట్టుగా ఉండి, అభివృద్ధిలో డోర్నకల్ నియోజకవర్గంలో ఉన్న మిగతా మండలాలతో పోటీ పడలేక కడు దయనీయమైన పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతుంది. దీనికి ప్రధాన కారణం ఈ ప్రాంత మండల నాయకులకు మండలాన్ని అభివృద్ధి చేసే సరైన ప్రణాళిక లేకపోవడమే ప్రధాన కారణంగా స్పష్టం అవుతుంది, నియోజకవర్గాల పునర్విభజన చట్టం 2009లో భాగంగా పూర్వం చెన్నూరు నియోజకవర్గం లో ఉన్నటువంటి మండలాన్ని కొంతమంది స్వార్ధ రాజకీయ నాయకుల కుటిల బుద్ధి, సంకుచిత భావాల వలన ఈ ప్రాంత నాయకుల, ప్రజల మనోభిష్టాలను పరిగణలోకి తీసుకోకుండానే బలవంతంగా తన రాజకీయ ప్రాబల్యం, తన రాజకీయ చతురత ఉపయోగించి డోర్నకల్ నియోజకవర్గంలో విలీనం చేశారు. అంతకుముందు చెన్నూరు నియోజకవర్గంలో నర్సింహులపేట మండలం ఉన్నప్పుడు ప్రజలలో నాయకులలో రాజకీయ చైతన్యం, అవగాహన,సామాజిక స్పృహ అభ్యుదయ భావాలు మెండుగా ఉండేవి, అభివృద్ధి సంక్షేమ ఫలాలలో పోటీపడి, శాసనసభ్యుని తో గొడవపడైన సరే, ఒప్పించి మెప్పించి, మండలానికి సింహ భాగంగా (అధిక మొత్తంలో) నిధులు తీసుకురావడంలో ఈ ప్రాంత మండల, గ్రామ నాయకులు ముందంజలో ఉండి, సఫలీకృతం అయ్యేవారు. ఆనాటి చెన్నూరు శాసనసభ్యులుగా కొనసాగిన వారు చేసిన పనులే ఇప్పటికి సాక్షిభూతాలు గా ఉన్నాయి, ఉదాహరణకు కౌసల్యదేవిపల్లి ఆకేరు వాగు పై బ్రిడ్జి, కుమ్మరి కుంట్ల, పాలేరు వాగుపై బ్రిడ్జి, పెద్ద ముప్పారం పాలేరు వాగుపై లో లెవెల్ వంతెన, దంతాలపల్లి లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , ఆర్టీసీ బస్టాండ్, విద్యుత్ సబ్ స్టేషన్, ఆగపేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవనం, నర్సింహులపేట మండల కేంద్రంలో,తహశీల్దారు కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, వెలుగు కార్యాలయం, ఎస్సీ, బీసీ, బాలుర వసతి గృహాలు, పోలీస్ స్టేషన్, సిబ్బంది క్వాటర్స్, ఎం.ఈ.ఓ కార్యాలయం, కస్తూరిబా బాలికల విద్యాలయం, వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో కళ్యాణ మండపం, కొమ్ములవంచ, పెద్ద నాగారం గ్రామాలలో విద్యుత్ సబ్ స్టేషన్లు, ఉమ్మడి మండలంలోని అన్ని గ్రామాలలో సురక్షిత మంచినీటి బావులు, వాటర్ ట్యాంకులు, వీధి నీటి కుళాయిల పైపులైన్లు, ఇవన్నీ ఆనాటి అభివృద్ధికి తార్కాణాలు, కానీ 2009లో డోర్నకల్ నియోజకవర్గంలో ఉమ్మడి నర్సింహులపేట మండలం విలీనం తర్వాత అభివృద్ధి అంతంతమాత్రంగానే ఉంది, ఇటీవల కాలంలో వచ్చినటువంటి ఆదర్శ పాఠశాల, జ్యోతిబాపూలే విద్యాలయాలు, గత్యంతరం లేని పరిస్థితులలో ఉమ్మడి మండలానికి మాజీ శాసనసభ్యులు కేటాయించారు, సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలను గతరాష్ట్ర ప్రభుత్వం నర్సింహులపేట మండలానికి కేటాయిస్తే దానిని ఈ మండలంలో నెలకొల్పడం ఇష్టం లేక, మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలం పాఠశాలకు సరిపోయేంత ఉన్న కూడా పాఠశాల భవనాలు నర్సింహులపేట లో కట్టించడం, నెలకొల్పడం ఇష్టం లేక మరిపెడ మండల కేంద్రంలోనే ఇప్పటికీ కొనసాగిస్తున్నారు. ప్రతి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో డోర్నకల్ నియోజకవర్గం లోని పాత మండలాలకు ఇచ్చిన ప్రాధాన్యత అప్పటి ఇప్పటి శాసనసభ్యులు నర్సింహులపేట ఉమ్మడి మండలానికి ఇవ్వలేకపోతున్నారనేది జగమెరిగిన సత్యం, ఎందుకంటే ఒక సామెత లాగా కన్న పిల్లలపై ఉన్న ప్రేమ, అనురాగ ఆప్యాయతలు, మమతలు, దత్తత పిల్లలపై ఉండదన్నట్టుగా మన ఉమ్మడి నర్సింహులపేట దత్తత మండలంపై శాసనసభ్యులకు లేదనే అభిప్రాయం,రుజువు అవుతుంది కావున ఇప్పటికైనా ఈ ప్రాంత అధికార పార్టీ మండల, గ్రామస్థాయి నాయకులు శాసనసభ్యుని యొక్క మెప్పు కోసం కాకుండా ఈ వెనుకబడిన మండలాన్ని అభివృద్ధి పథంలో సంక్షేమ కార్యక్రమాలలో ముందు వరుసలో ఉంచాలంటే, ఈ ప్రాంత ప్రజల అభిప్రాయాలకు అనుకూలంగా పని చేయండి, మీ దందాలు సెటిల్మెంట్లు కమిషన్లు పక్కన పెట్టి ప్రజల సంక్షేమం కొరకు, మండల అభివృద్ధికి పాటుపడండి. మహాకవి గురజాడ చెప్పినట్టుగా సొంత లాభం కొంతమానక పొరుగు వాడికి( మండల అభివృద్ధికి) సహాయపడవోయ్, అన్నట్టుగా నడవండి, లేదు మీ వ్యక్తిత్వంలో మార్పు రాదు అనుకుంటే, సంస్కృతంలో సామెత లాగా యద్భావం తద్భవతి, అంటే అర్థం ఎవరి ఆలోచనలు ఎలా ఉంటే వాటి ఫలితాలు కూడా అలాగే ఉంటాయి, మండలాన్ని అభివృద్ధి పథంలో మీరు పరుగు పెట్టించినట్లయితే, వచ్చే స్థానిక సంస్థల సమరంలో ఈ మండల ప్రజలు మీకు బ్రహ్మరథం పట్టి విజయతీరాలకు చేరుస్తారు, మీకు మండల అభివృద్ధిపై ఇష్టం లేనట్లయితే, ఇదే ప్రజలు మిమ్మల్ని వచ్చే ఎన్నికలలో కర్రు కాల్చి వాత పెట్టటం ఖాయం అధికార పార్టీ నాయకుల్లారా తస్మాత్ జాగ్రత్త తరువాత మీ ఇష్టం. ఇది మండలంలోని సామాన్య ప్రజల మనసులోని మాట.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ సి నారాయణ రడ్డి



**అక్షరవిజేత, చేవెళ్ల :** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు.వర్షాల నేపథ్యంలో రెవెన్యూ, విపత్తుల నిర్వహణాశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డితో కలిసి అన్ని శాఖల అధికారులతో రివ్యూ చేసి పలు ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలను అన్ని శాఖల అధికారులు తు.చా. తప్పకుండ పాటించాలని, గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతీ శాఖ అధికారులు వారి పరిధిలో గల విధులను బాధ్యతలను సజావుగా నిర్వర్తించాలన్నారు. విధులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవన్నారు. కాజ్వేల మీద ఎవ్వరు ప్రయాణం చేయకుండా చూడాలని, చెరువులు తెగే పరిస్థితి ఉంటే వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అధికారులు హెడ్ క్వార్టర్ మెయింటైన్ చేయాలనీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. కరెంట్ స్తంభాలు వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రధాన రహదారి వద్ద నీరు ఎక్కడ అయిన ఆగిపోతే వెంటనే స్పందించాలన్నారు. శిథిలావస్థ భవనాల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలు ఎవరు కూడా బయటకు రాకుండా చూడాలని, భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు ఇండ్ల నుండి బయటకు వచ్చి ఇబ్బందులు పడకుండా, టామ్ టామ్ వేపించి ప్రజలను అలర్ట్ చేయాలన్నారు. పొంగి పోర్లే వాగుల వద్ద ఎవరు వెళ్లకుండా చూడాలని, వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్ లాంటి వ్యాధులు ప్రబల కుండ జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ 24/7 పని చేస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్కు 7993103347, 040-23237416 సమాచారం అందించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, సమస్యలను తక్షణమే తెలియజేయలని, అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారన్నారు.

# బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం..

## జి.చందు బిఆర్ఎస్ నాయకులు

## నియోజకవర్గ చేవెళ్ల



**అక్షర విజేత, చేవెళ్ల :** సిర్పూర్ కాగజ్ నగర్ రైతుల పక్షాన వారికి మద్దతు తెలిపినందుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ని అరెస్ట్ చేసిన రేవంత్ ప్రభుత్వం తీరు హేయమైన చర్యగా భావిస్తున్నాం. పోడు భూముల పరిరక్షణ వాటిని తమకు కేటాయించాలని న్యాయపరమైన వినతి కోరుతూ రైతులు వందల కిలోమీటర్ల పాదయాత్ర చేసి హైదరాబాద్ చేరుకోవాలని ప్రయత్నాన్ని భగ్నంచేసి వారిని అరెస్టు చేసితిరిగి రైతులను సిర్పూర్ కు తరలిస్తుండగా రైతుల అరెస్టును ఖండిస్తూ రోడ్డు పై బైఠాయించి నిరసన తెలుపుతున్న ప్రవీణ్ కుమార్ ను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడం ప్రభుత్వ అవివేక చర్య. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 ప్రకారం నిరసన తెలిపే హక్కు కూడా లేకుండా చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్. ఒక మాజీ అడిషనల్ డిజిపి అని కూడా చూడకుండా దౌర్జన్యంగా అరెస్ట్ చేసిన రేవంత్ రెడ్డి సర్కార్ తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు

# అర్ధరాత్రి గిరిజన విద్యార్థిని బయటకు గేంటేసిన హాస్టల్ వార్డెన్



**అక్షర విజేత నారాయణ పేట జిల్లా/ఊట్కూర్ :** పేద విద్యార్థులకు వసతి గృహాల్లో కూడా రక్షణ లేదా? ఇంత జరుగుతున్న జిల్లా విద్యా శాఖ అధికారులు నిద్రపోతున్నరా? వార్డెన్ జగదీశ్వర్ రెడ్డిపై తక్షణమే చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలి బీఎస్పీ ఊట్కూర్ మండల అద్యక్షులు కొక్కు గౌతం నారాయణ పేట జిల్లా ఊట్కూర్ మండలంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో చదివే గిరిజన విద్యార్థిని హాస్టల్ వార్డెన్ తాగిన మత్తులో బయటకు గెంటివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీఎస్పీ ఊట్కూర్ మండల అధ్యక్షుడు కొక్కు గౌతం తెలిపారు.గురువారం బాలుర వసతి గృహాన్ని సందర్శించి జరిగిన విషయం వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకునే వసతి గృహాల్లో కూడా రక్షణ లేకుండా పోయిందని ఆరోపించారు. ఇక్కడ పని చేసే హాస్టల్ వార్డెన్ జగదీశ్వర్ రెడ్డి మద్యం మత్తులో విద్యార్థులపై దుసురు ప్రవర్తన చేసి,అర్ధ రాత్రి పూట గిరిజన విద్యార్థిని హాస్టల్ నుంచి బయటకు గెంటి వేయడమేంటని ప్రశ్నించారు.ఇంత జరుగుతున్న జిల్లా విద్యా శాఖ అధికారులు నిద్రపోతున్నరా అన్నారు తక్షణమే వార్డెన్ పై తగిన చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని అన్నారు..

# సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు బైక్ ర్యాలీ





**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్లో భాజపా పట్టణ అధ్యక్షుడు ఆర్మీ శివ ఆధ్వర్యంలో జరిగిన తిరంగా బైక్ ర్యాలీలో సిర్పూర్ ఎమ్మెల్యే డా. పాల్వాయి హరీష్ బాబు గురువారం పాల్గొన్నారు. పెట్రోల్ పంపు నుండి మార్కెట్ వీధుల గుండా సర్ సిల్క్ మీదుగా సాగిన ఈ ర్యాలీ దేశభక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు మొక్కలు నాటి ప్రకృతి సంరక్షణపై అవగాహన పెంచారు






**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ పట్టణంలో ఫాతిమా కాన్వెంట్ పాఠశాల సిస్టర్ ప్లవరీ, సిస్టర్ దనియా, ఉపాధ్యాయులు, విద్యార్థులు గురువారం వేంపల్లి గ్రామంలోని అటవీశాఖలో మొక్కల పెంపక కేంద్రాన్ని సందర్శించారు. అటవీ అధికారులు చెట్ల ప్రాముఖ్యత, మొక్కల కేంద్రాన్నిపెంపకం పద్ధతులు వివరించారు. అనంతరం జంబుగా గ్రామంలోని పండ్లతోట సందర్శించి, మామిడి చెట్లు నాటారు. ఈ యాత్ర ద్వారా విద్యార్థులలో ప్రకృతి సంరక్షణపై అవగాహన పెరిగింది.

# భారీ వర్షాల దృష్ట్యా కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలి

## ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్



**అక్షర విజేత మరిపెడ: –** రానున్న 48 గంటలపాటు వాతావరణ శాఖ భారీ వర్షాల ఉంటాయని హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో, మరిపెడ మండలంలో ప్రతి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధి, నాయకులు, కార్యకర్తలు పూర్తి అప్రమత్తతతో ఉండి ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉండాలని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డాక్టర్ జాతోత్ రామచంద్రనాయక్ పిలుపునిచ్చారు.లోతట్టు ప్రాంతాలు, వరద ముప్పు ఉన్న కాలనీలు, గ్రామాలను గుర్తించి అక్కడి ప్రజలకు అవసరమైన సాయం వెంటనే అందించాలన్నారు."గత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకొని, ఈసారి మరింత వేగంగా స్పందించాలి. వర్షం, వరదలతో ఇబ్బందులు పడుతున్న ప్రజల పక్కనే నిలబడి ఆపన్నహస్తం అందించడం మన ధర్మం" అని ఆయన పేర్కొన్నారు.విపత్తు నిర్వహణ శాఖ, మున్సిపల్ శాఖ, విద్యుత్ శాఖ, పోలీసు శాఖ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించి, సమస్యలు తలెత్తకముందే ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

# రైతుల అరెస్టును అడ్డుకున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు

**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** దిందా రైతుల అక్రమ అరెస్టును నిరసిస్తూ కాగజ్ నగర్లో డాడా నగర్ సమీపంలో రోడ్డుపై బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు గురువారం నిరసన తెలిపారు. ఈ నిరసనతో కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో పాటు బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి కౌటాల పోలీస్ స్టేషన్ కు తరలించారు.



# ఆశ వర్కర్స్ సమస్యలలను పరిష్కరించాలి



**అక్షర విజేత, చేవెళ్ల :** ఆశ వర్కర్ల సమస్యల పై ప్రభుత్వ ముఖ్య సలహాదారు వేంనరేందర్ రెడ్డి నీగచ్చిబౌళి రోలింగ్ హిల్స్ నివాసంలో కలిసిన ఐ ఎన్ టి యు సి అనుబంధ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూర వెంకన్న మరియు రాష్ట్ర అధ్యక్షురాలు మైముద ప్రధాన కార్యదర్శి ధర్నా శ్రీదేవి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు లింగం పెల్లి శోభా,ఆశ వర్కర్స్ సమస్యలలను పరిష్కరించాలని కలవడం జరిగింది.జులై నెల జీతం వెంటనే ఆశా అకౌంట్స్ కు వేయలని కోరడం జరిగింది .సానుకూలంగా స్పందించిన వేం నరేందర్ రెడ్డిమీ బడ్జెట్ కు లోటు లేదు జీతాలు ఆపేదేమి లేదు వస్తాయి అని సీఎం దృష్టికి కూడా తీసుకు వెళ్తానని తెలిపారు అదె విదంగా ఆశ వర్కర్ల అని సమస్యల పై వినతి పత్రం ఇచ్చి పలు సమస్యల పై చర్చించడం కూడా జరిగింది. వినతి పత్రంలోని ప్రధాన డిమాండ్ 12/8/2025 రోజున ఏపీ గవర్నమెంట్ విడుదల చేసిన అటువంటి జీవో కాపీ ని చూపించి ఏపీ తరహాలో తెలంగాణ ఆశా వర్కర్ల కు కూడా జీవో విడుదల చేయాలని కోరడం జరిగింది. 18000.జీతం,ఉద్యోగ భద్రత,రిటేర్ మెంట్ బెనిఫ్ట్ , పెన్షన్ ప్రకటించెవరకు పదవి విరమణ ఉండరాదని ఈఎస్ఐ పీఫ్ జారి చేయాలి కొత్త ఆశ నియమఖం చేసి ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఆశాలకు పని భారం తగించాలి అరులైన ఆశ లను, ఏఎన్ఎం, జిఎన్ఎమ్, పోస్టులలో నియామకం చేయాలి,ప్రతి నెల ఒకటవ తేదీన జీతాలు ఇవ్వాలి.ఆశ వర్కర్లను 3 తరగతి ఉద్యోగులు గా గుర్తించాలి పలు అంశాల పై వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది.

# భారీ వర్షానికి అతలకుతలమైన తాండూర్













## తాండూర్ నియోజకవర్గంలో స్పందించిన పలు ప్రధాన రహదారులు

## తాండూర్ కాగ్నా నది ఉధృతంగా ప్రవహించడంతో

## జలగిగ్భంధంలో జీవన్గి శ్రీ మహాదేవ లింగేశ్వర స్వామి దేవాలయం

**అక్షర విజేత, తాండూరు :** తాండూర్ నియోజకవర్గం బషీరాబాద్ మండలం, జీవన్గి గ్రామంలో శ్రీ మహాదేవ లింగేశ్వర స్వామి దేవాలయం జలగిగ్భంధంలో ఉండిపోయింది. అదేవిధంగా తాండూరు మండలం వీర్ శెట్టిపల్లి గ్రామంలో అర్ధరాత్రి నుండి జలదిబ్బంధంలో చిక్కుకుంది. గ్రామం చుట్టూ కాగ్నా నది ప్రవహించడంతో ఆ గ్రామానికి రాకపోకలు సంబంధాలు నిలిచిపోయాయి. వరద కారణంగా చిక్కుకుపోయిన ప్రజలకు ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం అందడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. లియాలల్ మండలం జుంటిపల్లి ప్రాజెక్ట్ ఉప్పొంగిపోతోంది. ఆయకట్టు ఆయా కట్ట కింద ఉన్న వరి పంట పోలా ల్లోకి వరద చేరడంతో పంటలు నాశనం అవుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.విశ్వనాథ్ పూర్ బ్రిడ్జిపై నుంచి వాగు ఉగ్రతంగా ప్రవహిస్తుంది.అలాగేతాండూరు కోకట్, కోట్ పల్లి కాగ్న నది ఉగ్రరూపంగా ప్రవహిస్తుంది. తాండూరు ప్రాంతంలో ఉన్న పలు వాగులు, వంకలు ఉప్పొంగుతున్నాయి.బుధవారం రాత్రి నుండి గురువారం రోజున కురుస్తున్న భారీ వర్షానికి వికారాబాద్ జిల్లాలోని తాండూరు కాగ్నా నది ఉగ్రరూపం దాల్చింది. కాగ్నా నది పొంగిపొర్లిన కారణంగా తాండూర్ -వికారాబాద్,తాండూరు -జహీరాబాద్, తాండూరు- కర్ణాటక తదితర ప్రాంతాలకు వెళ్లే రహదారులన్నీ నిలిచిపోయాయి.

# రోజ్ వాటర్‌ను చర్మంతోపాటు శిరోజాల సంరక్షణకు ఇలా ఉపయోగించండి.. అద్భుతమైన ఫలితాలు వస్తాయి..!



చర్మ సౌందర్యాన్ని మెరుగు పరుచుకునేందుకు మార్కెట్‌లో మనకు అనేక రకాల ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. చాలా మంది సహజసిద్ధమైన ప్రొడక్ట్స్‌ను వాడేందుకు ఆసక్తిని చూపిస్తుంటారు. ఎందుకంటే వీటి వల్ల చర్మంపై ఎలాంటి నెగెటివ్ ఎఫెక్ట్స్ పడకుండా ఉంటాయి. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఇక అలాంటి ఉత్పత్తుల్లో రోజ్ వాటర్ కూడా ఒకటి. దీన్ని అనేక సౌందర్య సాధన ఉత్పత్తుల తయారీలో ఉపయోగిస్తుంటారు. గులాబీ పువ్వుల రెక్కలను నీటితో కలిపి డిస్టిలేషన్ అనే ప్రక్రియ ద్వారా రోజ్ వాటర్‌ను తయారు చేస్తారు. ఇందులో చర్మాన్ని సంరక్షించే అనేక గుణాలు ఉంటాయి. యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు రోజ్ వాటర్‌లో ఉంటాయి. కనుక దీన్ని కేవలం చర్మానికే కాకుండా జుట్టుకు కూడా వాడవచ్చు. రోజ్ వాటర్ ను ఎలా వాడితే ఏమేం ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు తెలుసుకుందాం.

### మొటిమలు, మచ్చలకు..

రోజ్ వాటర్ చర్మానికి చక్కని రంగు అందించడంతోపాటు చర్మాన్ని శుద్ధి చేసే క్లీన్సర్‌గా కూడా పనిచేస్తుంది. ఇందుకు గాను చల్లని రోజ్ వాటర్ లో కాటన్ ప్యాడ్‌ను ముంచి దాంతో ముఖం, మెడ, చేతులపై సున్నితంగా మర్దనా చేసినట్లు రాయాలి. రాత్రి పూట ఇలా చేసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. ఇలా చేస్తుంటే చర్మం చక్కని రంగును పొందుతుంది. ముఖంపై ఉండే మొటిమలు, ముడతలు, మచ్చలు పోతాయి. ముఖం కాంతివంతంగా మారుతుంది. యవ్వనంగా కనిపిస్తారు. చర్మం పీహెచ్ స్థాయిలను నిర్వహించడంలో రోజ్ వాటర్ అద్భుతంగా పనిచేస్తుంది. చర్మంపై అదనంగా ఉండే నూనెను తగ్గిస్తుంది. చర్మ రంధ్రాల్లో ఉండే దుమ్ము, ధూళి, మృత కణాలను తొలగించి చర్మాన్ని శుభ్రం చేస్తుంది. ఇక రోజ్ వాటర్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి కనుక దీన్ని వాడితే చర్మంపై ఉండే ఎరుపు దనం, వాపులు తగ్గిపోతాయి. మొటిమలకు కూడా పనిచేస్తుంది. డెర్మటైటిస్, ఎగ్జిమా వంటి చర్మ సమస్యలకు సైతం రోజ్ వాటర్ అద్భుతంగా పనిచేస్తుంది.

### కళ్ల కింద ఉండే వాపులు, డార్క్ సర్కిల్స్‌కు..

కొన్ని చుక్కల రోజ్ వాటర్‌ను మీరు వాడే మాయిశ్చరైజింగ్ క్రీమ్ లేదా ఆయిల్‌లో కలిపి ఆ మిశ్రమాన్ని రాత్రి పూట ముఖానికి రాయాలి. మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. దీంతో ఉదయాన్నే మీ ముఖం తాజాగా కనిపిస్తుంది. ముఖం కాంతివంతంగా మారుతుంది. తేమగా కూడా ఉంటుంది. కళ్ల కింద ఉండే వాపులు సైతం తగ్గిపోతాయి. ముఖంపై ముడతలు ఉన్నవారు ఈ చిట్కాను పాటిస్తుంటే ఎంతగానో ఫలితం ఉంటుంది. చల్లని రోజ్ వాటర్‌లో కాటన్ ప్యాడ్‌లను ముంచి వాటిని కళ్లపై 10 నుంచి 15 నిమిషాల పాటు పెట్టుకోవాలి. ఇలా రోజూ చేయాలి. దీని వల్ల కళ్ల కింద ఉండే వాపులు, డార్క్ సర్కిల్స్ తగ్గిపోతాయి. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. అందంగా కనిపిస్తాయి. ముల్తానీ మట్టి లేదా శనగపిండిలో కొద్దిగా రోజ్ వాటర్ కలిపి ఫేస్ ప్యాక్‌లా తయారు చేసి ముఖానికి అప్లై చేయవచ్చు. కాసేపు అయ్యాక కడిగేయాలి. ఇలా చేయడం వల్ల ముఖంపై చర్మ రంధ్రాల్లో ఉండే దుమ్ము, ధూళి, మృత కణాలు తొలగిపోయి ముఖం కాంతివంతంగా కనిపిస్తుంది. ముఖానికి సహజసిద్ధమైన నిగారింపు వస్తుంది.

### శిరోజాల సంరక్షణకు..

కేవలం చర్మానికే కాకుండా జుట్టుకు కూడా రోజ్ వాటర్ పనిచేస్తుంది. రోజ్ వాటర్‌ను కొద్దిగా తీసుకుని దాన్ని నేరుగా జుట్టుకు రాసి 30 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. దీని వల్ల శిరోజాలు మృదువుగా మారి కాంతివంతంగా కనిపిస్తాయి. చక్కని సువాసన కూడా వస్తాయి. అలాగే మెంతుల పొడిలో రోజ్ వాటర్ కలిపి పేస్ట్‌లా చేసి దాన్ని శిరోజాలకు పట్టించాలి. 30 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి.

దీని వల్ల తలలో ఉండే దురద, చుండ్రు తగ్గుతాయి. జుట్టు రాలడం తగ్గిపోతుంది. శిరోజాలు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. మేకప్‌ను తొలగించేందుకు కూడా రోజ్ వాటర్ పనిచేస్తుంది. రోజ్ వాటర్‌ను కొద్దిగా తీసుకుని దానికి అంతే మోతాదులో కొబ్బరినూనె లేదా బాదం నూనె కలిపి ఆ మిశ్రమాన్ని మేకప్ తొలగించేందుకు వాడవచ్చు. ఇలా రోజ్ వాటర్‌ను చర్మం, శిరోజాలకు వాడి అద్భుతమైన ఫలితాలను సాధించవచ్చు.

## పాఠశాలకు వాటర్ ప్యూరిఫైర్

# అందజేయడం సంతోషకరం

## మండల విద్యాధికారి వెంకటరాములు





**అక్షర విజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల పరిధిలోని ప్రాథమిక పాఠశాల దామరకుంటలో స్థానిక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాఠశాలలోని విద్యార్థిని,విద్యార్థులకు వాటర్ ప్యూరిఫైయర్ బహుకరించి శుద్ధమైన త్రాగునీరు సౌకర్యం కల్పించడం చాలా సంతోషంగా ఉందని మర్కూక్ మండల విద్యాధికారి వెంకట రాములు అన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ దామరకుంట గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో ప్యూరిఫైర్,పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ ను గురువారం రోజు దామరకుంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు తూంకుంట ఆంక్ష రెడ్డి చేతుల మీదుగా పాఠశాలకు అందజేయడం జరిగిందన్నారు.పాఠశాలకు సహకరించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులను వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్,సిద్దిపేట జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు బబ్బూరి మల్లేష్ గౌడ్,వంటిమామిడి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పత్తి నర్సింలు యాదవ్,ర్యాకం యాదగిరి, కొండపోచమ్మ డైరెక్టర్ మంగి కిషన్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శ్యామ్ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పాఠశాల ఉపాధ్యాయులు,గ్రామ నాయకులు,పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పొంగిపొర్లుతున్న వాగులు



**అక్షర విజేత గరిడేపల్లి :** గరిడేపల్లి మండల కేంద్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు చెరువులు పొంగిపొర్లుతున్నాయి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. తాళ్ల మల్కాపురం. పొనుగోడు .అబ్బిరెడ్డిగూడెం గ్రామాలలో ఆగని వాగులు పొనుగోడు రిజర్వాయర్ గేట్లు లేపి నీటిని కిందకు వదులుతూ ఉండ ఉండటంతో పొనుగోడు వాగు ఉప్పొంగుతుంది రిజర్వాయర్ గేట్లు లేవడం వలన పొనుగోడు అబ్బిరెడ్డిగూడెం లక్ష్మీపురం ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు వాగులు పొంగిపొర్లడంతో ప్రజల నిత్యవసర పనులకు తప్పనిసరి పరిస్థితుల్లో పది కిలోమీటర్లు వేరే మార్గం ద్వారా వెళ్ళవలసి వస్తుంది. మండలంలో ఇప్పటివరకు గారకుంటతండా పరెడ్డిగూడెం గ్రామాలలో ఇండ్లు కూలిపోయినవి .వ్యవసాయ పనులకు రైతులు రైతు కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వర్షం తీవ్రతరమైతే వైద్యం మంచినీరుకు ఇబ్బందులు పడే పరిస్థితి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు

## నక్క అఖిలేష్ యాదవ్ విగ్రహ ఆవిష్కరణ

# కార్యక్రమం ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే

## నేనావత్ బాలు నాయక్...






**అక్షరవిజేత, దేవరకొండ :** దేవరకొండ పట్టణంలోని1వవార్డుకు చెందిన నక్క వెంకటేష్ యాదవ్ కుమారుడు నక్క అఖిలేష్ యాదవ్ ప్రథమ వర్ధంతి సందర్భంగా దేవరకొండ పట్టణంలోని పర్వత రావు చెరువు రోడ్డు వ్యవసాయ క్షేత్రం వద్ద నక్క అఖిలేష్ యాదవ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని,వారి కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, చిన్న వయస్సులో వారు చేసిన సేవలను కొనియాడిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేట్ సిరాజ్ ఖాన్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్,మాజీ కౌన్సిలర్ సైదులు, తౌఫిక్, సీఐ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆడవాళ్లకే ఎక్కువగా చలి తీవ్రత



చలి తీవ్రత ఏమాత్రం తగ్గడంలేదు. ఉదయం తొమ్మిది దాటుతున్నా.. గజగజా వణకడం మాత్రం తప్పడంలేదు. అయితే, చలిలో ఆడవాళ్లే ఎక్కువగా వణుకుతుండటం ఎప్పుడైనా గమనించారా? 'అది నిజమే!' అని వైద్య నిపుణులు అంటున్నారు. ఎందుకంటే.. పురుషులతో పోలిస్తే, మహిళలే ఎక్కువగా చలి బారినపడతారట. ఇందుకు కారణాలు అనేకం. అందులో మొదటిది.. మహిళల్లో హార్మోన్ల అసమతుల్యత. నెలసరి కారణంగా శరీరంలో.. ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ హార్మోన్లలో హెచ్చుతగ్గులు ఏర్పడతాయి. ఇవి, శరీర ఉష్ణోగ్రతను ప్రభావితం చేస్తాయి. అంతేకాకుండా, మహిళల్లో జీవక్రియ రేటు తక్కువగా ఉండటం కూడా మరో కారణం. దీనివల్ల శరీరంలో తక్కువ వేడి ఉత్పత్తి అవుతుంది. ఉష్ణోగ్రత తగ్గడం వల్ల వారికి మరింత చలిగా అనిపిస్తుంది. మహిళల శరీరంలో ఎక్కువ మొత్తంలో పేరుకుపోయే కొవ్వు.. అంతర్గత వేడిని ప్రసరింపజేసే రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. ఫలితంగా, మహిళలు మరింత చలిని అనుభవిస్తారని నిపుణులు చెబుతున్నారు.

## ఇలాంటి ఆహారాలు మీ కిడ్నీలను దెబ్బతీస్తాయి.. వెంటనే వాటికి గుడ్ బై చెప్పండి



కిడ్నీ మన శరీరానికి అవసరమైన అవయవాలలో ఒకటి. ఇది శరీరంలో అనేక ముఖ్యమైన విధులను నిర్వహిస్తుంది. ఆరోగ్యకరమైన మూత్రపిండాలు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. శరీరంలోని ఈ ముఖ్యమైన భాగాన్ని జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. అయినప్పటికీ, వేగంగా మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల పట్ల అజాగ్రత్తగా ఉండటం వల్ల కిడ్నీ వ్యాధి వచ్చే ప్రమాదం ఉంది. అటువంటి పరిస్థితిలో మీరు మీ మూత్రపిండాలను ఆరోగ్యంగా ఉంచుకోవాలనుకుంటే ఈ 5 ఆహారాలకు దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాంటి అనారోగ్యకర ఆహారాల గురించి తెలుసుకుందాం. మీరు కిడ్నీ సంబంధిత వ్యాధికి గురైనట్లయితే పాల ఉత్పత్తులకు అంటే చీజ్, క్రీమ్, వెన్న వంటి పూర్తి కొవ్వు పదార్థాలకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. దీంతో కిడ్నీ, గుండె సంబంధిత సమస్యలు తలెత్తుతాయి. అలాగే, మీరు టమోటాలను ఎక్కువ పరిమాణంలో తీసుకుంటే, అది మూత్రపిండాలకు హానికరం. మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉండటానికి, టమాటాలకు దూరంగా ఉండాలని చెబుతున్నారు. ప్యాక్డ్ ఫుడ్స్ అన్ని విధాలుగా ఆరోగ్యానికి హానికరం. ఇలాంటి ఆహారాన్ని తాజాగా ఉంచడానికి, అధిక సోడియం ఉపయోగిస్తారు. ఇది రక్తపోటును పెంచుతుంది. మూత్రపిండాలను కూడా ప్రభావితం చేస్తుంది. అలాగే, నారింజ కూడా. ఇందులో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది మూత్రపిండాలకు హానికరం. మీరు మీ ఆహారంలో నారింజను కూడా చేర్చుకుంటే, ఈరోజే దానికి వీడ్కోలు చెప్పండి. మూత్రపిండాల వ్యాధి ఉన్నవారికి రెడ్ మీట్ చాలా హానికరం. దీన్ని తీసుకోవడం వల్ల కిడ్నీకి ఎక్కువ నష్టం వాటిల్లుతుంది.

## బెండకాయలను తింటే ఇన్ని లాభాలు కలుగుతాయా.. తెలిస్తే షాకవుతారు



బెండకాయలు.. వీటినే ఇంగ్లిష్‌లో ఓక్రా అని, లేడీస్ ఫింగర్ అని కూడా పిలుస్తారు. బెండకాయలను మొదటగా ఆఫ్రికాలో పండించారు. అక్కడి నుంచి ఇవి ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలకు వ్యాపించాయి. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది బెండకాయలను ఎంతో ఇష్టంగా తింటుంటారు. వీటితో అనేక రకాల వంటకాలను చేస్తుంటారు. బెండకాయలను లేతగా ఉన్నప్పుడే తినాల్సి ఉంటుంది. ముదిరితే రుచి అంత బాగోవు. ఇక బెండకాయలతో మనం వేపుడు, పులుసు వంటివి చేస్తుంటాం. చాలా మంది వీటిని చారు వంటి వాటిలోనూ వేస్తుంటారు. దీంతో ఇవి చక్కని రుచిని కలిగి ఉంటాయి. అయితే బెండకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వీటిల్లో విటమిన్లు ఎ, సి సమృద్ధిగా ఉంటాయి. అలాగే పొటాషియం, మెగ్నిషియం కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి.

### హార్ట్ ఎటాక్ రాదు..

బెండకాయల్లో విటమిన్లు ఎ, సిలతోపాటు మెగ్నిషియం, పొటాషియం, క్యాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనల్ని అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ కాయలను తరచూ తినడం వల్ల వీటిల్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. బెండకాయలను తరచూ తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణాశయం, పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. బెండకాయలను తినడం వల్ల మన శరీరం ఆహారాల్లో ఉండే కొవ్వును శోషించుకోదు. దీంతో శరీరంలో కొలెస్ట్రాల్ చేరకుండా అడ్డుకోవచ్చు. ఫలితంగా రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

### అధిక బరువు తగ్గుతారు..

బెండకాయల్లో పాలిఫినాల్స్ అనే సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. అలాగే వీటిల్లో ఫైబర్ కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. మధుమేహం ఉన్నవారికి బెండకాయలు ఒక వరం అనే చెప్పవచ్చు. వీటితో డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. బెండకాయలను తినడం వల్ల విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో రోగాలు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. అధిక బరువు ఉన్నవారు బెండకాయలను తరచూ తింటుంటే బరువును తగ్గించుకోవచ్చు. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేయడంలో బెండకాయలు ఎంతో ఉపయోగపడతాయి. దీంతో అధిక బరువును తగ్గించుకోవచ్చు.

### కంటి చూపు మెరుగు పడుతుంది..

బెండకాయల్లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. తరచూ బెండకాయలను తినడం వల్ల కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. వీటిని తింటుంటే శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గించుకోవచ్చు. బెండకాయల్లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. ఈ కాయల్లో క్యాల్షియం, విటమిన్ సి, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇలా బెండకాయలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# రాజ్యాంగంలో సైన్స్ స్ఫూర్తి



'ఎవరో చెప్పారని, లేదా సంప్రదాయమని, లేదా నీకు నీవే ఊహించుకొని దేనినీ నమ్మొద్దు! చెప్పిన గురువు మీద గౌరవంతో విన్నదంతా నమ్మొద్దు! నీకు నువ్వే పరీక్షించి, విశ్లేషించుకుని అది మంచిదని, సమాజానికి మేలు చేస్తుందని బోధపడిన తర్వాతే దాన్ని స్వీకరించు, దాన్ని నీ పథంగా అందుకో !' అని రెండున్నర వేల సంవత్సరాల క్రితం బుద్ధుడు చెప్పాడు. తన చుట్టూ ఉన్న ప్రపంచాన్ని ఎలా పరిగణించి ముందుకెళ్లాలో తెలియజెప్పడానికి ఈ మార్గాన్ని ఆయన సూచించాడు. దీనినే ప్రపంచవ్యాప్తంగా 'సైంటిఫిక్ టెంపర్' అనే భావనకు సమగ్రమైన నిర్వచనంగా పరిగణిస్తున్నారు. 'సైంటిఫిక్ టెంపర్' అనే మాటను తొలుత వాడింది సిద్ధాంతకర్త కాదు, భాషావేత్త అసలే కాదు. జవహర్‌లాల్ నెహ్రూ 1946లో తన పుస్తకం 'డిస్కవరీ ఆఫ్ ఇండియా'లో ఈ మాటను మొదటిసారి ఉపయోగించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఈ భావన మరింత గౌరవనీయమైన స్థానాన్ని ఆక్రమించింది. 1958లో సైన్స్ పాలసీ వచ్చినప్పటి నుంచి ఈ మాటను విరివిగా వాడటంతోపాటు సైన్స్- సమాజం మధ్యనున్న సంబంధ బాంధవ్యాలను బలోపేతం చేయడానికి కృషి పెరిగింది. 'సైన్స్ టెంపర్' అనే మాటను తెలుగులో 'సైన్స్ అభినివేశం' లేదా 'శాస్త్రీయ అభినివేశం' అని అనువాదం చేసుకోవచ్చు. ప్రశ్నించడం, పరిశీలించడం, పరీక్షించడం, ప్రతిపాదించడం, విశ్లేషించడం, సమాజానికి అనువర్తింప చేయడం, ఫలితాలను జాగ్రత్తగా పరిశీలించడం వంటివి ఈ కోవలోకి వస్తాయి. ప్రపంచంలో భారతదేశమే తొలిసారి తన రాజ్యాంగంలో ఈ 'సైంటిఫిక్ టెంపర్' గురించి పేర్కొన్నది. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ నియమాలని విధిగా గౌరవిస్తూ జాతీయ పతాకాన్ని, జాతీయ గీతాన్ని గౌరవించాలని మొదలయ్యే ప్రాథమిక విధులు పౌరులకు ఉంటాయని ఆర్టికల్ 51 (ఏ) హెచ్ చెప్తుంది. ఇందులో ఎనిమిదవది అయిన హెచ్.. '%ుశీ నవజవశ్రీశీజు్‌ష్ట్రవ ం\ఱవఅ్‌ఱటఱష్ వఎ-జూవతీ, ష్ట్రబఎఱఅఱంఎ ఖఅస ంజూఱతీఱ్‌ శీట ఱఅనబఱతీవ ఖఅస తీవటశీతీఎ%' అని వివరిస్తున్నది. ఈ మాటలను జాగ్రత్తగా గమనిస్తే సైంటిఫిక్ టెంపర్‌తో పాటు మానవత, జిజ్ఞాస, సంస్కరణ అనే భావనలు కూడా కనబడతాయి. ఈ నాలుగింటిని కలగలిపి మన దృష్టి పథాన్ని రూపొందించుకోవాల్సింది ఉంటుంది. 1976లో 42వ రాజ్యాంగ సవరణ చేసినప్పుడు ఈ 'హెచ్' అధికరణం వచ్చి అంతర్భాగమైంది. మరి భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాలకు ఎంత ఖర్చు పెడుతున్నదనే సందేహం రాకమానదు. జీడీపీలో 0.66 శాతమే భారతదేశం ఇం దుకు కేటాయించింది. నిజానికి ఒక శాతం చేస్తున్నట్టు రెండు దశాబ్దాలు గా మనం వింటున్నాం, కానీ వాస్తవరూపం ధరించలేదు. తమ తలసరి ఆదాయంలో అమెరికా సంయుక్త రాష్ట్రాలు 3.07, చైనా 2.4, దక్షిణ కొరి యా 4.5 శాతం చొప్పున ఖర్చు పెడుతున్నాయి. కనుకనే, ఆ మేరకు ఫలితాలు వస్తున్నాయి. శాస్త్ర సాంకేతిక రంగాల్లో మంచి పరిశోధనలు చేయ డం వల్లే పారిశ్రామికంగా ఆ దేశాలు లాభదాయకమైన స్థానంలో ఉండగలుగుతున్నాయి. ఉత్తమమైన మానవ వనరులున్న మన దేశం కనీసం ఒక శాతం ఖర్చు పెట్టగలిగితే అద్భుతమైన ఫలితాలు వస్తాయి.

# పౌరసత్వం కోసం ప్రసవాలు



పుట్టిన దేశాన్ని వీడి అమెరికాలోనే శాశ్వత నివాసం ఏర్పర్చుకున్న వాళ్లు కోకొల్లలు. పౌరసత్వం కోసం శతవిధాలా ప్రయత్నించేవాళ్లు తండోపతండాలు. అది వాళ్ల హక్కు. పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే అమెరికా పౌరసత్వం అనివార్యమని భావించే తల్లిదండ్రులున్నారు. ఆ మోజు ఎంతటి విపరీత ధోరణికి దారితీస్తున్నదంటే భావితరాల భవితవ్యాన్ని కూడా అంధకారంలో పడేసేందుకూ అమెరికాలోని భారతీయ పౌరులు వెనుకాడటం లేదు. అమెరికా కొత్త అధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. అమెరికాలో పుట్టే పిల్లలకు ఆ దేశ పౌరసత్వం వస్తుంది. దీన్ని యూఎస్ బర్త్ రైట్ సిటిజన్‌షిప్ అంటారు. అమెరికాకు వలసవెళ్లిన వారికి అక్కడ పిల్లలు పుడితే వారికి జన్మతః పౌరసత్వం వస్తుంది. 1868లో అమెరికా 14వ సవరణ ద్వారా ఈ హక్కును ఆ దేశ రాజ్యాంగంలో చేర్చారు. ఇప్పుడు ఆ హక్కును రద్దు చేస్తూ ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీ చేశారు. అక్రమ వలసదారులకు, తాత్కాలిక వీసాపై అమెరికాకు వచ్చిన వారికి స్థానికంగా పిల్లలు పుడితే తమ దేశం పౌరసత్వం ఇచ్చే ప్రసక్తి లేదని తేల్చిచెప్పారు. ఈ విధానం ఫిబ్రవరి 20 నుంచి అమల్లోకి రానున్నది. అంటే ఫిబ్రవరి 19 వరకు పుట్టే పిల్లలకు మాత్రమే పుట్టుకతో అమెరికా పౌరసత్వం వస్తుంది. అందుకే 'అమ్మ' ఆత్మ ఆతృతపడుతున్నది. 7, 8 నెలల గర్భిణులుగా ఉన్న తల్లులు ముందస్తు ప్రసవాలకు సిద్ధమవుతున్నారు. అమెరికా, భారత జాతీయ మీడియా కథనాల ప్రకారం.. అమెరికాలోని భారతీయ మహిళలు 2 రోజులుగా ప్రసూతి దవాఖానలకు పోటెత్తుతున్నారు. 7 నెలలు నిండని గర్భిణులు కూడా ప్రసవాలకు ప్లాన్ చేస్తున్నట్టు అమెరికాలోని భారతీయ వైద్యులు ఆ కథనాల్లో పేర్కొంటున్నారు. అమెరికాలో హెచ్-1బీ, ఎల్-1 తాత్కాలిక వీసాలపై లక్షల మంది జీవిస్తున్నారు. వీళ్లంతా అమెరికాలో శాశ్వత పౌరసత్వం కోసం ఇచ్చే గ్రీన్‌కార్డు కోసం నిరీక్షిస్తున్నారు. 'తాము ఆరేండ్లుగా గ్రీన్‌కార్డు కోసం ఎదురుచూస్తున్నామని, ఇదొక్కటే తమకు స్థిరత్వాన్ని ఇవ్వగలదు' అని ప్రియా అనే ఓ గర్భిణీ చెప్తున్నది. తమ బిడ్డ అమెరికాలో పుడితే జన్మతః పౌరసత్వం వస్తుందని ఎదురు చూశామని, ట్రంప్ నిర్ణయంతో భయాందోళనకు గురైనట్టు ఆమె తెలిపారు. 'చాలా త్యాగాలు చేసి అమెరికా వచ్చామని, కానీ, ట్రంప్ నిర్ణయంతో దారులు మూసుకుపోయాయనే భావన కలుగుతున్నది' అని ఓ తండ్రి చెప్తున్నారు. 'తమకు పుట్టే బిడ్డ ద్వారా పౌరసత్వం వస్తుందని భావించామని, ఇప్పుడు తమకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది' అని ఆయన ఆందోళన చెందుతున్నాడు. పిల్లల ద్వారా పౌరసత్వం పొందేందుకు ప్రయత్నిస్తున్న తల్లిదండ్రులు చాలా రిస్క్ చేస్తున్నారు. నెలలు నిండకున్నా ముందస్తు ప్రసవాల కోసం సిద్ధమవుతున్నారు. దీనివల్ల తల్లీ బిడ్డలిద్దరికీ ప్రాణాపాయమని వైద్యులు చెప్తున్నా, పౌరసత్వమే జీవిత పరమావధిగా వారు భావిస్తున్నారని అక్కడి వైద్యుల మాటల్లో స్పష్టమవుతున్నది. అంటే, ఇప్పుడు పౌరసత్వం కోసమే ముందస్తు ప్రసవాలకు మొగ్గు చూపడం వల్ల.. ప్రసవం సమయంలో సమస్యలు గట్టెక్కినా.. ఆ తర్వాత పరిస్థితి ఏమిటి? నెలలు నిండని బిడ్డ జీవితాంతం సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని వైద్యులు చెప్తున్నారు. ఊపిరితిత్తులు ఎదగకపోవడం, నాడీ వ్యవస్థకు సంబంధించిన సవాళ్లతో బాధపడాల్సి ఉంటుంది. ఉన్న ఊరు కన్నతల్లి వంటిదని మన పెద్దలు ఏనాడో చెప్పారు. బతుకుదెరువు కోసం ఎవరు ఎక్కడికి వెళ్లి జీవించినా తిరిగి రావాల్సింది సొంత గ్రామానికే. అయినా ప్రపంచం కుగ్రామమైన నేపథ్యంలో ఎవరు ఎక్కడ నివసిస్తే ఏమున్నది. అమెరికా పౌరసత్వ మోజులో పడి నిండు గర్భిణుల ప్రాణాలను పణంగా పెట్టడం భావ్యమేనా? భావితరాల బతుకు ను ప్రశ్నార్థకం చేయడం సమంజసమేనా? ముమ్మాటికీ కాదు. అందుకే%ొ% మాతృ దేశానికి దూరంగా జీవిస్తున్న భారతీయులు కనీసం మాతృత్వపు మాధుర్యాన్నైనా ఆస్వాదించాలి. ఎవరో దయతలచి ఇచ్చే పౌరసత్వం కోసం కన్న పేగును దూరం చేసుకోవద్దు. కడుపు కోతను మిగుల్చుకోవద్దు. అమ్మతనాన్ని అవహేళన చేయవద్దు.

## రోజూ ఈ గింజలు తింటే కొవ్వు ఐస్‌లా కరిగిపోతుంది తెలుసా..?



ఈ మధ్య కాలంలో చాలామంది హై కొలెస్ట్రాల్ సమస్యను ఎదుర్కొంటున్నారు. రక్తంలో కొవ్వు సమస్యతో బాధపడుతున్నారు. మారిన జీవన విధానం, ఆహారపు అలవాట్లే ఇందుకు కారణమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అధిక కొలెస్ట్రాల్ కారణంగా గుండె జబ్బుల బారినపడే ప్రమాదం ఉంది. కొలెస్టరాల్ తగ్గడానికి కొన్ని రకాల గింజలు మేలు చేస్తాయి. వాటిలో ఫైబర్‌తోపాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. ఆ గింజలను ఆహారంగా తీసుకోవడంవల్ల కొవ్వు సమస్య నుంచి ఈజీగా బయటపడొచ్చు. మరి ఆ గింజలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం.. అవిసె గింజలు గుండె ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. వీటినే లీన్ సీడ్స్ అని కూడా అంటారు. ఈ గింజల్లో ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువగా ఉంటాయి. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి తోడ్పడుతాయి. కొలెస్ట్రాల్ సమస్యను తగ్గించడంలో చియా విత్తనాలు కూడా దోహదపడతాయి. వీటిలో కూడా ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి దోహదపడతాయి. అదేవిధంగా జనపనార విత్తనాలను తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ప్రోటీన్‌తోపాటు గామా లినోలెనిక్ యాసిడ్ ఉంటుంది. కొలెస్టరాల్‌ను తగ్గించి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇవి చక్కగా పనిచేస్తాయి. గుమ్మడి గింజలు కూడా కొవ్వును తగ్గించడంలో బాగా పనిచేస్తాయి. ఈ గింజలల్లో ఒమెగా-6 ఫ్యాటీ యాసిడ్స్, మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. నువ్వులకు కూడా కొవ్వును తగ్గించే గుణం ఉంది. వీటిలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. కడుపులో మంటను తగ్గించడంలో, కొవ్వును కరిగించడంలో ఇవి సాయపడతాయి. రక్తంలో కొవ్వు సమస్యతో బాధపడేవారు పొద్దుతిరుగుడు గింజలను తీసుకోవడంవల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. వీటిలో విటమిన్ 'ఇ' తోపాటు మోనో శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఇవి సాయపడుతాయి. నల్ల నువ్వులను తీసుకోవడం వల్ల కూడా చెడు కొవ్వు తగ్గుతుంది. వీటితో రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు క్యాన్సర్ ముప్పు కూడా తగ్గుతుంది.



## జామ ఆకులు మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు ఈ విషయాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు

జామ పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్న విషయం అందరికీ తెలిసిందే. జామకాయలను కూడా చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఇవి మనకు ఏడాది పొడవునా దాదాపుగా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. జామ పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. జామ పండ్లలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. రోగాలు రాకుండా చూస్తుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. ఈ పండ్లలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్దకం ఉండవు. ఇలా జామ పండ్లతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. అయితే కేవలం పండ్లే కాదు.. ఆకులు కూడా మనకు కలిగే అనేక వ్యాధులను తగ్గించడంలో ఎంతగానో పనిచేస్తాయి.

### నోటి సమస్యలకు..

జామ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. ఇవి మనకు కలిగే వ్యాధులను నయం చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. జామ ఆకుల్లో అధిక మొత్తంలో ట్యానిన్స్, ఆక్సలేట్స్ ఉంటాయి. అందువల్ల నోటిపూత, నోటిలో పుండ్లు, చిగుళ్ల వాపు, గొంతు నొప్పి వంటి నోటి సమస్యలతో బాధపడేవారు లేత జామ ఆకులను నమిలితే ప్రయోజనం ఉంటుంది. లేదా జామ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను నోట్లో పోసుకుని పుక్కిలించాలి. దీంతో సమస్యలు తగ్గుతాయి. అలాగే జామ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుంటే శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది.

### వెన్ను నొప్పికి..

ప్రస్తుత తరుణంలో చాలా మంది వెన్ను నొప్పి సమస్యతో బాధపడుతున్నారు. నిత్యం కంప్యూటర్ల ఎదుట కూర్చుని పనిచేసే ఉద్యోగాలు చేస్తున్నారు. దీంతో వెన్ను నొప్పి వస్తోంది. అయితే ఈ సమస్య ఉన్నవారు జామ ఆకుల నీళ్లను రోజూ తాగుతుండాలి. ఈ ఆకుల్లో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే జామ ఆకుల నీళ్లను రోజూ సేవిస్తుంటే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. జామ ఆకుల్లో క్యాన్సర్ కణాలను నాశనం చేసే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలు రక్షించబడతాయి. క్యాన్సర్లు రాకుండా ఉంటాయి.

### నిద్రలేమి సమస్యకు..

రాత్రి పూట జామ ఆకులతో తయారు చేసిన నీళ్లను భోజనం చేసిన అనంతరం తాగితే మైండ్ రిలాక్స్ అవుతుంది. ఒత్తిడి, ఆందోళన నుంచి బయట పడవచ్చు. దీంతో మనస్సు ప్రశాంతంగా మారి చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. జామ ఆకుల నీళ్లను రోజూ తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. పొట్టలో గ్యాస్ ఉత్పత్తి కాదు. మలబద్దకం నుంచి ఉపశమనం పొందవచ్చు. జామ ఆకుల నీళ్లను తాగితే శరీరంలోని అన్ని అవయవాలకు రక్త సరఫరా మెరుగు పడుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా చూసుకోవచ్చు. ఇలా జామ ఆకులతో అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# ఐసిఐసిఐ బ్యాంక్ ఆఫ్ బరోడాతో సహా 4 బ్యాంకులపై ఆర్‌బీఐ భారీ జరిమానా

రిజర్వ్ బ్యాంక్ ఈ చర్య బ్యాంకుల ఏ సేవపైనా ఎటువంటి ప్రభావం చూపదని తెలిపింది. బ్యాంకుల అన్ని సేవలు కొనసాగుతాయి. కస్టమర్లు తమ బ్యాంకింగ్ సంబంధిత పనులన్నింటినీ సులభంగా పూర్తి చేసుకోగలుగుతారు. బ్యాంకుల పనితీరును ఆర్‌బిఐ పర్యవేక్షిస్తూనే ఉంటుంది. ఏదైనా అవకతవకలు.. దేశంలోని నాలుగు బ్యాంకులపై భారతీయ రిజర్వ్ బ్యాంక్ కఠిన చర్యలు తీసుకుంది. నియంత్రణ నిబంధనలను పాటించడంలో లోపాలకు గాను ఐసిఐసిఐ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడాతో సహా నాలుగు బ్యాంకులపై జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ శుక్రవారం తెలిపింది. ఈ బ్యాంకులు కొన్ని బ్యాంకింగ్ మార్గదర్శకాలను ఉల్లంఘించాయి. దీని కారణంగా ఆ బ్యాంకులపై చర్యలు తీసుకుంది. 'బ్యాంకుల్లో సైబర్ సెక్యూరిటీ ఫ్రేమ్‌వర్క్', 'మీ కస్టమర్‌ను తెలుసుకోండి 'క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డుల జారీ, ప్రవర్తన'పై జారీ చేసిన కొన్ని ఆదేశాలను పాటించనందుకుబ్యాంక్‌కు రూ. 97.80 లక్షల జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ తెలిపింది.

### బ్యాంక్ ఆఫ్ బరోడా:

'బ్యాంకులు అందించే ఆర్థిక సేవలు' 'బ్యాంకుల్లో కస్టమర్ సేవ'పై కొన్ని ఆదేశాలను పాటించనందుకు బ్యాంక్ ఆఫ్ బరోడాపై రూ. 61.40 లక్షల జరిమానా విధించినట్లు రిజర్వ్ బ్యాంక్ మరో ప్రకటనలో తెలిపింది.

### ఐడీబీఐ బ్యాంకుకు 31 లక్షల జరిమానా

కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా పొందిన వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాల కోసం స్వల్పకాలిక రుణాల కోసం వడ్డీ సబ్సిడీ పథకంపై కొన్ని ఆదేశాలను పాటించనందుకు బ్యాంక్ లిమిటెడ్‌పై కేంద్ర బ్యాంకు రూ.31.8 లక్షల జరిమానా విధించింది.

### బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు జరిమానా:

కేవైసీ సంబంధిత సూచనలను పాటించనందుకు బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్రకు ఆర్బీఐ రూ. 31.80 లక్షల జరిమానా విధించింది. అన్ని సందర్భాల్లోనూ జరిమానా నియంత్రణ సమ్మతిలో లోపాలపై ఆధారపడి ఉంటుందని ఆర్బీఐ తెలిపింది.

### ఆర్‌బీఐ పనితీరును పర్యవేక్షిస్తుంది:




రిజర్వ్ బ్యాంక్ ఈ చర్య బ్యాంకుల ఏ సేవపైనా ఎటువంటి ప్రభావం చూపదని తెలిపింది. బ్యాంకుల అన్ని సేవలు కొనసాగుతాయి. కస్టమర్లు తమ బ్యాంకింగ్ సంబంధిత పనులన్నింటినీ సులభంగా పూర్తి చేసుకోగలుగుతారు. బ్యాంకుల పనితీరును ఆర్‌బిఐ పర్యవేక్షిస్తూనే ఉంటుంది. ఏదైనా అవకతవకలు జరిగితే చర్యలు తీసుకుంటుంది. ఆర్‌బిఐ ఇప్పటికే అనేక బ్యాంకులపై ఇలాంటి జరిమానాలు విధించింది..

# ఎయిర్‌టెల్ అద్భుతమైన ఆఫర్ కొత్త వై-ఫై కనెక్షన్‌పై రూ.700 తగ్గింపు




మీరు ఎయిర్‌టెల్ కొత్త ఎక్స్‌స్ట్రీమ్ ఫైబర్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్‌ను తీసుకుంటే మీరు రూ. 700 వరకు తగ్గింపు పొందవచ్చు. ఈ ఆఫర్ ఎయిర్‌టెల్ క్రికెట్ ప్రమోషనల్ ప్రచారంలో భాగం 2025 క్రేజ్ పెరుగుతున్న కొద్దీ తన ప్రీపెయిడ్.. మీరు మీ ఇంటికి లేదా కార్యాలయానికి కొత కనెక్షన్ పొందాలని ఆలోచిస్తుంటే, మీకో శుభవార్త ఉంది. భారతదేశపు ప్రసిద్ధ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ తన వినియోగదారులకు గొప్ప ఆఫర్‌తో ముందుకు వచ్చింది. ఇప్పుడు మీరు ఎయిర్‌టెల్ కొత్త ఎక్స్‌స్ట్రీమ్ ఫైబర్ బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్‌ను తీసుకుంటే మీరు రూ. 700 వరకు తగ్గింపు పొందవచ్చు. ఈ ఆఫర్ ఎయిర్‌టెల్ క్రికెట్ ప్రమోషనల్ ప్రచారంలో భాగం. 2025 క్రేజ్ పెరుగుతున్న కొద్దీ %ూఅఱవశ్రీ% తన ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్, బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్‌లను ప్రారంభించింది. ఈ ప్రత్యేక ఆఫర్ గురించి తెలుసుకుందాం.

### ఎయిర్‌టెల్ కొత్త ఆఫర్ ఏమిటి?

ఈ డిస్కౌంట్ కొత్త బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులకు మాత్రమే అని ఎయిర్‌టెల్ తెలిపింది. మీరు మొదటిసారి ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ ఫైబర్ కనెక్షన్ తీసుకొని ఆన్‌లైన్‌లో బుక్ చేసుకుంటే, దానిపై రూ.700 తగ్గింపు పొందవచ్చు.

### డిస్కౌంట్ ఎలా పొందాలి?

ఈ ఆఫర్ పొందడానికి మీరు ముందుగా ఎయిర్‌టెల్ అధికారిక వెబ్‌సైట్ లేదా ఎయిర్‌టెల్ థాంక్స్ యాప్‌ను సందర్శించడం ద్వారా కొత్త బ్రాడ్‌బ్యాండ్ కనెక్షన్‌ను బుక్ చేసుకోవాలి. కానీ ఈ సౌకర్యం కొన్ని ఎంపిక చేసిన నగరాల్లో మాత్రమే అందిస్తుందని గుర్తించుకోండి. అందుకే ముందుగా ఈ సేవ మీ ప్రాంతంలో అందుబాటులో ఉందో లేదో తనిఖీ చేయండి.

### ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ ఫైబర్ ఫీచర్లు:

ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ ఫైబర్ 100 %వీఎజూం% నుండి 1 వరకు వేగవంతమైన, నమ్మదగిన ఇంటర్నెట్ వేగాన్ని అందిస్తుంది. దీనిలో కంపెనీ మీకు ఉచిత రౌటర్, ఇన్‌స్టాలేషన్‌ను అందిస్తుంది. కంపెనీ వ్యక్తులే మీ ఇంటికి వచ్చి రౌటర్‌ను వారే ఇన్‌స్టాల్ చేస్తారు. కొన్ని ఎయిర్‌టెల్ ప్లాన్‌లలో అమెజాన్ ప్రైమ్ వీడియో, డిస్నీ హాట్‌స్టార్, నెట్‌ఫ్లిక్స్ వంటి యాప్‌లకు సబ్‌స్క్రిప్షన్ కూడా ఉంటుంది. ఇది మాత్రమే కాదు, దాని కస్టమర్ కేర్ సర్వీస్ కూడా చాలా చురుగ్గా ఉంటుంది. కంపెనీ కస్టమర్ సపోర్ట్ సర్వీస్ 24/7 యాక్టివ్‌గా ఉంటుంది. ఇది పరిమిత కాల ఆఫర్. ఇది %ఖూ% సీజన్ 2025 వరకు చెల్లుబాటు అవుతుంది. అందుకే మీరు కొత్త బ్రాడ్‌బ్యాండ్ పొందాలని ఆలోచిస్తుంటే ఇది ఉత్తమ అవకాశం కావచ్చు

# వందే భారత్ శతాబ్ది రైళ్ల ద్వారా ప్రభుత్వానికి ఆదాయం ఎంత? రికార్డులు ఉంటాయా

వందే భారత్ రైళ్లలో ప్రయాణించే వ్యక్తుల సంఖ్య, ప్రయాణించిన దూరాన్ని రైల్వేలు రికార్డు చేస్తాయి. కానీ ఆదాయం గురించి ఎటువంటి సమాచారాన్ని ఉంచవని గౌర్ అన్నారు. ఒక సంవత్సరంలో వందే భారత్ రైళ్లు ప్రయాణించే దూరాన్ని రైల్వే అధికారులు లెక్కించగలరు.. భారతీయ రైల్వేలు గత కొన్ని సంవత్సరాలుగా తన సేవలను ఆధునీకరించడానికి, వేగవంతం చేయడానికి అనేక ప్రధాన చర్యలు తీసుకున్నాయి. వీటిలో వందే భారత్ ఎక్స్‌ప్రెస్, శతాబ్ది ఎక్స్‌ప్రెస్ వంటి హై-స్పీడ్, ప్రీమియం రైళు ప్రముఖమైనవి. కానీ ఈ విలాసవంతమైన రైళ్ల ద్వారా ప్రభుత్వం ఎంత సంపాదిస్తుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా? భారతదేశపు మొట్టమొదటి సెమీ-హై స్పీడ్ రైలు వందే భారత్ ఎక్స్‌ప్రెస్, శతాబ్ది వంటి రైళ్లలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తారు. అతని సంపాదన ఇటీవల ఆర్టీఐలో వెల్లడైంది. ఈ రైళ్ల ద్వారా ప్రభుత్వం ఎంత సంపాదిస్తుందో తెలుసుకుందాం.

### వచ్చిన సమాధానం ఏమిటి?

ఈ రైళ్ల నుండి వచ్చే ఆదాయానికి సంబంధించి రైల్వే మంత్రిత్వ శాఖ ఎటువంటి ప్రత్యేక రికార్డులను ఉంచడం లేదని ఆర్టీఐకి సమాధానంగా తెలిపింది. మధ్యప్రదేశ్ నివాసి చంద్రశేఖర్ గౌర్ దాఖలు చేసిన ఆర్టీఐలో గత రెండేళ్లలో వందే భారత్ రైళ్ల ద్వారా ఎంత ఆదాయం వచ్చింది? వాటి వల్ల లాభమా నష్టమా అని ప్రశ్నించారు. రైళ్ల వారీగా ఆదాయ రికార్డులు నిర్వహించడం లేదని అని రైల్వే మంత్రిత్వ శాఖ బదులిచ్చింది.

### ఎన్ని వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి?

ప్రస్తుతం దేశంలోని 24 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలోని 284 జిల్లాల్లో 100 మార్గాల్లో 102 వందే భారత్ రైళ్లు నడుస్తున్నాయి. ఇప్పటివరకు రెండు కోట్లకు పైగా ప్రయాణికులు ఈ రైళ్లలో ప్రయాణించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఈ రైళ్లు ప్రయాణించిన దూరం భూమి చుట్టూ 310 రౌండ్లు ప్రయాణించిన దూరం.




వందే భారత్ రైళ్లలో ప్రయాణించే వ్యక్తుల సంఖ్య, ప్రయాణించిన దూరాన్ని రైల్వేలు రికార్డు చేస్తాయి. కానీ ఆదాయం గురించి ఎటువంటి సమాచారాన్ని ఉంచవని గౌర్ అన్నారు. ఒక సంవత్సరంలో వందే భారత్ రైళ్లు ప్రయాణించే దూరాన్ని రైల్వే అధికారులు లెక్కించగలరు. ఇది భూమి చుట్టూ మొత్తం ప్రయాణాల సంఖ్యకు సమానం. కానీ ఈ రైళ్ల నుండి వచ్చే మొత్తం ఆదాయం గణన వారి వద్ద లేదని ఆయన అన్నారు. గత ఏడాది అక్టోబర్‌లో దాఖలు చేసిన మరో ఆర్టీఐకి ప్రతిస్పందనగా వందే భారత్ రైళ్లలో మొత్తం 92 శాతానికి పైగా సీట్లు బుక్ అయ్యాయని రైల్వేలు తెలిపాయి. ఇది ప్రోత్సాహకరమైన సంఖ్యగా రైల్వే అధికారులు భావిస్తున్నారు. వందే భారత్ రైళ్లకు ప్రజాదరణ, అధిక బుకింగ్ రేటు ఉన్నప్పటికీ రైల్వే మంత్రిత్వ శాఖ వాటి నుండి వచ్చే ఆదాయానికి ప్రత్యేక రికార్డును నిర్వహించదు.

### రైల్వే ప్రయాణికుల ద్వారా వచ్చిన ఆదాయం ఎంత?

2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రయాణికుల ద్వారా వచ్చిన ఆదాయం 16% వృద్ధితో రూ.92,800 కోట్లకు చేరుకుంటుందని రైల్వేలు అంచనా వేసింది. వందే భారత్‌తో సహా %ూజ%3 క్లాస్, ప్రీమియం రైళ్లకు పెరుగుతున్న డిమాండ్ ప్రయాణికుల ఆదాయంలో పెరుగుదలకు దారితీసిందని రైల్వేలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

# ఆ రెండు కంపెనీలను వెనక్కి నెట్టిన టీవీఎస్ ఈవీ మార్కెట్‌లో టీవీఎస్ హవా



భారతదేశంలో ఇటీవల కాలంలో ఈవీ మార్కెట్ అమాంతం పెరుగుతుంది. టాప్ కంపెనీల నుంచి స్టార్టప్ కంపెనీల వరకు భారత మార్కెట్ ఈవీ వాహనాలను లాంచ్ చేస్తున్నాయి. అయితే మార్కెట్‌లో ఎన్ని వాహనాలు వచ్చిన టీవీఎస్, ఓలా, చేతక్ కంపెనీల మధ్య ప్రధాన పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో తాజా టీవీఎస్ ఈవీ ఓ అరుదైన ఘనతను సాధించింది. ఈ నేపథ్యంలో టీవీఎస్ సాధించిన ఘనత గురించి తెలుసుకుందాం. ఏప్రిల్ 2025 నాటికి భారతదేశ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన మార్కెట్లో టీవీఎస్ మోటార్ అగ్రగామిగా అవతరించింది. గతంలో అగ్రస్థానంలో బజాజ్ ఆటో, ఓలా ఎలక్ట్రిక్‌లను అధిగమించి మరీ టీవీఎస్ ఈ స్థానానికి చేరింది. గత నెలలో టీవీఎస్ 19,736 యూనిట్లను విక్రయించింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 154 శాతం సూచిస్తుందని, అలాగే పెరుగుదల 22 శాతం మార్కెట్ వాటాతో ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఓలా ఎలక్ట్రిక్ 19,709 యూనిట్లను విక్రయించింది. ఇది గత సంవత్సరం కంటే 42 శాతం తగ్గుదల, 21 శాతం మార్కెట్ వాటాతో కలిగి ఉంది. అలాగే బజాజ్ ఆటో 151 శాతం వృద్ధిని సాధించి 19,001 యూనిట్లకు చేరుకుంది. అలాగే 21 శాతం మార్కెట్ వాటాను పొందింది. అలాగే ఇటీవల అమ్మకాల్లో వృద్ధిని చూపుతున్న ఏథర్ ఎనర్జీ ఈవీ స్కూటర్ల అమ్మకాలు 31 శాతం పెరిగి 13,167 యూనిట్లకు చేరుకున్నాయి. అంటే దాదాపు 14 శాతం మార్కెట్ వాటా ఏథర్ పొందింది. అలాగే హీరో మోటోకార్ప్ 6,123 యూనిట్లు అమ్ముడుపోయి 7 శాతం మార్కెట్ వాటాతో 540 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఓలా ఎలక్ట్రిక్ నెలనెలా తన మార్కెట్ వాటాను పెంచుకున్నప్పటికీ అమ్మకాలు తగ్గడానికి పెరిగిన పోటీ, వ్యూహాత్మక మార్పులే కారణమని నిపుణులు చెబుతున్నారు. భవిష్ అగర్వాల్ నేతృత్వంలోని కంపెనీ మహారాష్ట్రతో సహా అనేక రాష్ట్రాల్లో ట్రేడ్ సర్టిఫికెట్లు, వాహన రిజిస్ట్రేషన్లకు సంబంధించిన ఉల్లంఘనల కారణంగా గణనీయమైన నియంత్రణ పరిశీలనలో ఉంది. ముఖ్యంగా చాలా వరకు షోరూమ్‌లను మూసేసే పరిస్థితికి వచ్చింది. అయితే మహారాష్ట్రలోని 100 కి పైగా షోరూమ్‌లను మూసివేయాలని ఆదేశించిందని వార్తలు గుప్పుమన్నాయి. అయితే అధికారిక నోటీసు గురించి తమకు తెలియదని కంపెనీల ప్రతినిధులు చెబుతున్నారు. అలాగే టీవీఎస్, బజాజ్, ఏథర్ వంటి ఈవీ స్కూటర్లకు పెరుగుతున్న డిమాండ్ నేపథ్యంలో ఓలా అమ్మకాల్లో వెనుకబడింది. టీవీఎస్ ఏప్రిల్ నెలలో అత్యుత్తమ అమ్మకాలను సాధించి మొదటిసారిగా మార్కెట్‌లో అగ్రస్థానంలో నిలిచింది. బజాజ్ ఆటో పనితీరు దాని చేతక్ ఈ-స్కూటర్‌కు సంబంధించిన అమ్మకాలతో బలపడింది. ఈ కంపెనీ క్యూ4 2025 ఆర్థిక సంవత్సరంలో అమ్మకాల్లో అగ్రస్థానంలో నిలిచింది. ఓలా ఎలక్ట్రిక్ కూడా పబ్లిక్ మార్కెట్లో ఏథర్ ఎనర్జీ నుండి పోటీని ఎదుర్కొంటుంది.

# ఆటో డ్రైవర్‌తో బేరాలాడిన చాట్‌జీపీటీ చివరిలో అదిరిపోయే ట్విస్ట్



ప్రస్తుత రోజుల్లో పెరిగిన టెక్నాలజీ వల్ల తమ కష్టాలకు చెక్ పెడుతున్నారు. సాధారణంగా మనం ఏదైనా కొత్త ప్రదేశానికి వెళ్లినప్పుడు భాష అనేది చాలా సమస్యగా మారుతుంది. అయితే ఇలాంటి ఇబ్బందికి చెక్ పెడుతూ ఓ వ్యక్తి చాట్ జీపీటీను ఉపయోగించాడు. అంతేకాదు ఆటో డ్రైవర్‌తో చాట్ జీపీటీ సాయం బేరం ఆడాడు. ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తుంది. ఏఐ టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన సమయం నుంచి ప్రపంచవ్యాప్తంగా ప్రజలు వాటిని రోజువారీ జీవితంలో ఉపయోగించడానికి సృజనాత్మకమైన, ఆశ్చర్యకరమైన మార్గాలను కనుగొంటున్నారు. ఈ-మెయిల్‌లు రాయడానికి, గణిత సమస్యలను పరిష్కరించడానికి ఏఐ చాట్‌బాట్‌లను ఉపయోగించడం విద్యార్థులకు రోజువారీ పనిగా మారింది. భారతదేశంలో ప్రాంతానికి అనుగుణంగా ప్రాంతీయ భాషలు ఉంటాయి. అయితే చదువుకున్న వారు ఇంగ్లిష్‌తో కమ్యూనికేట్ చేసుకున్నా డ్రైవర్లు వంటి వారికి మనం ఏం చెబుతున్నామో? అర్థం కాదు. ఈ నేపథ్యంలో ఓ ఔత్సాహికుడు ఆటో డ్రైవర్‌తో ఏఐ సాయంతో సంభాషణ స్టార్ట్ చేశాడు. కర్ణాటకలో ఒక కంటెంట్ సృష్టికర్త కన్నడ భాషలో ఆటో ఛార్జీలను బేరసారాలు చేయడానికి ఏఐను ఉపయోగించాడు. ఈ వీడియోను బెంగళూరులో చిత్రీకరించారు. ముఖ్యంగా ఏఐ వాయిస్ ఫీచర్ సాయంతో ఆటో డ్రైవర్ కిరాయి రూ.200 చెబితే దాన్ని రూ.100 తగ్గించాలని కోరాడు. తాను విద్యార్థినని, తరచూ ఇదే దారిలో వెళ్తాను అని కన్నడలో ఏఐ వాయిస్ ఫీచర్ సాయంతో అనువదించాడు. ఇలా క్రమేపి ఆటో డ్రైవర్ కిరాయిను రూ.120కు ఫైన్ చేశాడు. ఈ వీడియోపై నెటిజన్లను మిశ్రమంగా స్పందిస్తున్నారు. క్షణాల్లో ఈ వీడియో వైరల్ అయ్యింది

# ఈవీ బైక్ మార్కెట్‌లోకి స్కోడా కాన్సెప్ట్ ఈవీ బైక్ అదిరిందిగా



ప్రపంచవ్యాప్తంగా స్కోడా కార్లకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. ప్రీమియం లుక్‌తో పాటు అధునాతన ఫీచర్లకు స్కోడా పెట్టింది పేరు. అయితే ఇటీవల స్కోడా ఈవీ బైక్ మార్కెట్‌లోకి అడుగుపెడుతున్నట్లు స్పష్టం చేసింది. అంతేకాకుండా పలు కాన్సెప్ట్ ఈవీ బైక్స్‌ను ప్రకటిస్తూ ఆటో మొబైల్ రంగ నిపుణులను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఈ నేపథ్యంలో స్కోడా కాన్సెప్ట్ ఈవీ బైక్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఇప్పటివరకు కార్ల తయారీ బ్రాండ్‌గానే ఉన్న స్కోడా ఆటో త్వరలో మోటార్‌బైక్‌లను తయారు చేయనుందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలే స్కోడా కంపెనీ స్లావియా బి కాన్సెప్ట్ ఈవీ బైక్‌ను ఆవిష్కరించింది. ఈ కాన్సెప్ట్ బైక్ లౌరిన్ క్లెమెంట్ ఉత్పత్తి చేసిన మొట్టమొదటి మోటార్‌సైకిల్ స్కోడా బిని పోలి ఉంటుంది. స్కోడా బి 1899 ప్రాంతంలో ప్రారంభించారు. అలాగే ఈ బైక్ 240 సీసీ ఇంజిన్‌తో వస్తుంది. ఈ బైక్ 1.75 హెచ్‌పీ గరిష్ట పవర్ అవుట్‌పుట్‌ను అందిస్తుంది. అలాగే ఈ బైక్ గరిష్టంగా 40 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది. స్కోడా బికి గేర్‌బాక్స్ లేదు. అలాగే వెనుక చక్రాలకు శక్తినిచ్చే ఫ్లాట్ బెల్ట్‌తో వస్తుంది. 1899-1904 మధ్య కేవలం 540 యూనిట్ల మోటార్‌సైకిళ్లను మాత్రమే ఉత్పత్తి చేసింది. ఇప్పుడు, స్కోడా స్లావియా బికి రొమైన్ బుకైల్ రూపొందించిన ఎలక్ట్రిక్ అవతార్‌తో మన ముందుకు వచ్చింది. స్కోడా స్లావియా బి కాన్సెప్ట్ కొత్తగా ప్రారంభం కావచ్చు. స్కోడా బి ఫ్రేమ్‌లో ఒక ఇంజిన్‌ను ఉంచారు. బుకైల్ ఆ నిర్దిష్ట స్థలాన్ని ఖాళీగా ఉంచి, ఫ్లోటింగ లోగోను జోడించి కాన్సెప్ట్ బిని రూపొందించారు. ఈ డిజైన్ వివరాలతో పాటు స్కోడా స్లావియా బి కాన్సెప్ట్‌లో యూఎస్‌డీ ఫ్రంట్ ఫోర్కులు, పెద్ద అల్లాయ్ వీల్స్, తక్కువ సెట్ హ్యాండిల్ బార్ వంటి అంశాలు కేఫ్-రేసర్ డిజైన్‌తో ఆకట్టుకుంటుంది. స్లావియా బిలో ఖాళీ ఫ్రేమ్ వెనుక అమర్చిన లెదర్ సీటు, టూల్ బ్యాగ్ కూడా ఉంటాయి. స్కోడా బి కాన్సెప్ట్ కొత్త కాన్సెప్ట్‌లు, భవిష్యత్ విధానాలను రూపొందించడంలో బ్రాండ్‌కు సంబంధించిన సృజనాత్మకతను ప్రదర్శిస్తుంది. అయితే బి కాన్సెప్ట్ లాంచ్ గురించి ఇంకా ఎటువంటి వివరాలు లేవు. ఎలక్ట్రిక్ బైక్‌కు సంబంధించిన స్పెక్స్ గురించి బ్రాండ్ కూడా అధికారికంగా ఎలాంటి వివరాలను తెలపడం లేదు ఈవీ బైక్ మార్కెట్‌లోకి స్కోడా.. కాన్సెప్ట్ ఈవీ బైక్ అదిరిందిగా..!ప్రపంచవ్యాప్తంగా స్కోడా కార్లకు ప్రత్యేక ఫ్యాన్ బేస్ ఉంది. ప్రీమియం లుక్‌తో పాటు అధునాతన ఫీచర్లకు స్కోడా పెట్టింది పేరు. అయితే ఇటీవల స్కోడా ఈవీ బైక్ మార్కెట్‌లోకి అడుగుపెడుతున్నట్లు స్పష్టం చేసింది. అంతేకాకుండా పలు కాన్సెప్ట్ ఈవీ బైక్స్‌ను ప్రకటిస్తూ ఆటో మొబైల్ రంగ నిపుణులను ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఈ నేపథ్యంలో స్కోడా కాన్సెప్ట్ ఈవీ బైక్ గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఇప్పటివరకు కార్ల తయారీ బ్రాండ్‌గానే ఉన్న స్కోడా ఆటో త్వరలో మోటార్‌బైక్‌లను తయారు చేయనుందని నిపుణులు చెబుతున్నారు. ఇటీవలే స్కోడా కంపెనీ స్లావియా బి కాన్సెప్ట్ ఈవీ బైక్‌ను ఆవిష్కరించింది. ఈ కాన్సెప్ట్ బైక్ లౌరిన్ క్లెమెంట్ ఉత్పత్తి చేసిన మొట్టమొదటి మోటార్‌సైకిల్ స్కోడా బిని పోలి ఉంటుంది. స్కోడా బి 1899 ప్రాంతంలో ప్రారంభించారు. అలాగే ఈ బైక్ 240 సీసీ ఇంజిన్‌తో వస్తుంది. ఈ బైక్ 1.75 హెచ్‌పీ గరిష్ట పవర్ అవుట్‌పుట్‌ను అందిస్తుంది. అలాగే ఈ బైక్ గరిష్టంగా 40 కిలోమీటర్ల వేగంతో దూసుకుపోతుంది. స్కోడా బికి గేర్‌బాక్స్ లేదు. అలాగే వెనుక చక్రాలకు శక్తినిచ్చే ఫ్లాట్ బెల్ట్‌తో వస్తుంది. 1899-1904 మధ్య కేవలం 540 యూనిట్ల మోటార్‌సైకిళ్లను మాత్రమే ఉత్పత్తి చేసింది. ఇప్పుడు, స్కోడా స్లావియా బికి రొమైన్ బుకైల్ రూపొందించిన ఎలక్ట్రిక్ అవతార్‌తో మన ముందుకు వచ్చింది. స్కోడా స్లావియా బి కాన్సెప్ట్ కొత్తగా ప్రారంభం కావచ్చు. స్కోడా బి ఫ్రేమ్‌లో ఒక ఇంజిన్‌ను ఉంచారు. బుకైల్ ఆ నిర్దిష్ట స్థలాన్ని ఖాళీగా ఉంచి, ఫ్లోటింగ్ లోగోను జోడించి కాన్సెప్ట్ బిని రూపొందించారు. ఈ డిజైన్ వివరాలతో పాటు స్కోడా స్లావియా బి కాన్సెప్ట్‌లో యూఎస్‌డీ ఫ్రంట్ ఫోర్కులు, పెద్ద అల్లాయ్ వీల్స్, తక్కువ సెట్ హ్యాండిల్ బార్ వంటి అంశాలు కేఫ్-రేసర్ డిజైన్‌తో ఆకట్టుకుంటుంది. స్లావియా బిలో ఖాళీ ఫ్రేమ్ వెనుక అమర్చిన లెదర్ సీటు, టూల్ బ్యాగ్ కూడా ఉంటాయి. స్కోడా బి కాన్సెప్ట్ కొత్త కాన్సెప్ట్‌లు, భవిష్యత్ విధానాలను రూపొందించడంలో బ్రాండ్‌కు సంబంధించిన సృజనాత్మకతను ప్రదర్శిస్తుంది. అయితే బి కాన్సెప్ట్ లాంచ్ గురించి ఇంకా ఎటువంటి వివరాలు లేవు. ఎలక్ట్రిక్ బైక్‌కు సంబంధించిన స్పెక్స్ గురించి బ్రాండ్ కూడా అధికారికంగా ఎలాంటి వివరాలను తెలపడం లేదు

# రికార్డు స్థాయిలో ఆధార్ ప్రామాణీకరణలు..




దేశవ్యాప్తంగా ఆధార్ ఈ-కేవైసీ లావాదేవీలు కూడా పెరిగాయి. మార్చి 2025లో ఆధార్ ఈ-కేవైసీ లావాదేవీల సంఖ్య 44.63 కోట్లుగా చెబుతున్నారు. 2024-25లో మొత్త లావాదేవీలు 2,356 కోట్లుగా ఉన్నాయి. మరో ఆసక్తికరమైన సమాచారం ఏమిటంటే.. మార్చి నెలలో 20 లక్షల.. గత ఆర్థిక సంవత్సరంలో భారతదేశంలో రికార్డు స్థాయిలో ఆధార్ ప్రామాణీకరణలు జరిగాయి. 2024-25లో ఆధార్ ప్రామాణీకరణల సంఖ్య 2,707 కోట్ల మార్కును దాటుతుందని అంచనా. మార్చి చివరి నెలలోనే 247 కోట్ల ఆధార్ లావాదేవీలు జరిగాయి. ఆధార్ వ్యవస్థను ప్రవేశపెట్టినప్పటి నుండి ప్రామాణీకరణ పరిమాణం 14,800 కోట్లకు చేరుకుంది. ప్రభుత్వం విడుదల చేసిన సమాచారం నుండి ఇది వెల్లడైంది.

### ఆధార్ ప్రామాణీకరణ అంటే ఏమిటి?

ఆధార్ ప్రామాణీకరణ అనేది వ్యక్తుల ప్రత్యేక గుర్తింపును వారి ఆధార్ నంబర్‌ని ఉపయోగించి ధృవీకరించే ప్రక్రియ. ఆధార్ పత్రాలు అవసరమయ్యే వివిధ సేవలను యాక్సెస్ చేయడానికి, ఆధార్ పత్రాలను ధృవీకరించడానికి ఆధార్‌తో లింక్ చేయబడిన మొబైల్ నంబర్‌కు వస్తుంది. దాని ద్వారా ఆధార్ ప్రామాణీకరణ జరుగుతుంది. కొన్ని చోట్ల వేలిముద్రల ద్వారా ఆధార్ ప్రామాణీకరణ కూడా పొందవచ్చు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com